6-8Pg1exHMNWJQE:Layout 1 8/6/22 12:44 AM Page 1

ఫ్యామిలీ
నవ ఆలోచనలకు వేదిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
6-8-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 187, పేజీలు : 10+6 వెల : 6.50

ఆర్థిక సంక్షోభం అంచున పాకిస్థాన్ 5లో
నాన్సీ పెలోసి కుటుంబంపై చైనా ఆంక్షలు

# గిట్టుబాటుకు మించి లాభం



## రైతులకు మరింత ప్రయోజనకరమైన చర్యలు

## వ్యవసాయంలో పూర్తి స్థాయిలో డ్రోన్లు

## ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలల్లో డ్రోన్ల వినియోగంపై శిక్షణ: సీఎం జగన్

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులన్నింటికి గిట్టుబాటు ధరకు మించి లాభాలు చేకూర్చే రీతిలో చర్యలు చేపట్టాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.రైతులకు గరిష్ట స్థాయిలో లబ్ది చేకూరే విధంగా కార్యచరణ ఉండాలన్నారు.వ్యవసాయరంగంలో డ్రోనుల వినియోగాన్ని పూర్తి స్థాయిలో పెంచాలన్నారు.శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సీఎం జగన్మోహనరెడ్డి వ్యవసాయంపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ రైతులకు ఎరువులు అందించడంలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని వ్యవసాయశాఖాధికారులను ఆదేశించారు.అందుకు అనుగుణంగా మార్కెటింగ్ మంత్రిత్వశాఖతో సమన్వయ ం చేసుకోవాలన్నారు. ఎరువులకు, విత్తనాలకు కొరత ఉండకూడదన్నారు.ఎరువులు లభ్యత సరిగ్గా లేదనే సమాచారం వచ్చిన ఘటనల్లో అధికార యంత్రాంగం సానుకూల రీతిలో స్పందించాలన్నారు.రైతు భరోసా కేంద్రాల వ్యవసాయ సహయకులు నుంచి స్థానిక పరిస్థితులపై ప్రతి రోజు తాజా సమాచారం తెప్పించుకోవాలన్నారు. విత్తనాల సరఫరా, ఎరువుల పంపిణీ, వ్యవసాయ ఉత్పత్తులకు అందుతున్న ధరలు తదితర అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు.ఈ- క్రాప వందశాతం పూర్తి చేయాలన్నారు. వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకంతో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన భాగస్వామ్యం కానుందని తెలిపారు.ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తీసుకునే ప్రతి చర్య రైతులకు పూర్తి లాభాన్ని కలిగిస్తోందన్నారు. వ్యవసాయరంగం లో డ్రోన్లు వినియోగంపైనా ప్రధానంగా సీఎం జగన్ ఈ సమావేశంలో చర్చించారు. డ్రోన్ల వినియోగంపై మాస్టర్ ట్రైనర్లను తయారు చేయాలన్నారు. డ్రోన్లు నిర్వహణ,మరమ్మత్తుపై శిక్షణ ఇచ్చే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులతో చెప్పారు.నియోజకవర్గానికి ఓర ఐటిఐ,ఒక పాలిటెక్నిక్ కాలేజీలోని విద్యార్థులకు డ్రోన్ల వినియోగం, నిర్వహణ, మరమ్మత్తులపై సంపూర్ణ శిక్షణ ఇప్పించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక విజ్ఞానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తూనే సేంద్రీయ విధానాలను ప్రోత్సహి స్తోందన్నారు. చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో ప్రత్యేక పాలసీని తీసుకుని వచ్చే విధంగా చర్యలు చేపట్టామన్నారు.రాష్ట్రంలో పంటల సాగు అద్భుతంగా ఉందని,అత్యాధిక ఉత్పత్తులు సాధించిందన్నారు. 2021 ఖరీఫ్‌లో 90.77లక్షల,2021-22 రబీలో 54.54లరాష్ట్రంలో లక్షలఎకరాల్లో పంట సాగు జరిగిందన్నారు.2020-21లో6 165.07లక్షల టన్నులు,2021-2లో 171,7లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ఉత్పత్తులు అందుబాటులోకి వచా ్చయన్నారు.గత ఏడాదితో పోలిస్తే నాలుగు శాతం అదనంగా ఆహార ఉత్పత్తులు జరిగినట్లు వివరించారు.రాష్ట్రంలో మూడవ పంట సాగువిస్తీర్ణం గత ఏడాదితో పోలిస్తే 47.7శాతం పెరిగిందన్నారు.రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనుబంధసేద్యపు పథకాలను ప్రోత్సహిస్తుం దన్నారు.ఈ క్రమంలో వ్యవసాయానికి సాగునీటి అవసరాలకు అను గుణంగా బోరుబావుల ఏర్పాటుకు పూర్తి సహకారాన్ని అందిస్తోంద న్నారు.వ్యవసాయబావులకు ఉచిత విద్యుత్తును అందించే విషయంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి పనిచేస్తోందని సీఎం వైఎస్ జగన్ వెల్లడించారు. ఖరీఫ్ సీజనులో వ్యవసాయ అవసరాలకు సంబంధించి విద్యుత్తు సరఫరాకు ఎటువంటి ఆటంకం ఉండకూడదన్నారు. ≫2



శుక్రవారం ఒయు స్నాతకోత్సవంలో సిజెఐ ఎన్వీ రమణకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై

## ఎంత ఎదిగినా.. ఎక్కడున్నా మాతృదేశం, భాషను మరవొద్దు..

2లో

పట్టాలు పొందిన ఒయు విద్యార్థులతో సుప్రీం సిజె ఎన్వీ రమణ

చీఫ్ జస్టిస్ రమణకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన తెలంగాణ గవర్నర్

## గోరంట్లపై నిష్పాక్షిక విచారణ జరపండి

### సీఎం జగన్ ఆదేశం

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** అనంతపురం పార్లమెంటు సభ్యుడు గోరంట్ల మాధవ్ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించినట్లు సమాచారం. వాస్తవాస్తవాలపై నిష్పాక్షిక విచారణ జరగాలన్నారు.ఆయన నగ్నంగా ఓ మహిళతో మాధవ్ మాట్లాడుతున్నట్లుగా ఉన్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుంది. ఇది ఫెక్ అని, మార్ఫింగ్ అని తన ప్రత్యర్దుల పని అని ఆయన చెబుతున్నారు.ప్రతిగా తాను జిమ్ చేస్తున్న ఓ వీడియోను మాధవ్ సామాజిక మాధ్యమాల్లోకి అందుబాటులోకి తీసుకుని వచ్చారు.ఈ వీడియో ఆధారంగా మార్ఫింగ్ వీడియోను రూపొందించినట్లు చెబుతున్నారు.అయితే ఈ మొత్తం వ్యవహారంపై సీఎం జగన్ తన దృష్టిని కేంద్రీకరించారంటున్నారు.వీడియో నిజమైతే మాధవ్‌పై చర్యలు తీసుకోవాలనే దిశలో సీఎం జగన్‌ను ఆదేశాలు జారీ చేసారంటున్నారు. ఒక వేళ వీడియో మార్ఫింగ్ జరిగితే బాధ్యులపై పూర్తి ఆధారాలతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారంటున్నారు, మహిళలను కించపర్చే ఘటనలకు బాధ్యులెవ్వరైనా వదలొద్దని సీఎం జగన్ నేరుగా డీజీపీకే ఆదేశాలిచ్చినట్లు సమాచారం ఇప్పటికే ఈ విషయంపై ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. మహిళ పట్ల అనుచితంగా ప్రవర్తించిన వారు ఎవ్వరైనా సరే ఎంత మాత్రం ఉపేక్షించే స్థితిలో ప్రభుత్వం లేదని స్పష్టం చేసారు.లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ప్రభుత్వం నేరం రుజువైతే చర్యలు తీసుకుంటుందన్నారు.మాధవ్‌పై వచ్చిన ఆరోపణలు, వైరల్ అవుతున్న వీడియోలు గురించి ప్రశ్నించడం జరిగిందన్నారు.అవన్ని నిరాధారాలని,వాస్తవం కాదని తెలిపారన్నారు. ఈ వ్యవహారంపై ఆయన పోలీసు కేసు పెట్టినట్లు చెప్పారన్నారు.వాస్తవాలు తెలియాల్సి వుందన్నారు.ఈ విషయాన్ని తీవ్రంగానే పార్టీ, ప్రభుత్వం పరిగణిస్తాయన్నారు. వాస్తవాలు తెలుసుకునే దిశలో కార్యచరణ అమలవుతుందన్నారు. ఒక వేళ నిజంగా గోర్లంట్ల తప్పు చేసి ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు.నకిలీ వీడియోలు,ఆడియోలు రూపొందించి వ్యక్తులను అల్లరి చేయాలని చూడటం.ఇతర విష ప్రచారం చేయడం విపక్షాలకు,వాటి అనుకూల మాధ్యమాలకు సర్వసాధారణంగా మారిందన్నారు.ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవ పరిరక్షణకు ≫2



శుక్రవారం న్యూఢిల్లీలో రాహుల్, ప్రియాంకను అదుపులోకి తీసుకున్న పోలీసులు

## ధరలపై దద్దరిల్లిన ఢిల్లీ

### రాష్ట్రపతి భవన్‌దాకా కాంగ్రెస్ భారీ ప్రదర్శన

### రాహుల్, ప్రియాంక, ఇతర నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** పెట్రోల్, నిత్యావసరాలు, జీఎస్టీ పెంపు, అగ్నిపథ్ వంటి అంశాలపై కాంగ్రెస్ దేశవ్యాప్తంగా నిరసనలు చేపడు తోంది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, సీనియర్ నేతలు ప్రధాని నివాసాన్ని ముట్టడి స్తారని, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు పార్ల మెంట్ నివాసం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు ర్యాలీ చేపట్టనున్నట్లు ఇప్పటికే హస్తం పార్టీ ప్రకటించింది. అందుకు తగ్గట్లే ఈ రోజు నిరసనలకుదిగింది. ఢిల్లీలో పార్టీ కేంద్ర కార్యా లయం సహా పలు రాష్ట్రాల్లో ఈ ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ, రాహుల్ గాంధీ సహా అంతానలుపు దుస్తులు ధరించి, నిరసన చేపడుతున్నారు. వారంతా పార్లమెంటుకు నలుపు దుస్తుల్లోనే హాజరయ్యారు. విపక్షాల గందరగోళంతో ఉభయసభల కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. వాయిదాల పర్వం కొనసాగింది. పార్టీ నేతలు ఎంపిలు మొత్తం పాదయాత్రగా రాష్ట్రపతి భవన్‌వరకూ వెళ్లాలని సిద్ధం అయినప్పటికీ మధ్యలోనే వారిని పోలీసులు అడ్డుకున్నారు. పార్లమెంటుబయట, ఎఐసిసి కేంద్ర కార్యాలయం వద్ద కూడా ≫2

## పల్లె నుంచి నగరాల దాకా.. మెరుగైన పారిశుధ్యం

### ఎక్కడా తరుణ వ్యాధులు ప్రబలకూడదు

### క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్)అమలు

### చెత్త లేకుండా గ్రామాలను, పట్టణాలు, నగరాలను తీర్చిదిద్దాలి: ముఖ్యమంత్రి జగన్

**విజయవాడ ఆగస్టు5, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పల్లెల నుంచి నగరాల వరకు ఆరోగ్యవంతమైన వాతావరణం ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఆరోగ్యపరమైన వాతావరణం ఉండాలంటే ఎక్కడా పారిశుధ్య పరిస్థితులు అధా ్వన్నంగా ఉండకూడదనా ్నరు.వర్షాలు కురుస్తున్న ప్రస్తుత కాలంలో తరుణ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున పారిశుద్ధ్యం అధ్వాన్నం కాకుండా చూసుకోవాలని సీఎం జగన్ సూచనలు చేసారు. ఎక్కడి అక్కడ పరిశుభ్రమైన వాతావరణం ఉంచాలని,వ్యాధి కారక క్రిములు పెరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంచినీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఏపీ సమాచారశాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ అధికారులకు జారీ చేసిన ఆదేశాల్లో.గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పూర్తి స్థాయిలో చెత్త రహితంగా తీర్చిదిద్దే దిశలో చర్యలను చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి(జగన్) స్పష్టం చేసారు.ఇందులో భాగంగా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమాన్ని అమలలోకి తీసుకుని వచ్చామన్నారు..ఈ దిశలో అధికారులు ప్రణాళికా యుత్తంగా కార్యచరణను చేపట్టాలన్నారు. ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలన్నారు.అందుకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా వార్డుకు రెండు చొప్పున, రాష్ట్ర వ్యాప్తంగా 8వేల ఆటోమెటిక్ ట్రక్కులను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.రాష్ట్రమంతటా వ్యర్ద జలాల శుద్దికోసం ట్రీట్‌మెంటు ప్లాంట్లును ఏర్పాటు చేస్తామన్నారు. ప్రాధాన్యతా క్రమంలో విశాఖ నగరాన్ని అభివృద్ది చేస్తామన్నారు.క్లాప్ కార్యక్రమాన్ని అమలు చేసే విషయంలో గ్రామీణ, పట్టణాభివృద్దిశాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణలో కలిగుండాలన్నారు. చెత్త లేకుండా గ్రామాలను, పట్టణాలు, నగరాలను తీర్చిదిద్దడం వలన స్వచ్ఛతతో కూ డిన వాతావరణం ఏర్పడుతుందన్నారు. దీనివలన ఆరోగ్యభద్రత లభిస్తోందన్నారు.చెత్తను ఏరివేయడంతో పాటుగా,ఆ చెత్త ప్రాసెసింగ్‌ను జరగాలన్నారు.దీని వలన పర్యావరణానికి ఇబ్బంది ఉండదన్నారు. గ్రామాలు. పట్టణాల్లో శానిటేషన్,క్లోరినేషన్ సక్రమంగా జరగాల్సి వుందన్నారు.తరుణ వ్యాధులు ప్రబలకుండాచర్యలు చేపట్టాలన్నారు. క్లాప్ కార్యక్రమానికి సంబంధించి మనం రూపొందించుకున్న కార్యక్రమం కార్యచరణ విషయంలో కచితత్వం ఉండాలన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.సంక్షేమ పథకాలు ఫలాలు అందరికి అందుబాటులోకి తీసుకుని వచ్చే గురుతర బాధ్యతో పాటుగా గ్రామీణ,పట్టణ,నగర ప్రాంతాల్లో స్వచ్ఛమైన పరిసరాలు వాతవరణం ఉండే విధంగా చర్యలను చేపట్టామన్నారు.అందులో భాగంగానే జగనన్న స్వచ్ఛా సం కల్పం,క్లాప్‌ను అమలు చేస్తున్నామన్నారు.ఈ మహాత్తర కార్యమ్రాన్ని విజయవం తంగా అమలు చేసేందుకు అధికార యంత్రాంగం అన్నివ విధాలుగా సహకరించాలన్నారు.ఇప్పుడున్న కోవిడ్ సంక్షోభకాలంలో సైతం మనం రాష్ట్ర ప్రగతికి ఉదేశించిన ప్రతి కార్యక్రమం అమలు చేయాలన్నారు.స్వచ్ఛా సంకల్ప,క్లాప్ ఇతర సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి సీఎం జగన్ అధికారులకు పలు ఆదేశాలు,మార్గదర్శకాలు జారీ చేసారు.జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.30,691కోట్లును వ్యయమవుతుందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రాథమిక అంచనాను వేయడం జరిగిందన్నారు,.మొత్తం కాలనీల సామాజిక రూపకల్పనకోసం రూ.33,406కోట్లు అంచనా అవుతుందన్నారు. కార్యక్రమం అమలులో చిత్తశుద్ది లోపించకూడదన్నారు. ≫2



## రాజధానిపై అసెంబ్లీకి విస్పష్టమైన అధికారం ఉండాలి

### రాజ్యాంగ సవరణ కోరుతూ విజయసాయి బిల్లు

**విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ఒక రాష్ట్ర పరిధిలో రాజధానుల ఏర్పాటుపై ఆ రాష్ట్ర శాసనసభకు విస్పష్టమైన అధికారం ఉండేలా రాజ్యాంగ సవరణ కోరుతూ వైఎస్సార్‌సీపీ సభ్యులు వి.విజయ సాయిరెడ్డి శుక్రవారం రాజ్యసభలో ప్రయివేటు బిలున్ను ప్రవేశపెట్టారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనైనా ఒకటి అంతకంటే ఎక్కువ రాజధానుల ఏర్పాటు చేసే అధికారంవాస్తవానికి ఆయా రాష్ట్ర శాసన వ్యవస్థకే ఉంది. దీనిపై మరింత స్పష్టత కోరుతూ, ఈ ప్రక్రియలో రాష్ట్రప్రభుత్వానికి చట్టబద్ధంగా తిరుగు లేని అధికారం కల్పించే ఉద్దేశంతో ఆర్టికల్ 3ఎని చేరుస్తూ రాజ్యాంగ సవరణ చేపట్టడం ఈ బిల్లు ఉద్దేశంగా ఆయన పేర్కొన్నారు. ≫2

## కరోనా సమాచారం

| ప్రపంచంలో |
|---|
| మొత్తం బాధితులు 58.70 కోట్లు |
| మరణాలు-64.31 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 20,551 |
| మరణాలు - 70 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 984 |
| మృతులు -0 |

# ఉపరాష్ట్రపతి ఎన్నిక నేడే



మార్గరెట్ ఆల్వా



ధన్‌ఖడ్

### విపక్ష కూటమి అభ్యర్థికే టిఆర్ఎస్ మద్దతు

### ఎన్డీయే అభ్యర్థిగా ధన్‌ఖడ్, విపక్షం నుంచి మార్గరెట్ ఆల్వ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు5:** రాష్ట్రపతి ఎన్నికలో అనుసరించిన విధానాన్నే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అనుసరించాలని టిఆర్ఎస్ అధిష్ఠానం నిర్ణయించింది. ఈ మేరకు విపక్ష కూటమి అభ్యర్థి మార్గరెట్ అల్వాకు మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారు. టిఆర్ఎస్‌కు చెందిన మొత్తం 16 మంది టిఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్ భవనంలో శనివారం జరగనున్న ఎన్నికలో మార్గరెట్ అల్వాకు మద్దతుగా ఓటు వేయనున్నారు. టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ నేత కె.కేశవరావు ఇందుకు సంబంధించి ప్రకటన విడుదల చేశారు. టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత కె.కేశవరావు ఇందుకు సంబంధించి ప్రకటన విడుదల చేశారు. కాగా, ఢిల్లీలో విపక్షాల అభ్యర్థి మార్గరెట్ అల్వా కేశవరావు నివాసానికి వెళ్లి తనకు టిఆర్ఎస్ మద్దతు ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ ఎంపీల మద్దతు మార్గరెట్ అల్వాకు లభించనుంది.

శనివారంఉదయం కాంగ్రెస్ ఎంపీలు ఢిల్లీకి చేరుకోను న్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎవరికి ఓటు వేస్తారో ఇంకా తేలలేదు. పార్లమెంట్ భవనంలో శనివారం ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. రహస్య బ్యాలెట్ విధానంలో జరగనున్న ఈ ఎన్నికలో మొత్తం 788 మంది ఎంపీలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సాయంత్రం కౌంటింగ్ నిర్వహించి... ఫలితాలు వెల్లడించనున్నారు. ఈ ఎన్నికకు లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఆర్వోగా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జగదీష్ దన్‌ఖడ్ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.

## నేటి నుంచి 'టెట్'

### 21దాకా పరీక్షలు

**విజయవాడ.ఆగస్టు5,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయుల అర్హత పరీక్ష( టీచర్ ఎలిజిబులిటిఇ టెస్ట్) ఈ నెల 6వ తేదీ నుంచి 21 వరకు ఆన్‌లైన్ విధానంలో జరుగుతుంది.టెట్ పేరిట నిర్వహించే ఈ పరీక్షలు రెండు సేషన్లుగా ఆన్‌లైన్ విధానంలో జరుగుతాయి. ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మోటి సేషన్‌గా జరుగుతుంది. మధ్యాహ్నం 2:30 నుంచి 5గంటల వరకు రెండో సెషన్ ఉంటుంది.ఆ మేరకు టెట్ నిర్వాహణాధికారులు ఉత్తర్వులు జారీ చేసారు.టెట్‌కు సంబంధించిన హాల్ టిక్కెట్లు అభ్యర్థులు వెబ్‌సైట్‌నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు కచ్చితంగా హాల్ టిక్కెట్లు తీసుకుని రావాల్సి ఉంటుంది. టెట్‌లో అభ్యర్థులు సాధించిన మార్కులకు 20 శాతం వెయిటేజ్ విధానం గతంలో ఉండేద. ఈ పర్యాయం టెట్‌లో అర్హత సాధించే అభ్యర్థులకు జీవి తాంతం చెల్లుబాటు అయ్యే విధంగా ప్రభుత్వం మార్పులు తీసుకుని వచ్చింది.టెట్ పరీక్షలు ఈ నెల 6న ఆరంభమై ఈ నెల21 ముగుస్తాయి.ఆగస్టు31 ప్రాథమిక కీ విడుదల చేస్తారు.దీనిపై సెప్టెంబరు 1 నుంచి 7వ తేది వరకు అభ్యంతరాలకు అవకాశం కల్పిస్తారు.సెప్టెంబరు 12న ఫైనల్‌కీ విడుదల చేస్తారు.14న ఫలితాలు వెల్లడి అవుతాయి.టెట్ కోసం ఆంధ్రప్రదేశ్‌తో పాటు హైదరాబాద్, బెంగ ళూరు. చెన్నయి, ఒడిశాలల్లోను పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసారు.ఈ పరీక్షల్లో ఓసీలకు 60శాతం, బీసీ లకు 50శాతం,ఎస్సీ.ఎస్టీ.వికలాంగులకు 40శాతం మార్కులు వస్తే అర్హత సాధించినట్లు పరిగణిస్తారు.

వార్త

సంక్షోభ పరిస్థితుల్లోనే మనిషి శక్తియుక్తులు బయటపడతాయి.

–గోథే

# అప్రమత్తతే అసలైన చికిత్స!

జనారోగ్యమే జాతి మహాభాగ్యం. దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులను చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్రప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. కానీ నేటికీ అందరికి కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడుల పరంపర కొనసాగుతూనే ఉన్నది. మందులు, చికిత్స సంగతి దేవుడెరుగు. కనీసం మౌలిక వసతులు కల్పించడంలో కూడా విఫలమవుతున్నారు. మొన్న కరోనా విజృంభణ సమయంలో మౌలిక వసతుల విషయంలో ఎంత వెనుకబడి ఉన్నామో బయటపడింది. సకాలంలో ప్రాణవాయువు అందించలేకపోవడంతో ప్రాణాలు కోల్పోయారంటే పరిస్థితి ఎలా వుందో చెప్పకనే చెబుతున్నది. పరిశుభ్రత గూర్చి ఎంతగా చెప్తున్నా కార్యక్రమాలు చేస్తున్నా, రోగాలు రాకుండా నిలువరించడంలో సఫలీకృతం కాలేకపోతున్నారు. ముఖ్యంగా సీజన్ మారినప్పుడల్లా రోగాల పరంపర యేడాదియేడాదికి ఉధృతరూరం దాలుస్తున్నది. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజంపైకి వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నవిగా చెప్పొచ్చు. ఇవన్నీ కలిసి ప్రజారోగ్యంపై దాడుల పరంపర కొనసాగిస్తున్నాయి. ఇందులో కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యంకావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూవీరు అనితేడాలేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తిముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా కొత్తకొత్త వ్యాధులు వస్తూనే ఉన్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షల సంఖ్యలో ప్రాణాలు వదులుతున్నారు. ఒక్కొక్కవ్యాధి ఒక్కొక్క చరిత్రతో ప్రజారోగ్యంపై రకరకాల మార్గాల్లో దాడికి ఒడిగడుతున్నది. కరోనా సృష్టించిన బీభత్సం నుంచి ఇంకా కోలుకోకముందే ఆ రక్కసి పూర్తిగా వదిలిపెట్టకముందే ఇప్పుడు కొత్తగా మంకీపాక్స్ అనే వ్యాధి ప్రపంచవ్యాప్తంగా భయభ్రాంతులు చేస్తున్నది. అమెరికాలో ఈవ్యాధి ఆరువేల మందికిపైగా సోకిందని వైద్య వర్గాలే వెల్లడిస్తున్నాయి. ఇక మనదేశానికి సంబంధించి ఇప్పుడిప్పుడే ఈ వ్యాధి విస్తరిస్తున్నట్లు సమాచారం. విదేశాల నుంచి కేరళకు వచ్చిన ఒక వ్యక్తికి ఈ వ్యాధి సోకి చికిత్సపొందుతూ మరణించడంతో దేశంలో వైద్య వర్గాలు అప్రమత్తం అయ్యాయి.అయితే ఈ వ్యాధి సోకిన కొందరు వ్యక్తులు చికిత్స పొంది ఆస్పత్రుల నుంచి ఆరోగ్యంతో డిశ్చార్జి అయినట్లు చెబుతున్నారు. హైదరాబాద్‌లో కూడా మంకీపాక్స్‌కు ఫీవర్ ఆస్పత్రిలో ఒక వార్డును ఏర్పాటు చేసి అనుమానం ఉన్నవారికి చికిత్స అందిస్తున్నారు. ఇక విషజ్వరాలకు అంతేలేకుండాపోతున్నది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు చెత్తాచెదారంతో మురికికాలువలు పొంగిపొర్లుతూ దోమల స్థావరాలుగా మారిపోయాయి. వీటిద్వారా ప్రాణాంతక వ్యాధులు వస్తున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ వసతి గృహాల్లో ఉన్న బాలబాలికలో ఎక్కువగా ఈ అతిసార వ్యాధిబారిన పడుతున్నారు. చిన్న,పెద్ద అని తేడాలేకుండా ఈ వ్యాధి ప్రభావం చూపుతున్నది. జోగులాంబ గద్వాల జిల్లాలో ఈ అతిసార వల్ల నలుగురు మరణించగా, మరెందరో ఆస్పత్రిపాలయ్యారు. మలేరియా,డెంగూ లాంటి జ్వరాలు కూడా విజృంభిస్తున్నాయి. పారిశుధ్యం సక్రమంగా లేకపోవడం వల్లనే ఈ వ్యాధులు ప్రబలిపోతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. దోమల నివారణకు పాలకులు తీసుకుంటున్న చర్యలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే యేటా ప్రస్తుతం వంద కోట్ల రూపాయలకుపైగా వెచ్చిస్తున్నట్లు అధికార వర్గాలే చెబుతున్నాయి. అయితే రోగనిరోధకశక్తి ఉన్నవారు ఈ వ్యాధుల నుంచి కొంతవరకైనా బయటపడే అవకాశాలున్నట్లు వైద్యవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఒక్క అలోపతి డాక్టర్లేకాదు ఆయుర్వేదిక్, హోమియో అన్ని విభాగాల డాక్టర్లు వైద్యరంగ నిపుణులు అందరూ శరీరంలోని ఇమ్యూనిటీని పెంచుకోవాలని సూచిస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెప్తున్నారు. అయితే ప్రజలకు ఈవాస్తవాలు తెలిసినా కూడా రోగనిరోధకశక్తిని ఎందుకు పెంచుకోలేకపోతున్నారు?రోగాలకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర అంశాలను పరిశీలించాల్సిన తరుణమిది. రోగ నిరోధక శక్తి ఒక్కరోజులోనో, వారంలోనో పెరిగేదీ కాదు. బాల్యం నుండి సమతుల్యమైన మంచి పోషక విలువలు కలిగిన ఆహారం అందివ్వాలి. ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పౌష్టికాహార లోపంతో దేశంలో కోట్లాది మంది ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్ధాకలితో అలమటిస్తున్నవారు కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుంచి వస్తుంది? కల్తీ, కాలుష్యాలు కూడా ప్రజారోగ్యాన్ని కాటు వేస్తున్నాయి. ఇలాంటి కారణాలు ఎన్నో ఉన్నా ప్రజలకు అనారోగ్యానికి కారణమవుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి.ఇందుకు కారణాలవుతున్న ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం ఏర్పరచాలి. అలాగే ప్రజారోగ్యసంరక్షణ బాధ్యత ప్రభుత్వం మీదనే వదలకుండా ప్రజలు, స్వచ్ఛందసంస్థలు ఈ యజ్ఞనంలో పాలు పంచుకుంటూ అప్రమత్తంగా ఉండాలి.

> సమస్య చిన్నదైనా, పెద్దదైనా సకాలంలో చర్య తీసుకుంటే ఎందులోనూ అపజయం అనేది ఉండదు.
>
> సిసి.కాల్టన్



> అదృష్టాన్ని నమ్ముకోవడం కంటే ధైర్యాన్ని నమ్ముకోవడం మంచిది.
>
> సెనెకా



# ప్రజావాక్కు



## ఆజ్యం పోస్తున్న అగ్రరాజ్యం

అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్‌నాన్సీపెలోసీ తైవాన్ పర్యటన ఆసియాలో ఉద్రిక్తత పెంచే చర్య. ఉద్దేశ్యపూర్వకంగా చేపట్టిన విహారయాత్ర లాంటి వివాద యాత్ర. చైనాని రెచ్చగొట్టడమే ఈ యాత్ర ఉద్దేశ్యం తప్పించి తైవాన్‌కి ఏదో మేలుచేద్దామన్న తలంపుకాదు. ఎందుకంటే తైవాన్‌ని ఒక స్వతంత్ర దేశంగా అమెరికాకానీ,ఐక్యరాజ్యసమితి కానీగుర్తించడంలేదు. భారత్‌తో సహా ప్రపంచదేశాలన్నీ పదమూడు చిన్నదేశాలుమినహా దాన్ని చైనాలో అంతర్భాంగానే గుర్తిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో తైవాన్‌కి చైనాకి నడుమ ఉద్రిక్త వాతావరణ ఏర్పడింది. తైవాన్ పట్ల అమెరికా అత్యుత్సాహం చూపడం చైనాకి సహజంగానే ఇష్టంలేదు. ఇప్పుడెంత వారిస్తున్నా పెలోసీ అక్కడ పర్యటించడం చైనాని కవ్వించడమే అయింది. ప్రపంచదేశాలు ఇప్పటికే ఆర్థికమాంద్యంతో ఇబ్బందిపడుతుండగా అగ్రరాజ్యాలు బాధ్యతారాహితంగా ప్రవర్తించి చలి కాచుకోవడమే నేటి విషాదం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## తూకాల్లో ఆగని మోసాలు

మార్కెట్లో ఏ వస్తువు కొనుగోలు చేసినా నిర్ణీత బరువు, ధర ఉండాలి.కానీ తక్కువ తూకాలు,అధికధరల తంతు అన్నిచోట్లా సాగుతుంది. నిత్యావసర వస్తువులు కొనుగోలు సమయంలో తూకాల్లో మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. చిల్లర దుకాణాలు, కూరగాయల షాపులు, మాంసం విక్రయ దుకాణాలు, పండ, బండ్ల దగ్గర ఈ రకమైన మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి.కిలో బరువుకు 100నుంచి 150 గ్రాములు తక్కువగా ఉంటున్నాయి. ప్రజల్లో చైతన్యం, కొరవడడం, సంబంధితఅధికారుల తనిఖీలుమొక్కుబడిగా సాగుతుండడం కారణంగావినియోగదారులు నిట్టనిలువునా దోపిడీకి గురవుతున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## కరవుభత్యం ప్రకటించాలి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరవు భత్యం ప్రకటించాలి. రాష్ట్రంలో పెరుగుతూ ఉన్న ధరలకనుగుణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు కరవుభత్యం మంజూరుచేయాలి. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటాయి. పెరిగిన ధరలతో యేది కొనాలన్న ఇబ్బందిగా మారింది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే డి.ఏలు కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు మంజూరు చేసినది. జూన్ 2021 నుండి రాష్ట్ర ప్రభుత్వఉద్యోగులకి మూడు డి.యేలు రావాలి. ప్రభుత్వం డి.ఏ పెంపు మీద తక్షణం నిర్ణయం తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## అప్పులు తీర్చే మార్గమేది?

రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర రిజర్వుబ్యాంకు నిబంధనలకు విరుద్ధంగా భారీగా అప్పులు చేస్తూ వితండ వాదనలతో సమర్థించుకోవడం విడ్డూరంగా ఉంది. కేంద్రం అప్పులు చేయడం లేదా, పక్కరాష్ట్రాలకంటే తక్కువే చేస్తున్నామంటూ సమర్థించుకోవడం సరికాదు. పక్కరాష్ట్రాలు అభివృద్ధి కోసం అప్పులు చేస్తున్నారు. అప్పు తీర్చడానికి ఆదాయ వనరులను పెంచుకుంటున్నాయి. ఇక్కడ తీసుకువచ్చిన అప్పులను కొంతమేర సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చుపెడుతూ మిగిలిన డబ్బులు అనుత్పాదక కార్యక్రమాలకుఖర్చుపెడుతున్నారు.మరోవైపు ప్రజలసగటు ఆదాయం తగ్గిపోతున్నది. పన్నులు పెంచినా కట్టే పరిస్థితిలేదు. ఇప్పటికే ఇప్పుడుచేసిన అప్పుతీర్చడానికి మరల అప్పుచేయవలసి వస్తున్నది. రాష్ట్రప్రభుత్వ ఆర్థిక నిర్వహణ గాడి తప్పిందని చెప్పాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## అస్తవ్యస్తమైన రెవెన్యూ వ్యవస్థ

కెసిఆర్ రెండవసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలోని రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైంది. ధరణి వెబ్‌సైట్ ప్రారంభం తర్వాత రైతుల సమస్యలు పెనంలోంచి పొయ్యిలో పడ్డటయ్యాయి. తహశీల్దార్‌లను జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌లుగా ఎందుకు మార్చారో, విఆర్వోలను ఎందుకు రద్దు చేశారో కెసిఆర్‌కేతెలియాలి. ప్రభుత్వ ఆదాయంకోసం ముఖ్యమంత్రి భూముల మార్కెట్ వ్యాల్యూ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఇష్టారాజ్యంగా పెంచి భూముల క్రయవిక్రయాల్ని డమాల్ అనిపించారు. గత ఐదేళ్లుగా పహానిరికార్డులు కూడా రాయకపోవడంవల్ల భూహక్కులకోసం రైతులుకోర్టులచుట్టూ తిరుగుతున్నారు. రెవెన్యూ కోర్టులు రద్దుచేయడంవల్ల జిల్లా కలెక్టర్లకు పనిభారం పెరిగింది. కేవలం ఓట్ల కోసం రైతుబంధు పథకం అమలు చేస్తున కెసిఆర్ ఈ పథకం వల్ల చిన్న,సన్నకారు రైతులు ఏవిధంగా నష్టపోతారో ఆలోచించడం లేదు.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

## ముందుగా చెబితే ఇబ్బంది లేదు!

ముఖ్యమంత్రి గారి పర్యటనల సందర్భంగా ఆయా పట్టణాల్లో దుకాణాలు మూయించడం, విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడం,రహదారులను మూసివేయడం భద్రతా చర్యల్లోభాగంగా మారింది. ముఖ్యమంత్రి గారికి భద్రత కావల్సిందే.అయితే పోలీసుశాఖ వారు కనీసం రెండు రోజుల ముందుగా ఈ మేరకు ప్రజలకు తెలియపరిస్తే ప్రజలు కూడా తగిన ఏర్పాట్లు చేసుకుంటారు. తీర్థయాత్రలకో, విహార యాత్రలకో లేదంటే బంధువుల ఊళ్లకో పోతారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఏలినవారి నిర్వాకంతో వెక్కిరిస్తున్న ధరలు

**చివరిగా ఒక్కమాట వ్యాపారులు లాభాలకోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్‌ల కోసమే కొందరు దళారులు ఉన్నారనేది కూడా నిజం. అలా వ్యవహరిస్తే వారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పి ప్రజల ఓట్లతో పదవులకెక్కి ప్రజలు కట్టే పన్నులతో సర్వసౌఖ్యాలను అనుభవిస్తూ ప్రజానాయకులమని చెప్పుకుంటున్న నేతలు ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే వారికే అర్థమవుతుంది. అలాగే ప్రజల సొమ్మును నెలనెలా జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న అధికారగణం కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇదేదో విమర్శల కోసం రాయడం లేదు. ధరలు అదుపు తప్పడానికి ఎవరి పాత్ర ఎంతో అద్దం పెట్టే ప్రయత్నమే ఇది.**

దామెర్ల సాయిబాబా

ఎవరి గోల వారికి ఆనందం అంటారు. రాబోయే సాధారణ ఎన్నికల గూర్చి రాజకీయ పార్టీలు వ్యూహ, ప్రతివ్యూహాలతో మునిగితేలుతుంటే మరోకపక్క పెరిగిన ధరలతో సామాన్యుడు అతలాకుతలం అవుతున్నాడు. పెరుగుతున్న ధరలపై శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ధర్నాలు, నిరసన ప్రదర్శనలు జరిగాయి. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీతోపాటు పలువురు అగ్రనేతలు పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బిజెపి కూడా ఈ ధరలపై ధర్నాలు చేసిన సందర్భాలుఎన్నో ఉన్నాయి. అధికారంలోకి రాగానే మాత్రం ఏ పార్టీకి అయినా స్వరం మారిపోతున్నది. అధికారంలో ఉన్నప్పుడు ధరల నియంత్రణలో పాలకులు చెప్తున్న మాటలకు, ఆచరణకు పొంతనలేదేమోననిపిస్తున్నది.ధరల నియంత్రణకు కొత్త చట్టాలు చేయమని అడగడం లేదు. ఉన్న చట్టాలను అమలు చేసే సత్తా పాలకులకు లేకపోవడం, అమలుచేయాలనే చిత్తశుద్ధి అధికారగణానికి లోపించడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం,నల్లబజారు వ్యాపారులపై ఎస్మాచట్టాన్ని కూడా ప్రయోగించడానికి వెనుకాడం అని పాలకులు చేస్తున్న ప్రగల్భాలు చూసి సామాన్యులు సైతం ముక్కునవేలు వేసుకుంటున్నారు. ఇప్పుడేకాదు అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రాల్లోనూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని, ధరలను నియంత్రిస్తామని చెప్పడం రివాజుగా మారిపోయింది. కానీ రానురాను నల్లబజారు వ్యాపారులకు, ఇటు ఇష్టానుసారంగా ధరలను పెంచుతున్న మరికొందరి వ్యాపారులకు భయభక్తులు సన్నగిల్లుతున్నాయి.గతంలో ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గజగజలాడిన సందర్భాలు కోకొల్లలు.కానీ ఇప్పుడు నల్లబజారు వ్యాపారుల అక్రమాలపై కనీస చట్టప్రకారం చర్యలు తీసుకునేందుకు కూడా అధికారులు సాహసం చేయలేకపోతున్నారు. అందుకే పాలకుల అరుపులు, హెచ్చరికలే తప్పచర్యలు నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు ఈ అక్రమ వ్యాపారులతో మమేకం కావడం, కొన్ని ప్రాంతాల్లో నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. పెట్రోలు బంక్‌లనే తీసుకుందాం. ఏ నాయకుడికి చెందినవో ఆయా ప్రాంతాల ప్రజలు బహిరం గంగానే చెప్తారు. లాభసాటిగా ఉండే దాదాపు అన్ని వ్యాపారాల్లో ఇదే పరిస్థితి ఉంది. ఇదేమీ కొత్త కాకపోయినా ఇప్పటికిప్పుడు పుట్టకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. వాస్తవంగా చూస్తే రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్యక్రమేపీ తగ్గిపోతున్నది. మరొక మాటలోచెప్పాలంటే దుర్భిణి పెట్టి వెతికినా అలాంటి వారు దొరక కపోవచ్చునేమో. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారిపోతున్నది. ఎన్నికలు కూడా అలాగే రూపాంతరం చెందుతున్నాయి. ఏ ఎన్నికలైనా తీసుకోండి నిబంధనల ప్రకారం ఎంత వెచ్చించాలి? వాస్త వంగా ఎంత వెచ్చిస్తున్నారో చూస్తే విస్తుపోవాల్సిందే. ఎన్నికల్లో చందాలరూపంలో కొందరు దళారులు నాయకులకు అందించడం, ఆ తర్వాత అవి రాబట్టుకోవడం కోసం ఇష్టానుసారంగా ధరలను పెంచుకోవడం పరిపాటి అయింది. చివరకు ఈ భారమంతా ప్రజలపై పడుతుందనేది కాదనలేని వాస్తవం. రెండేళ్లలోగా సాధారణ ఎన్నికలు రాబోతున్నాయి. ఇప్పటినుంచే కొందరు నేతలు నిధులు సమకూర్చుకునే వేటలో ఉన్నారు.అందుకే ఎన్నికేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేవని, కావడి ఎన్ని వంకర్లు తిరిగినా చివరకు ఇంటికి చేరకతప్పదన్నట్లు ఎన్నికల నాటికి నిధులకోసం తమవద్దకు రాకతప్పదని కొందరు వ్యాపారుల ధీమా. ఇక ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం, జిఎస్టీ విధానం,అన్నీకలిపి నిత్యావసర వస్తువుల ధరలు సైతం సామాన్యుడు అందుకోలేనంతగాపెరిగిపోతున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాపంపిణీ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తే, చేయించగలిగితే కొంతవరకైనా వినియోగదారులకు కష్టాలు తగ్గే అవకాశం ఉండేది. కానీ ఆ వ్యవస్థ విఫలంకావడంతోనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. తాజాగా బియ్యంరేట్లు గతవారం రోజులుగా విపరీతంగా పెరిగిపోయాయి.వాస్తవంగా చూస్తే తెలుగురాష్ట్రాల్లో గత రెండు, మూడు సీజన్లుగా వరి ధాన్యం దిగుబడులు ఇబ్బడిముబ్బడిగా

## ఒక్క మాట

వచ్చాయి. నిల్వచేసుకోలేని పరిస్థి తుల్లో ప్రభుత్వాలే ఉన్నాయి. నిజంగా వాటిని దృష్టిలో ఉంచు కుంటే బియ్యం ధరలు తగ్గాలి. కానీ పెరిగిపోతున్నాయి.అయితే రైతులవద్ద ఉత్పత్తులు ఉన్నప్పుడు మాత్రం ధరలు పాతాళలోకానికి దిగజారుతున్నాయి. కానీ అవి వినియోగదారులకు అందుబాటులోకి రావడం లేదు. ఆర్థిక వెసులుబాటు ఉన్న కొందరురైతులు తప్ప రెక్కాడితేకానీ డొక్కాడని చిన్నరైతులు పొలాల్లో ఏర్పాటు చేసిన కళ్లాల నుంచే నేరుగా అమ్ముకుంటున్నారు. అసలు ప్రజాపంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన పాలకులు దాన్ని ఒక వ్యూహం ప్రకారం నీరుగారుస్తున్నారేమో ననిపిస్తున్నది. ఆ వ్యవస్థ ఆవిర్భావానికి సుదీర్ఘచరిత్ర ఉంది. పేద, బడుగువర్గాలకు నిత్యావసర వస్తువులకు సబ్సిడీ అందిస్తూనే మరోకపక్క రైతులకు గిట్టుబాటు ధర అందించే లక్ష్యంతో దాదాపుశతాబ్దం క్రితమే ఒకవ్యవస్థనుఏర్పాటు చేశారు. కాలక్రమేణా అదే ప్రజాపంపిణీ వ్యవస్థగా రూపాంతరం చెందింది. 1880లో మనదేశంలో తీవ్రక్షామం ఏర్పడి, ఆకలి తీర్చుకోవడానికి సరకులు లభించక, లభించినా కొనే ఆర్థికస్తోమత లేక ఆకలితో ప్రాణాలు వదలడం వల్ల ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం అధికారికంగా ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆదిలో ఆ కమిటీ ఇచ్చిన నివేదికను అంతగా పట్టించుకోకపోవడం, 1943లో వచ్చిన భయంకర కరవు దేశాన్ని అతలాకుతలం చేయడంతో ఆనాటి పాలకులు అప్రమత్తమయ్యారు. ఆ క్షామంలో భారతదేశంలో అంతకుముందు ఎన్నడూలేనివిధంగా లక్షలాది మంది అసువులు బాసారు. ఒక్క బెంగాల్‌లోనే ముప్పైలక్షల మందికిపైగా ఆకలి చావులకు గురయ్యారు.దీంతో ఆందోళన చెందిన బ్రిటిష్‌పాలకులు గతంలో కమిటీచేసిన ప్రతిపాదనను బయటకుతీసి అప్పటి నుంచి ఒక నిర్దిష్ట ప్రణాళిక ప్రకారంవాటిని అమలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా వాటిని కొనసాగించారు. ధరలను నియంత్రించేందుకు దళారుల వ్యవస్థకు అడ్డుకట్ట వేసేందుకు, అలాగే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసే సమయంలో తగ్గించకుండా రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతుధర ఇప్పించేందుకు భారత ఆహార సంస్థను ఏర్పాటు చేశారు. ఇదంతా ఒక చరిత్ర. అయినా ధరలను నియంత్రించలేకపోతున్నా రు. చట్టాల్లో కొన్ని లొసుగులు ఉండవచ్చు. వాటికంటే మించి రాజకీయ జోక్యం, అవినీతి, అధికారుల అసమర్థత వ్యవస్థనే నిర్వీర్యం చేస్తున్నది. వీటితోపాటు కేంద్ర,రాష్ట్రప్రభుత్వాల మధ్యకొరవడిన సమన్వయం కూడా ఈ వ్యవస్థను నీరుగారుస్తుందని చెప్పొచ్చు.ప్రజాపంపిణీ వ్యవస్థ కొందరికి కల్పతరువుగా మారిపోయింది. మధ్యవర్తులు లేకుండా రైతులే తమఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అమ్ముకునే రైతుబజారు అనే సరికొత్త వ్యవస్థను ప్రవేశ పెట్టారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు దళారులే రైతుల అవతారంఎత్తారు. ఇప్పుడు ఏ మార్కెట్‌కువెళ్లి పరిశీలించినా రైతులు పదిశాతం కూడా ఉండరు. ఇదంతా అధికారులకు తెలియందికాదు. తమచిన్న పొట్టకుశ్రీరామరక్ష అనుకునే అధికారుల వల్లే ఇదంతా జరుగుతున్న దనేది కాదనలేని విషయం.ఇక ధరలను ఎందుకు పెంచుతున్నారు?ఎవరు పెంచుతున్నారు? వీరిని అదుపుచేయాల్సిన అధికారులు ఎవరు? ఎక్కడ ఉంటారు? సామాన్యులకు తెలియదు. అసలు ఫిర్యాదులు ఎవరికిచేయాలో తెలియని విచిత్ర పరిస్థితులు నెలకొన్నాయి.ధరలు అదుపు తప్పడానికి ఇలాంటి కారణాలు ఇంకెన్నో ఉన్నాయి. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం ఇష్టా నుసారంగా పెంచిన పెట్రోలు,డీజిల్ ధరలు కూడా గోరుచుట్టుపై రోకలిపోటుగా తయారవుతున్నది.వ్యవసాయ రంగంతోసహా అన్నిరంగాలపై ఈ పెంపు తీవ్రప్రభావాన్ని చూపుతున్నది. ఇక కల్తీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదేమో. మొత్తం మీద అన్నిరకాల నిత్యా వసర వస్తువులు, కూరగాయలతోపాటు నిర్మాణరంగంపై కూడా ఈ ప్రభావం కన్పడుతున్నది. చివరిగా ఒక్కమాట వ్యాపారులు లాభాలకోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్‌ల కోసమే కొందరు దళారులు ఉన్నారనేదికూడా నిజం. అలా వ్యవ హరిస్తేవారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయ మని చెప్పి ప్రజల ఓట్లతో పదవుల కెక్కి ప్రజలు కట్టే పన్నులతో సర్వ సౌఖ్యాలను అనుభవిస్తూ ప్రజా నాయకులమని చెప్పుకుం టున్న నేతలు ఒక్కసారి ఆత్మపరిశీలిన చేసుకుంటే వారికే అర్థమవుతుంది.అలాగే ప్రజలసొమ్మును నెలనెలా జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న అధికారగణం కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇదేదో విమర్శల కోసం రాయడంలేదు. ధరలు అదుపు తప్ప డానికి ఎవరి పాత్ర ఎంతో అద్దం పెట్టే ప్రయత్నమే ఇది. ●

# ప్రత్యేక హోదాకు మంగళం!

కనుమ ఎల్లారెడ్డి

ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పుడు రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఎన్నో కాకమ్మకబుర్లు చెప్పింది కేంద్రప్రభుత్వం. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హోదా కోసం తీవ్రంగా శ్రమించారు. అయితే తర్వాత సింహావలోకనం చేసుకుని ప్రత్యేక ప్యాకేజికి ఇష్టం లేకున్నా,రాష్ట్ర ప్రయోజనం కోసం అయిష్టంగానే ఒప్పుకున్నాడు. ఏనాటికైనా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా తీసుకురావాలి అనే విషయం తెలుగుదేశం పార్టీ వర్గీయులలో ఉన్నా అది కార్యరూపం దాల్చడం లేదు. ఈ దిశలో అప్పటి ప్రతిపక్ష పార్టీ మేము అధికారంలోకి వస్తే కేంద్రం మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకువస్తామని బీరాలు పలికింది. అదే విధంగా ఎన్నికల్లో వై.యస్.ఆర్.సిపి ఘన విజయం సాధించింది. 151 ఎమ్మెల్యేలు, 22 పార్లమెంట్ స్థానాలు గెలిచినా అది ప్రత్యేకహోదా విషయం మరచినట్లు ఉంది. ప్రత్యేక హోదా విషయంలో ముఖ్యమంత్రి మాటతప్పాడు. మడమతప్పారు. ఆయన చెప్పిన దానికి ఏమాత్రం పొంతన లేదు. ఉట్టినే శాలువలు కప్పుకోవడం, ఏవైనా అందమైన ప్రతిమలు, బొకేలు ఇవ్వడం సంప్రదాయంగా మారింది. ముఖ్యమంత్రి వెళ్లిన ప్రతిసారి ఇదే జరుగుతోంది. కేంద్ర నాయకులు కాని,కేంద్ర మంత్రులు కాని రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడు కూడా ఇదే తంతు జరుగుతోంది. ఈ విషయంలో ముఖ్యమంత్రి ఆయన అనుచరులు ఏమి చేస్తున్నారో అర్థంకావడం లేదు. రాష్ట్రం ప్రస్తుతం తీవ్ర



అప్పుల ఊబిలో కూరుకుపోయింది. ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడే మాటలకు ఆయన అనుచరులు బల్లలు చరచడం తప్పా మరేమీ లేదు. హోదా విషయంలో పూర్తిగా మాట, మడమతిప్పారు. మంత్రులు ఎవ్వరూ ముఖ్యమంత్రిపై ఒత్తిడి చేయడం లేదు. ఒక్క ప్రతిపక్షం తప్పితే హోదా విషయం ఎవ్వరూ ప్రశ్నించడం లేదు. అప్పటి ఆయన మాట ఏమైంది? ప్రతిపక్షం హోదాలో ఉన్నప్పుడు ఒకమాట, తీరా గెలిచిన తర్వాత అసలు కేంద్రాన్ని ఏమి అనలేని నిస్సహాయస్థితి. ఈ దిశలో రాష్ట్రపతి ఎన్నికలు వచ్చినప్పుడు వైఎస్సార్సీపీ హోదావిషయం ప్రస్తావించక మద్దతు ఎందుకు ప్రకటించింది? హోదా ఎందుకు అడగలేదు? ఇదే మంచి సమయం అని అందరూ ఊహించారు. కానీ ముఖ్యమంత్రి అవేమీ పట్టించుకోక కేసుల విషయం ప్రస్తావించాడేమో అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. లేకపోతే అందివచ్చిన అవకాశం చేజేతులా పాడు కేసుకున్నారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కేంద్రంపై ఒత్తిడి తెచ్చిహోదా తీసుకువస్తాం అని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి ఇప్పుడు గమ్మున ఉంటున్నారు. ఇదే ముఖ్యమంత్రికి అపప్రద తీసుకువచ్చింది. ఇక ఒకటి, రెండు సంవత్సరాలలో ఎన్నికలు వచ్చే సమయం. ఈ ఐదేళ్లలో ప్రత్యేక హోదా విషయం ఏమి చేశారు అని రాష్ట్ర ప్రజలు అడిగితే సరైన సమాధానం చెప్పలేని స్థితిలో నాయకులు ఉన్నారు. ప్రత్యేక హోదా ఎప్పటికీరాదు. ఈ విషయం ముఖ్యమంత్రికి, మంత్రులకు, ఆ పార్టీ నాయకులకు తెలుసు. కేవలం ప్రజల మనస్సు దోచుకోవడానికి ఆ పార్టీ ఇంతకాలం నాటకం ఆడింది. కనుక వైఎస్సారసీపీ తన తప్పులను తెలుసుకొని ప్రత్యేకహోదా విషయంపై దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించాలి. ●

# ఉచితాలతో ఖజానాలు ఖాళీ!

రావుశ్రీ

పంతొమ్మిది వందల అరవై సంవత్సరంలో మనదేశంలో మొట్టమొదటిసారిగా ఉచిత పథకాలకు తెరదీసిన రాష్ట్రం తమిళనాడు. ఒక రూపాయికి కిలో బియ్యం పథకాన్ని అన్నాదొరై ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అప్పటి నుంచి ప్రారంభమైన ఈ ఉచితాలు నేడు మరింతగా వరద ఉధృతిలా మారి, అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు మరల అధికారం నిలబెట్టుకోవడం కోసం ముఖ్య ఆయువుపట్టులా మారి, బడ్జెట్లో కేటాయింపులు మరచి, ఆదాయానికి మించి అప్పులు చేసి అమలు చేసే పరిస్థితి నెలకొంది. ఎంతటి బలమైన రాష్ట్ర ఖజానాలైనా పైసలు లేని గల్లాపెట్టెలుగా మారుతున్నాయి. దిన దినం అప్పులకైఆర్థిక మంత్రులు వివిధ బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. బాండ్ల వేలం వేయడం ద్వారా నిధులు సమీకరణ చేసుకుంటూ కాలాన్ని గడుపుతున్నారు. అవసరతలో ఉన్న బడుగు బలహీన వర్గాలకు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, దివ్యాంగులకు సంక్షేమ పథకాలు, రాయితీలు ప్రోత్సాహకాలు ఇవ్వడం సమంజసం. సమాజంలో ఆర్థిక అవసమానతలను రూపుమాపడానికి ఒక సాధనం ఈ ఉచిత పథకాలు. కానీ 90వ దశకం నుంచి ఉచిత పథకాలు అమలు గీత దాటి, ఓటు రాబుట్టకునే మార్గంగా, ఓటర్లను ప్రభావితం చేసే ప్రలోభాలుగా మారి ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక అరాచకత్వానికి ప్రతీకగా మారుతుంది. అధిక వడ్డీలు భారంతో,రాబడికి మించి అనుత్పాదక వ్యయంతో దాదాపు అన్ని రాష్ట్రాలు, ఆమాటకొస్తే కేంద్ర ప్రభుత్వం కూడా సతమతం అవుతున్నాయి. దీనితో ఇటీవల సాక్షాత్తూ సుప్రీంకోర్టు ఈఉచిత పథకాలపై ఈ పథకాల లాభనష్టాలు తేల్చడానికి ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఎన్నికల సంఘం కేవలం ఎన్నికలు నిర్వహించి, ఫలితాలు ప్రకటనలతో తన పాత్ర ముగించుకొని ఉండటంతో దేశ సుప్రీంకోర్టు ఈ వ్యవహారంలో తల దూర్చే పరిస్థితి ఏర్పడింది. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోడీ కూడా ఉచిత పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని పలు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల పంజాబ్‌లో అధికారంలోకి వచ్చిన 'ఆప్' ప్రభుత్వం విజయ రహస్యం కేవలం ఉచిత పథకాలు ప్రకటనలే అని గ్రహించాలి. వీరు ఇచ్చిన ఉచిత పథకాలు అమలు చేయాలంటే ప్రతీ నెలా 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాలి. ఈ ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి, ఖర్చులకు పొంతన లేదు. సరికదా. రాబోయే గుజరాత్ ఎన్నికలలో గెలిచేందుకు 'ఆప్' ఉచిత పథకాలతో గాలం వేస్తోంది. ఉచిత కరెంటు పథకం




ముందుగానే ప్రకటన చేయడం గమనార్హం. పశ్చిమబెంగాల్, తమిళనాడు, మన ఉభయ తెలుగు రాష్ట్రాలు ఈ ఉచిత పథకాలు అమలు కోసం అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్నాయి.ఒకటవ తేదీన ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు, ఇతర ఆర్థిక చెల్లింపులు ఇవ్వడానికి పైసలు లేని పరిస్థితి. సంవత్సరాల తరబడి పదవీ విరమణ చేసిన వారికి చెల్లించవలసిన సొమ్ములు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. ఉచిత పథకాలు అమలుపై సీరియస్‌గా దృష్టి కేంద్రీకరించాలి అని 'తుషార్ మెహతా' పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ 1993లో రెండు రూపాయలకు కిలో బియ్యం, తదుపరి ఉచిత విద్యుత్ పథకం ద్వారా రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుత ప్రభుత్వం ఉచిత పథకాలు ద్వారా గద్దెనెక్కి పాలన సాగిస్తున్నారు. అఖిలేష్ యాదవ్ ఉత్తరప్రదేశ్‌లో గతంలో సైకిళ్లు, ల్యాప్‌టాప్ పథకాల ద్వారా, తమిళనాడులో గతంలో జయలలిత వైఫై, స్కూటర్ పంపిణీ, అన్నా క్యాంటైన్ ద్వారా, 1997లో పంజాబ్‌లో ఉచితవిద్యుత్ పథకం ద్వారా అధికారం చేపట్టిన ఘటనలు మనం చూడవచ్చు. నిరుద్యోగులకు భృతి, పెన్షన్, మొబైల్స్ సరఫరా, ఉచిత డేటా, తీర్థయాత్ర సౌకర్యాలు అలా అనేక పథకాలు ఒకరికి మించి ఒకరు, వివిధ రాష్ట్రాల్లో ప్రకటిస్తూ అధికారంలోకి వచ్చి, వాటిని అమలు చేయడానికి అభివృద్ధి పనులు పక్కనపెట్టి, వచ్చే రాబడి అంతా ఉచిత పథకాలు అమలుకే ఖర్చు చేయడం జరుగుతుంది. దీంతో పరిశ్రమలు నిర్మాణాలు మూలనపడ్డాయి. కనీసం రోడ్లు వేయలేకపోతున్నారు. విద్యాలయాల్లో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయలేకపోతున్నారు. గ్రంథాలయాలు, లేబరేటరీలకు తగిన నిధులు లేక, చదువులు పూర్తి అయినా నైపుణ్యాలు లేని విద్యార్థులుగా బయటకు వస్తున్నారు. అందుచేతనే సరైన ఉపాధి అవకాశాలు లేని నిరుద్యోగం పెరుగుతుంది. ఇంకా విచిత్రం ఏమిటంటే కొన్ని రాష్ట్రాలు కేవలం మద్యం మీదవచ్చే రాబడిమీదనే ఆధారపడి ఉండుట గమనార్హం. అనగా ప్రజలను మత్తులకు బానిసలు చేస్తున్నారు. ఇక భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎలా నిలబడతారు అనేది ప్రశ్న. అధిక రాబడి కోసం పన్నులు, సెస్‌భారాలు ప్రజలపై మోపుతూ నడ్డి విరిచే కార్యక్రమం చేపట్టారు. కనీసం ప్రభుత్వ ఆస్పత్రిలో సరైన మందులు, పరీక్ష యంత్రాంగం లేకపోవడం శోచనీయం. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగాఅనేక పోస్టులు, వైద్యులు కొరత వెంటాడుతూనే ఉంది. అభివృద్ధిపై సరైన దృష్టిపెట్టలేక, గద్దెనెక్కిన ఐదు సంవత్సరాలు ఎన్నికల వాగ్దానాలు, ఉచిత పథకాలు అమలు చేస్తున్నారు. మరలా అధికారం నిలబెట్టుకోవడం కోసమే ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో అసలు సుస్థిర అభివృద్ధి అటకెక్కింది. ఇకనైనా ప్రజలు, యువత వాస్తవాలు గ్రహించాలి. భవిష్యత్తులో విద్య, వైద్యం అందుబాటులో ఉండటానికి, చదువుకున్న యువతకు శాశ్వత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే పార్టీలను అధికారంలోకి వచ్చే విధంగా తమ ఓటు ద్వారా మంచి సంకేతం ఇవ్వడం ద్వారానే అనుచిత ఉచితాలకు స్వస్తి పలికే వారిగా చరిత్రలో సుస్థిర స్థానంపొందాలి. అదే నిజమైన శాశ్వత సుస్థిర అభివృద్ధిఅని అందరూ గ్రహించాలి. ●

6-8Pg6exHMNWJQE:Layout 1 8/6/22 12:45 AM Page 1



# రేపిస్టులు దొంగలు ఖూనీకోర్లకు పదవులిస్తే ఇంతే!



## - గోరంట్ల మాధవ్ గలీజు పనిచేశారంటూ ధ్వజమెత్తిన తెలుగుదేశం

## - ఆగ్రహించిన టిడిపి మాజీమంత్రి రఘురామ్, జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త :** వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహనరెడ్డి స్వతహాగా నేరస్వభావం కలిగివుండబట్టే ఈపార్టీలో నేరస్తులు, రేపిస్టులు, దొంగలు, ఖూనీకోరులకు ప్రాధాన్యత నిచ్చి పదవులు కట్టబెట్టారని మాజీమంత్రి,ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి-మాజీ ఎంఎల్‌పే శ్రీరాం రాజగోపాల్ పలువురు టిడిపి నాయకులు ఘాటుగా విమర్శించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో గురువారం మాజీమంత్రి నెట్టెం రఘురామ్ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైఎస్ఆర్‌సిపి ఎంపి గోరంట్ల మాధవ్ నేరస్వభావం గురించి ముందుగానే తెలుసునని, గతంలో పలు ఐపిసి సెక్షన్స్ కింద కేసులు నమోదైవున్నాయని అన్నారు. గోరంట్ల చేసిన సిగ్గుమాలిన, నీతి బాహ్యామైన పని వల్ల పార్లమెంటులో మన రెండు రాష్ట్రాల తెలుగు ఎంపిలు, మిగతా రాష్ట్రాల ఎంపిల ముందు సిగ్గుతో తలదించుకోవాల్సి న వస్తుందన్నారు. వైఎస్ఆర్‌సిపి రాజకీయ పార్టీ కాదని, రాసలీల పార్టీ అని వైసిపి అంటే యువజన శృంగార కామపిశాచాల పార్టీ అని ప్రజలు అనుకుంటున్నారంటూ ఎద్దేవాచేశారు. బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులుగా ఉండి మహిళలతో గంట వస్తావా, అరగంట వస్తావా అంటూ అసభ్యంగా మాట్లాడిని ఏ శ్రీనివాసరావు, ఏ రాంబాబులపై చర్యలు తీసుకోకపోగా వారికి మంత్రి పదవులు కట్టబెట్టారని విమర్శించారు. చిత్తూరు జిల్లా మదనపల్లె ఎంఎల్‌పే నవాజ్‌బాషా నాడే-నేడు ఫోటో ఎగ్జిబిషన్‌లో బహిరంగంగా ఓ మహిళా మున్సిపల్ చైర్‌పర్సన్‌తో అసభ్యంగా ప్రవర్తించారని గుర్తుచేశారు. అన్న ఎన్టీఆర్ కూతురిని అసెంబ్లీ సాక్షిగా అసభ్యంగా మాట్లాడి యావత్తు మహిళా జాతిని అవమానించిన కొడాలి నాని, వల్లభనేని వంశీయులపై కనీస చర్యలు తీసుకోకపోగా వాళ్ళ బూతులు వింటూ జగన్మోహనరెడ్డి రాక్షసానందం పొందారని ఆరోపించారు. వైఎస్ఆర్‌సిపి ఆర్థిక నేరగాళ్ళ నుండి ఆకు రౌడీల వరకు పునరావాస కేంద్రంగా మారిందన్నారు. మొత్తం 151 మంది వైసిపి ఎంఎల్‌పేలలో 86 మందిపై 57 శాతం క్రిమినల్ కేసులు ఉండగా వీరిలో 50 మందిపై సీరియస్ క్రిమినల్ కేసులున్నట్లు ఏడిఆర్ (అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిపోర్ట్స్) నివేదిక స్పష్టంచేసిందని వివరించారు. తక్షణమే జగన్మోహనరెడ్డి గోరంట్ల మాధవ్‌ను సస్పెండ్‌చేసి, పార్లమెంట్ సభ్యునిగా రాజీనామ చేయించి అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. కాగా సమావేశంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, ఆచంట సునీత, కన్నెబోయిన రామలక్ష్మి, కొఠారి సత్యనారాయణప్రసాదు, షేక్ సత్తార్, గట్టిడి దుర్గాప్రసాదు, కానూరి కిషోర్, కసుకుర్తి శ్రీనివాసరావు, అన్వర్, కంచేటి గీతారాణి ఇర్రి నరసింహారావు, సూర్యదేవర రాంప్రసాదు, కర్ల జోజి, కొర్రకూటి సైదలు పాల్గొన్నారు.

# 30 యేళ్లు అధికారంలో ఉంటాం

# ప్రభుత్వం పట్ల అత్యంత విశ్వసనీయతతో ప్రజలు ఉన్నారు

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలు ప్రభుత్వం పట్ల అత్యంత విశ్వసనీయత్తో ఉన్నారని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర మంతటా అన్ని నియోజకవర్గాలో వైకాంగ్రెస్ పార్టీ విజయం సాధించడాన్ని పూర్తి అవకాశాలున్నాయన్నారు.విపక్షాలు మనమే చేసే విషప్రచారాన్ని ప్రజలు నిర్ద్వంద్వంగా తిప్పి కొడుతున్నారన్నారు.ప్రజాభిమానంతో మరో 30 ఏళ్ళు మనం అధికారంలో ఉంటామనే ఆశాభావం తనకుందన్నారు.ఎన్నికలలో సమయంలో మనం చేసిన 95శాతం వాగ్దానాలు పూర్తి చేసామన్నారు.వాగ్దానం చేయని పనులు చేసామన్నారు.ఆ ధైర్యంతోనే ప్రజలు ఆశ్శీస్సులు కోరుతూ వారి వద్దకు వెళ్ళగలుగుతున్నామన్నారు.మనం పనిచేస్తాం కాబట్టే కావాల్సినవి అడుగుతున్నారన్నారు.వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో శుక్రవారం సాయంత్రం ఆయన ముఖాముఃః నిర్వహించారు.విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గ కార్యకర్తలతో తన వ్యక్తిగత కార్యాలయంలో ఆయన బేటీ నిర్వహించారు.మనం తెచ్చిన మార్పులు అన్ని కుడా మంచి ఫలితాలు ఇస్తున్నాయన్నారు.మనం తెచ్చిన మార్పులు అన్ని కుడా మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ఇవ్వన్ని చూసాక మరో మరో 30 ఏళ్ళు మనదే పాలనన్నారు.ఆ విధంగా ప్రజలు కోరుకుంటున్నారన్నారు.విపక్షాలు న్యాయస్థానాలు.తమ అనుకూల మాధ్యమాల ద్వారా సంక్షేమ పథకాలను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారన్నారు.ప్రజలకు మంచి చేస్తే శ్రీలంక మాదిరిగా రాష్ట్రం మారుతుందని విష ప్రచారం చేస్తున్నారన్నారు.రాజంపేట నియోజకవర్గం గత మూడేళ్ళలో డీబీటీ కింద రూ.775 కోట్లు ఇచ్చామన్నారు.మిగిలిన నియోజకవర్గాలకు మంచి చేసామన్నారు.చేసిన ప్రతి పనిని ప్రజలకు వివరించారు.ఈ సారి మనం ఎన్నికల్లో మన లక్ష్యం 151 సీట్లు కాదన్నారు.175కి 175 అని ఉద్ఘాటించారు.



గతంలో ఉన్న ప్రభుత్వ పాలనకు,ఈ ప్రభుత్వ పాలనకు ఉన్న తేడాను గమనించి, వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేసిన ఈ ప్రభుత్వం చేసిన మంచిని మరింత విపులమైన రీతిలో చెప్పాలని సీం జగన్ కార్యకర్తలకు ఉద్బోదించారు.రాజాం నియోజక వర్గంలో 12,403 స్థలాలు ఇచ్చామన్నారు.దాదాపు రూ.20కోట్లు విలువైన ఇంటి పట్టలు ఇచ్చామన్నారరు.వీటిలో 9509 ఇప్పుడు కడుతున్నారన్నారు.వాటి విలువ మరో రూ.171కోట్లు అన్నారు.కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళి అభివృద్దిని వివరించాలన్నారు.ప్రజల్లో స్పష్టమైన మార్పు కన్పిస్తోంది.అభివృద్ధి అడ్డుగోడలు కడుతున్న శక్తులకు గట్టి బుద్ధి చెబుతారన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో తిరిగే 22రైలు సర్వీసులు ఆగస్టు వరకు పొడిగింపు

## రేపటి నుంచి నాందేడ్ - తిరుపతి - నాందేడ్ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 5 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్ర ప్రజల, డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే వివిధ ప్రాంతాలకు నడుపుతున్న 22 వారాంతపు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఆగస్టు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అలాగే నాందేడ్-తిరుపతి-నాందేడ్‌ల మధ్య ప్రత్యేక రైళ్లను సైతం దక్షిణ మధ్య రైల్వే నడుపుతుంది. సికింద్రాబాద్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07631 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఆగస్టు 06, 13, 20 తేదీలలో ప్రతి శనివారం వారాల్లో రాత్రి 11:30 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి ఆదివారం ఉదయం 8:35 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నర్సాపూర్ నుంచి వికారాబాద్ వెళ్లే నెంబర్ 07632 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఆగస్టు 7, 14, 21 తేదీల్లో ప్రతి ఆదివారాల్లో రాత్రి 8:00 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి వికారాబాద్‌కు సోమవారం ఉదయం 10:00 చేరుకుంటుంది. హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07509 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఆగస్టు 06, 13, 20 తేదీల్లో సాయంత్రం 4:35 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి తిరుపతికు ఆదివారం తెల్లవారు జామున 5:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07510 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఆగస్టు 07, 14, 21 తేదీల్లో తిరుపతి నుంచి ఆదివారం రాత్రి 11:50 గంటలకు బయల్దేరి సోమవారం మధ్యాహ్నం 12:30 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. అలాగే హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07433మరో ప్రత్యేక రైలు సర్వీసు ఆగస్టు 02, 09, 16, 23, 30 తేదీల్లో హైదరాబాద్ నుంచి ప్రతి మంగళవారం సాయంత్రం 6:40 గంటలకు బయల్దేరి బుధవారం ఉదయం 7:50 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07434మరో ప్రత్యేక సర్వీసు ఆగస్టు 03, 10, 17, 24, 31 తేదీల్లో ప్రతి బుధవారాల్లో సాయంత్రం 5:20 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి గురువారం ఉదయం 8:40 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. అదే విధంగా నాందేడ్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07641 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఆగస్టు 01, 08 తేదీల్లో సోమవారం రాత్రి 10:45 గంటలకు నాందేడ్ నుంచి బయల్దేరి మంగళవారం రాత్రి 10:10 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07642 ప్రత్యేక సర్వీసు ఆగస్టు 02, 09 తేదీల్లో తిరుపతి నుంచి మంగళవారాల్లో రాత్రి 11:50 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి బుధవారం రాత్రి 11:45 గంటలకు నాందెడ్ చేరుకుంటుంది.

మార్గ మధ్యలో ఈరైళ్లు పూర్ణా, పర్బనీ, గంగాఖేర్, పర్లివైనాథ్, లాతూర్‌రోడ్, ఉద్గీర్, భల్కీ, బీదర్, జహీరాబాద్ వికారాబాద్, లింగంపల్లి, సికింద్రాబాద్, కాచిగూడ, ఉమ్దానగర్, షాద్‌నగర్, మహబూబ్‌నగర్, గద్వాల్, కర్నూలు సిటీ, ద్రోణాచలం (డోన్), గుత్తి తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట రైల్వే స్టేషన్‌లో నిలుస్తారు.

# వెంకటేశ్వర మిల్,ఇండస్ట్రీస్‌లపై విజిలెన్స్ ఎస్పీ ఆకస్మిక దాడి



గండేపల్లిలో శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లెలో తనికీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

**కాకినాడ.ఆగస్టు 05,ప్రభాతవార్త బ్యూరో** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం గండేపల్లిలో శ్రీ వెంకటేశ్వరరైస్ అండ్ ఇండస్ట్రీస్‌పై విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా దాడి జరిపారు.రేషన్ ధరల దుకాణం బియ్యం( పీడీఎస్)అధిక మొత్తంలో ఉన్నాయని వచ్చిన ముందస్తు సమాచారంతో జిల్లా రీజినల్ విజిలెన్స్ఎస్పీ పి.వి.రవికుమార్ ఆద్వర్యంలో శుక్రవారం తెలవారుజామున మిల్లుపై దాడి చేసారు.వివిద ప్రదేశాలనుండి పీడీఎస్ రైస్‌ను కొనుగోలు చేసి ఆ బియ్యంను పాలిష్ పట్టి అధిక ధరలకు అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో తనిఖీ చేపట్టారు.ఆ దాడిలో అశోక్ లేల్యాండ్ రెండు మినీవ్యాన్‌లలో ఉన్న 113.565 మెట్రిక్ టన్నుల పీడీఎస్ రైస్‌ను గుర్తించారు.దీని విలువ సుమారు రూ.43,15,470లు ఉంటుందని తెలిసింది.ఈ రెండు మినీవ్యాన్‌లను సివిల్ సప్లై,రెవెన్యూ అధికారులు సీజ్ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా విజిలెన్ ఎస్పీ రవికుమార్ మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో దొరికిన పీడీఎస్ రైస్‌ను ఎక్కడనుండి కొనుగోలు చేస్తున్నారో,దీనిలో ఎవరు బాగస్వాములో ధర్యాప్తు చేపడతామని,పీడీఎస్ రైస్‌ను కొనుగోలు చేసేవారిని ఎంతటివారినైనా ఉపేక్షించేదిలేదని,వారిపై చర్యలు తీసుకుం టామన్నారు.అంతేకాకుండా ఎక్కడెక్కడ అక్రమ నిల్వలు ఉన్నాయో గుర్తించి వాటిపై ధర్యాప్తు చేపడతామన్నారు.ఈ దాడిలో రాజమహేంద్రవరం రీజినల్ డీఎస్పీ ముత్యాలనాయుడు,కార్యాలయ ఇన్స్పెక్టర్లు సత్యకిషోర్, రమేష్, తహాశీల్దారు విజయ్‌కుమార్,హెచ్.సీ. జీవానందం,పీసీలు వీరబాబు,లోవకుమార్ ,ఈశ్వర్‌లు పాల్గొన్నారు.

# డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్‌పై సర్వే

**విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త:** విజయవాడ మీదుగా వెళ్లే రెండు డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్‌లకు సంబంధించి సర్వే, డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు(డీపీఆర్) రూపొందించే పనులు పురోగతిలో ఉన్నట్టు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఖర్గపూర్ నుంచి విజయవాడ (1115 కిమీ)కు ప్రతిపాదించిన ఈస్ట్ కోస్ట్ కారిడార్, విజయవాడ-ఇటార్సీ(975 కిమీ) మధ్య ప్రతిపాదించిన నార్త్ సౌత్ సబ్ కారిడార్‌కు సంబంధించిన సర్వే పనులు కొనసాగుతున్నట్టు తెలిపారు. ఈ రెండు ప్రాజెక్టులను ప్రభుత్వం ఇంకా మంజూరు చేలేదన్నారు. సర్వే, డీపీఆర్ పూర్తయిన తర్వాత సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాలు, ప్రాజెక్టు నిర్మాణానికి అసవరమైన నిధుల సమీకరణ తదితర అంశాల ప్రాతిపదికన మాత్రమే ఏ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్‌నైనా మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

# సూర్య రైస్ మిల్‌పై విజిలెన్స్ అధికారులు దాడి

**అమలాపురం,ఆగస్టు 05, ప్రభాతవార్త బ్యూరో:** డాక్టర బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం కేశవరంలో శ్రీ సూర్య రైస్ మిల్లుపై విజవిలెన్స్ అదికారులు దాడి చేసి అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ రైస్‌ను పట్టుకున్నారు.శ్రీ సూర్య రైస్ మిల్‌లో పీడీఎస్ ( చౌక బియ్యం) దింపుతున్నట్లు సమాచారం రావడంతో రెవెన్యూ,సివిల్ సప్లై,పోలీస్ అధికారులు మిల్ వద్దకు చేరుకోగా, అప్పటికే కొంత సరుకును దింపిన లారీ డ్రైవర్ అధికారులను గుర్తించి మిగిలిన సరుకు ఉన్న లారీతో పరారవుతుండగా లారీని వెంబడించిన అధికారులు అడ్డుకుని తనికీ చేసారు.ఈ లారీలో 8.250 టన్నుల పీడీఎస్ రైస్‌ను గుర్తితంచారు. అనంతరం శ్రీ సూర్య రైస్ మిల్‌లో తనికీ చేయగా 94.107 టన్నుల సి.ఎం.ఆర్. పేడీలో తక్కువగా ఉన్నట్లు గుర్తించారు.ఈ తనికీల సందర్భంగా రైస్ మిల్ నుండి నిల్వలతో వెళ్తున్న లారీని, అందులో ఉన్న సుమారు రూ.3,13,500లు విలువైన 8,250 టన్నుల పీడీఎస్ బియ్యంను సీజ్ చేసారు.సూర్య రైస్ మిల్,లారీ యజమాని,క్లీనర్, చౌక బియ్యం కొనుగోలు చేసేందుకు సహకరించిన వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేసేందుకు మండపేట పోలీస్ స్టేషన్‌కు సిపారసు చేసారు. ఈ సందర్భంగా రీజినల్ విజిలెన్ ఎస్పీ పి.వి.రవికుమార్ మాట్లాడుతూ చౌక బియ్యం ఎక్కడ కొనుగోలు చేస్తున్నారో,ఎలా తరలిస్తున్నారో ధర్యాప్తు చేపడతామన్నారు.రాజమహేంద్రవరం రీజినల్ విజిలెన్స్,ఎన్‌ఫోర్స్‌మెంటు పరిధిలోని అన్ని రైస మిల్లులపైనా అక్రమ నిల్వలు, తరలింపులపై నిరంతరం నిఘా కొనసాగు తుందన్నారు. ఈ దాడిలో రాజమహేంద్రవరం రీజినల్ డీఎస్పీ ముత్యాల నాయుడు, కార్యాలయ ఇన్స్పెక్టర్లు సత్యకిషోర్, రమేష్,తహాశీల్దారు విజయ్‌కుమార్, హెచ్.సీ. జీవానందం,పీసీలు వీరబాబు,లోవకుమార్, ఈశ్వర్‌లు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 115.24 | 18,000 | 0 |
| నారాయణపూర్ | 37.64 | 35.64 | 4,000 | 4,000 |
| ఉజ్జయిని | 117.24 | 107.19 | 4,840 | 523 |
| జూరాల | 9.66 | 8.07 | 92,000 | 78,188 |
| తుంగభద్ర | 100.86 | 101.15 | 47,090 | 34,524 |
| శ్రీశైలం | 215.81 | 214.85 | 2,38,561 | 2,28,161 |
| నాగార్జునసాగర్ | 312.05 | 245.34 | 1,32,833 | 6,421 |
| మూసీ | 4.46 | 2.84 | 14,833 | 11,878 |
| పులిచింతల | 45.77 | 39.12 | 21,434 | 10,400 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 95.94 | 11,390 | 2,407 |
| సింగూరు | 29.91 | 28.61 | 19,961 | 30,101 |
| నిజాంసాగర్ | 17.80 | 16.39 | 22,400 | 22,400 |
| శ్రీరామసాగర్ | 90.31 | 78.34 | 82,510 | 88,602 |
| మధ్యమానేరు | 27.50 | 20.47 | 14,943 | 12,113 |
| దిగువ మానేరు | 24.07 | 20.82 | 21,643 | 25,625 |
| కడెం | 7.60 | 3.15 | 2,356 | 3,345 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 16.31 | 47,982 | 40,955 |

# కోమిపల్లి అత్యాచార ఘటనపై మహిళా కమిషన్ ఆగ్రహం

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** కోమటిపల్లి ఘటనపై మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. నిందితునిపై కఠినచర్యలు తీసుకో వాలని తెలిపింది. ఈ మేరకు శుక్ర వారం ఒక ప్రకటనలో కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం కోమటిపల్లి సర్పంచ్ భూక్యా కుమారిపై అత్యాచారం ఘనటపై తెలంగాణ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీతలక్ష్మారెడ్డి స్పందిస్తూ ఇది చాలా బాధాకరమన్నారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని తక్షణమే పట్టుకుని కఠినంగా శిక్షించాలని జిల్లా కలెక్టరు, ఎస్పీలకు సూచించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అన్నారు.



# ఎంపి మాధవ్‌పై విచారణ జరుగుతోంది

## వాస్తవమైతే చర్యలు తప్పవు

## ఎపి ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి



**తిరుమల,ఆగస్టు 5ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ ఎంపి మాధవ్ వీడి యోపై విచారణ జరుగు తోందని, వాస్తవమైతే పార్టీ అధిష్టానం కఠిన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె.నారాయణ స్వామి అన్నారు. నిజానిజాలు త్వరలోనే వెలుగుచూస్తా యని పేర్కొన్నారు. మహిళలు సంతోషంగా ఉండాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దిశ చట్టం తీసుకువచ్చారని ఆయన అన్నారు. వీడి యోపై పార్టీ విచారణలో ఏదేని వాస్తవాలు ఉంటే పార్టీ కఠిన చర్యలు తీసు కుంటుందని తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆయన తిరుమలకు చేరుకుని వెంకన్నను దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# క్యాసినో వ్యవహారం..

## ముగిసిన ప్రవీణ్ మొదటి విడత ఇడి విచారణ

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన క్యాసినో వ్యవహారంలో హైదరాబాద్‌కు చెందిన వ్యాపారులు చీకోటి ప్రవీణ్, దాసరి మాధవ రెడ్డి, ట్రావెల్ ఏజెంట్ సంపత్‌ల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మొదటి దఫా విచారణ శుక్రవారంతో ముగిసింది. గత సోమవారం నుంచి బుధవారం వరకు మూడు రోజుల పాటు ఈ ముగ్గురుని విచారించిన ఇడి అధికారులు గురువారం నాడు విరామం ఇచ్చి శుక్రవారం నాడు తిరిగి విచారించారు. శుక్రవారం నాలుగవ రోజు విచా రణకు ప్రవీణ్ సహా మిగతా ఇద్దరు ఉదయం 11 గంటలకు రాగా మధ్యాహ్నం రెండు గంటల వరకు వీరిని విచారించిన ఈడీ అధికారులు భిన్నమైన అంశాలలో ప్రశ్న లు సంధించారు. నాలుగు రోజుల పాటు సాగిన విచారణలో గోవాతో పాటు ఇతర దేశాలలో వున్న క్యాసినోల గురించి, వీటి నిర్వాహకుల గురించి, ఇందులో పాల్గొన్న తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఎంత మంది వున్నారు,..? అనే అంశాలపై ఈడీ విచారించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఈడీ అధికారులు ప్రవీణ్ సహా ఇద్దరి నుంచి కీలకమైన సమాచారాన్ని రాబట్టినట్లు తెలిసింది. ఈ ముగ్గురితో పాటు అంతకు ముందు మరో ఐదుగురిని ఈడీ రెండు రోజుల పాటు విచారించి తమకు కావాల్సిన సమాచారాన్ని రాబట్టారు. అంతకు ముందు ప్రవీణ్, మాధవరెడ్డి, సంపత్‌ల ఇళ్లపై ఈడీ అధికారులు దాడులు చేసి పత్రాలతో సహా కీలక డాక్యుమెంట్లను జప్తు చేయడం తెలిసిందే.

### క్యాసినో నిర్వహణలో పాల్గొనడం తప్పు కాదు: చీకోటీ

ఇదిలావుండగా శుక్రవారం నాడు ఈడీ కార్యాలయం వద్ద చీకోటి ప్రవీణ్ మీడియాతో మాట్లాడుతూ క్యాసినో అనేది చట్టబద్దంగా కొనసాగుతున్న జూద క్రీడగా తెలిపా రు.
ఇందులో తాను ఏజెంట్‌గా వుండడం ఎంతమాత్రం తప్పుకాదని ఆయన తెలిపారు. క్యాసినోకు రావాలని తాను ఎవరినీ బలవంతం చేయలేదని, ఇష్టం వున్న వారు తనతో వచ్చారని, వారి ఇష్టానుసారం బెట్టింగ్‌కు పాల్పడ్డారని ఆయన తెలిపారు. అయితే తానేదో తప్పుచేసినట్లు, మోసం చేసినట్లు, గోల్‌మాల్‌కు పాల్పడినట్లు కొందరు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ప్రవీణ్ చెప్పారు. ఇదంతా అభూత కల్పనగా ఆయన అభివర్ణించారు. ఇదే సమయంలో తన పేరుతో నకిలీ ఖాతాలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనిపై తాను ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, తనకు ప్రాణహాని వుందని,
రక్షణ కల్పించాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశానని ఆయన తెలిపారు. తన ఫాం హౌస్‌లో వున్న పెంపుడు జంతువులు ని బంధనల మేరకే వున్నాయని, ఎక్కడా నిబంధనలను అతిక్రమించలేదని ఆయన తెలిపారు.
తనకు సిని, రాజకీయ నాయకులతో పరిచయాలు వున్నాయని, ఈడీ అధికారుల
ప్రశ్నలకు సమాధానాలు చెప్పానని, మొత్తం విచారణ పూర్తయ్యా క మీడియాకు అన్ని వివరాలు వెల్లడిస్తానని ఆయన తెలిపారు.

# మరోసారి బ్యాంకుల విలీనం!

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీన ప్రక్రియను మరో దఫా చేపట్టేందుకు కేంద్రం సన్నద్ధమవుతోంది. గత మూడేళ్లలో పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు విలీనం చేయడం జరిగింది. తాజాగా మరిన్ని బ్యాంకుల విలీన ప్రక్రియను త్వరలో కేంద్రం చేపట్టనుంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ప్రస్తుతం దేశంలో ప్రభుత్వ రంగంలో ఏడు భారీ బ్యాంకులు, ఐదు చిన్న బ్యాంకులు ఉన్నాయి. తదుపరి విలీన ప్రక్రియ ద్వారా ప్రభుత్వ రంగంలో నాలుగైదు భారీ బ్యాంకులకు పరిమితం చేసే దిశగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. విలీనం కానున్న బ్యాంకులు ఈ నెలాఖరుకల్లా ఫీడ్ బ్యాక్ సమర్పించాలని కోరినట్లు తెలిపారు.
ఈ విలీనం విషయంలో తుది నిర్ణయం తీసుకునే ముందు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్‌తో విస్తృత సంప్రదింపులు జరపనున్నట్లు వెల్లడించారు. కాగా 2017 నాటికి దేశంలో 27 ప్రభుత్వ రంగ బ్యాంకులు ఉండేవి. దేశంలోని 10 జాతీయ బ్యాంకులను నాలుగు భారీ బ్యాంకుల్లో విలీనం చేయనున్నట్లు 2019లో కేంద్రం ప్రకటించింది. తద్వారా దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకుల సంఖ్యను 12కు తీసుకురానున్నట్లు తెలిపింది. ఆ మేరకు 2020 ఏప్రిల్‌లో ఈ బ్యాంకుల విలీన ప్రక్రియను పూర్తి చేసింది.



# ఇంటింటా కొలువుదీరిన శ్రీమహాలక్ష్మీ

### శ్రావణం శోభతో కళకళలాడిన గృహాలు, దేవాలయాలు-ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మహిళలు



విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

శ్రావణ మాసం రెండో శుక్రవారం ఇంటింటా శ్రీమహాలక్ష్మీ కొలువు తీరింది. గృహాలు, దేవాలయాలు శ్రావణం శోభతో కళకళలాడాయి. సంప్రదాయ వస్త్రాలతో, సర్వాభారణాలను అలకంరించుకొని ఆడపడుచులంతా భక్తి శ్రద్ధలతో వ్రతాన్ని ఆచరించారు. పూజగదుల్లో శ్రీమహాలక్ష్మీ చిత్రపటాలు, విగ్రహాలు కొలువుదీర్చారు. పేద, ధనిక తేడాలేకుండా స్థోమతకు తగ్గట్టు బంగారం, వెండి ఆభరణాలను అమ్మవారి చెంత వుంచి మహిళలు పూజలు చేశారు. రకరకాల పండి వంటలు చేసి అమ్మవారికి ఆరగింపు చేశారు. పసుపు, కుకుమ, పళ్ళు వాయినాలిచ్చి పుచ్చుకొని ఇరుగు పొరుగువారంతా సందడి చేశారు. ఇళ్లల్లో వ్రతాలను పూర్తిచేసుకొని కుటుంబ సమేతంగా సమీపంలోని దేవాలయాలకు వెళ్లి అర్చనలు చేయించుకున్నారు. ఆలయాల్లో భక్తుల పేరున అర్చకులు సామూహిక కుంకుమార్చనలు చేశారు. బురుజుపేట శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలోనూ, వన్‌టౌన్ కన్యకా పరమేశ్వరి ఆలయంలోనూ కూడా అమ్మవార్లకు ప్రత్యేక కుంకుమ పూజలు చేశారు. లక్ష్మి హోమం నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

## ప్రకృతి అందాలకు నెలవైన విశాఖలో

# తేలియాడే సోలార్ పవర్ ప్లాంట్



### రూ.11.50 కోట్ల వ్యయంతో మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్‌పై ప్లాంట్ ఏర్పాటు

### -3 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో జీవీఎంసీకి తగ్గిన ఆర్థిక భారం

### ఈ ఏడాది మే నుంచి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ప్రకృతి అందాలకు నెలవైన మహా విశాఖ మరో ప్రత్యేకతను సంతరించుకుంది. అతిపెద్ద ఫ్లోటింగ్(తేలియాడే) సౌర ప్లాంట్ ఏర్పాటుతో మరో రికార్డును సృష్టించింది. నగర వాసులకు తాగునీటిని అందిస్తున్న మేఘాద్రిగెడ్డను సోలార్ పవర్ ప్లాంట్‌గా మార్చేసి అద్భుతమైన రీతిలో మలిచిన జీవీఎంసీ, దేశంలోనే గుర్తింపు పొందింది. రిజర్వాయర్‌లోని నీటిని కూడా ఆవిరి కానివ్వని సౌర ప్రాజెక్టుతో పలు లాభాలున్నట్టు తెలుస్తోంది. రిజర్వాయర్‌లోని నీటిపై సోలార్(సౌర) ప్యానళ్లను ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా ఓ వైపు నీటిని ఆవిరికాకుండా అడ్డుకోవడం, రెండో వైపు సోలర్ పవర్ ఉత్పత్తి ద్వారా అవసరాలు తీర్చడం తదితర ఏకకాలంలో జరుగుతుండడం ఈ ప్రాజెక్టు ప్రత్యేక అని చెప్పకతప్పదు. మేఘాద్రిగెడ్డలో దాదాపు మిగతా11లో



## బంగారు చీరలో కన్యకాపరమేశ్వరి దర్శనం

అల్లిపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త

శ్రావణమాసం సందర్భంగా వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకొని పాతనగరంలో కొలువై ఉన్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిని శుక్రవారం బంగారు చీరతో అందంగా అలంకరించారు. శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా రెండవ శుక్రవారం శ్రీ అమ్మవారి మూలవిరాట్‌కు తెల్లవారు జామున 5 గంటల నుంచి శుద్ధజలం, పాలు, పెరుగు, తేనె గంధం, పసుపు కుంకుమ వంటి 108 ద్రవ్యములుతో అభిషేకించారు. వివిధ రకాల పండ్ల రసాలతో ప్రత్యేక క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు 108 స్వర్ణ పుష్పాలతో ప్రత్యేకంగా నివేదన గావించి అమ్మవారిని స్వర్ణ వస్త్రాలంకరణలో చేసి భక్తులకు దర్శనం కలిగించారు. దేవాలయ ప్రాంగణంలో మహిళలు సామూహిక లలితాసహస్రనామ పారాయణం చేశారు. దేవస్థానం మిగతా 8లో





## రాజధానులపై అసెంబ్లీకి విస్పష్టమైన అధికారం ఉండాలి

### రాజ్యాంగ సవరణ కోరుతూ విజయసాయిరెడ్డి బిల్లు

విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

ఒక రాష్ట్ర పరిధిలో రాజధానుల ఏర్పాటుపై ఆ రాష్ట్ర శాసనసభకు విస్పష్టమైన అధికారం ఉండేలా రాజ్యాంగ సవరణ కోరుతూ వైఎస్సార్‌సీపీ సభ్యులు వి.విజయసాయిరెడ్డి శుక్రవారం రాజ్యసభలో ప్రయివేటు బిల్లును ప్రవేశపెట్టారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనైనా ఒకటి అంతకంటే ఎక్కువ రాజధానుల ఏర్పాటు చేసే అధికారం వాస్తవానికి ఆయా రాష్ట్ర శాసన వ్యవస్థకే ఉంది. దీనిపై మరింత స్పష్టత కోరుతూ, ఈ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వానికి చట్టబద్ధంగా తిరుగులేని అధికారం కల్పించే ఉద్దేశంతో ఆర్టికల్ 3ఎ ని చేరుస్తూ రాజ్యాంగ సవరణ చేపట్టడం ఈ బిల్లు ఉద్దేశంగా ఆయన పేర్కొన్నారు. అలాగే ఏదైనా కేసులో విచారణ ఎదుర్కొంటూ కస్టడీలో ఉన్నా లేదా అరెస్టైనా పార్లమెంట్, అసెంబ్లీ సభ్యులు రాష్ట్రపతి లేదా ఉపరాష్ట్రపతి ఎన్నికలో మిగతా11లో

## ఇళ్ళు నిర్మాణాలు వేగవంతం చేయాలి

### -గృహనిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.భరత్ గుప్త



జగదాంబ, ఆగస్టు 5, ప్రభాతవార్త

లబ్దిదారులకు మంజూరుచేసిన గృహ నిర్మాణపనులు వేగవంతంచేయాలని గృహనిర్మాణ శాఖ మేనేజింగ్‌డైరెక్టర్ ఎన్.భరత్ గుప్త సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాకలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాయింట్‌కలెక్టర్ కెఎస్‌విశ్వనాథన్‌తో కలిసిన వరత్నాలు-పేదలందరికి ఇల్లు పథకంపై హౌసింగ్ అధికారులతో సమావేశం, జోనల్‌కమిషర్లతోవీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన లబ్దిదారులందరికినిర్మాణ కార్యక్రమం శత శాతం పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లే ఔట్ల వద్ద మిగతా 8లో

## తాగి నడిపారో బేడీలే..!

### డ్రంకెన్ డ్రైవ్‌తో తరచూ ప్రమాదాలు-తనిఖీల్లో పట్టుబడుతున్న మందుబాబులు-కళ్లెం వేసేందుకు పోలీసుల కఠిన వైఖరి నిబంధనల అమలుకు పక్కాగా సన్నాహాలు-స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లపై ఫోకస్ -జైలు, జరిమానా డ్రైవింగ్ లైసెన్స్ రద్దు వంటి శిక్షలు

### తాజాగా 18 మందికి జైలుశిక్ష



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

మద్యం తాగి వాహనాలను నడిపే వాళ్లకు చెబితే వినరూ సరి కదా మారే ప్రయత్నాలు కూడా చేయడం లేదు. దీంతో మద్యం తాగి వాహనాలను నడిపి ప్రమాదాలను కొని తెచ్చుకుంటునే ఉన్నారు. డ్రంక్ డ్రైవర్ల వల్ల ఇతరులకూ ప్రమాదాలు కూడా చేయడం లేదు. దీంతో మద్యం తాగి వాహనాలను నడిపి ప్రమాదాలకు కొని తెచ్చుకుంటునే ఉన్నారు. డ్రంక్ డ్రైవర్ల వల ఇతరులకూ ప్రమాదాలు జరిగి ఎన్నో కుటుంబాల్లో నిండిన సంఘటనలు కోకొల్లలు. యువత ఎక్కువగా మద్యానికి బానిసై వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకొని తల్లిదండ్రులకు కడుపు కోతను మిగిలిసున్నారు. కరోనా కారణంగా చాలాకాలం డ్రంక్ డ్రైవ్ తనిఖీలు మిగతా 8లో

## గిడిజాల పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం విశేష స్పందన

### మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు విశేష ఆదరణ

అల్లిపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త



ఆనందపురం మండలం గిడిజాల పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శుక్రవారం భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన గిడిజాల, యస్సి కోలనీ, బిసి కాలనీ ఈతపేట, శాలిపేటలో 576 ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడగగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని అందుతున్నాయాని ప్రతీ ఒక్కరు సంతోషంగా చెప్పడం జరిగింది. అనంతరం ఆయన సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అడగగా కొండపేట నుంచి గిడిజాల జంక్షన్ వరుకూ అలాగే సీతమ్మవారి దొడ్డి దగ్గర రెండు చోట్ల డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలని తెలిపారు. తాగునీటి సౌకర్యార్ధం బోరు వేయాలని కోరారు. చెత్తకుండీ మిగతా8లో



**అంతరాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్ట్**
12 పేజీలో

## 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి ముఖ్యమంత్రి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, ఆగస్టు 5 ప్రభాతవార్త

ఈనెల 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాడేరు రానున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి సన్నాహక సమావేశం బుధవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో జరిగింది. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆది వాసి దినోత్సవం అందర్ని ఆకట్టుకునే విధంగా నిర్వహించాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అదే విధంగా ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సూచించారు. సభా వేదిక, బ్యాక్ డ్రాప్, సీటింగ్ ఏర్పాటు సంయుక్త కలెక్టర్, సబ్ కలెక్టర్ పర్యవేక్షించాలన్నారు. హెలీపాడ్, గ్రీన్ రూమ్, హెలీపాడ్ నుంచి మిగతా8లో

## విశాఖ కేంద్రంగా కొత్త సౌత్ కోస్ట్ రైల్వే జోన్ అమలుకు చర్యలు తీసుకోవాలి

### రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు

అల్లిపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త



రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశమై విశాఖపట్నం కేంద్రంగా కొత్త సౌత్ కోస్ట్ రైల్వే జోన్ (ఎస్‌సీఓఆర్) అమలుకు తక్షణ చర్యలు తీసుకోవాలని రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కోరారు. సౌత్ కోస్ట్ రైల్వే ప్రధాన కార్యాలయాన్ని తక్షణమే మిగతా11లో

## విశాఖపట్నం రేంజ్‌లో సీఐల బదిలీ

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖపట్నం రేంజ్ పరిధిలో ఎనిమిది మంది సీఐలను బదిలీ చేస్తూ డీఐజీ హరికృష్ణ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేచేశారు. చోడవరం పిఎస్‌లో ఉన్న ఆర్ వి.వి.ఎస్. సిహెచ్.శేఖరరావును అనకాపల్లి డిఎస్పీకి ఏ.ఆర్.జిల్లా చింతపల్లి మిగతా11లో

## భీమిలి అర్చకులపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం

### కార్యక్రమంలో మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు





అల్లిపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలంతలో గల పద్మనాభం పచాయితీలో , అర్చకుల పాలెం లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భీమలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆయన శుక్రవారంనాడు జరిగిన గడపగడపక మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు అడుగుఅడుగున సాదర మిగతా11లో

# వెంకటనారాయణకు వినతిపత్రం

నక్కపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం వేంపాడుగ్రామంలో ప్రాథమికవైద్యఆరోగ్యకేంద్రం ఏర్పాటుచేయాలని విజ్ఞప్తిచేస్తూ ఇఓఆర్‌డి వెంకటనారాయణకు వినతిపత్రం అ ందచేసారు. సుమారుగా12 గ్రామాలకు జంక్షన్‌గా ఉండే వేంపాడులో పిహెచ్‌సి ఏర్పాటుకు గతంలో ప్రతిపాదనలు పంపించామని దానిని అమలుచెయ్యాలని కోరుతూ కుంచెమధు, ఎంపీటీసి అయినంపూడి అప్పలరాజు, పల్లారాంబాబు, కమ్మిలశివ రామకృష్ణరాజు తదితరులు వినతిపత్రంఅందచేసిన వారిలో ఉన్నారు.

## గోదాదేవి అమ్మవారి మూల విరాట్‌కు ఉత్సవమూర్తులకు నూతన వస్త్రఅలంకరణ



నక్కపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త

అనకాపల్లిజిల్లా నక్కపల్లి మండలం ఉపమాకగ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయంవ్యక్తంగా వేంచేసిఉన్న శ్రీకల్కివెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శ్రావణమాసం రెండవశుక్రవారం వరలక్ష్మీదేవివ్రతం మహోత్సవం సంధర్భంగా ఆలయఅర్చకులు గోదాదేవి అమ్మవారి మూలవిరాట్‌కు ఉత్సవమూర్తులకు నూతనవస్త్రఅలంకరణ నిర్వహించారు. దీనిలో భాగంగాశుక్రవారం సాయంత్రం గోదాదేవిఅమ్మవారి ఉత్సవమూర్తులను రాజాధిరాజ వాహనంలో వేంచేపుచేసి గ్రామతిరువీదిసేవ నిర్వహించడం జరుగుతుందని ఆలయప్రధాన అర్చకుడ గొట్టుముక్కలవరప్రసాదాచార్యులు తెలిపారు. అనంతరం గోదాదేవి అమ్మవారి మూలవిరాటసన్నిదిలో శ్రీలక్ష్మీసహస్త్రనామ అష్టోతత్తర శతనా మకుంకుమార్చనలు ధూపదీపనైవేద్యాలు తీర్ధగోష్టి ప్రసాదవినియోగం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

# అమాయకులను నిర్భందించడం అమానుషం

పాయకరావుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త



పాయకరావుపేట ముఖ్యమంత్రి జగన్ వస్తున్న తరుణంలో ముందురాత్రి 9 గంటల సమయప్రాంతంలోతనను పోలీసులు నిర్భందించడం అమానుషంగా బాదితులు వాపోతు న్నారు. పాయకరావు పేటప్రాంతవాసులు టిన్‌టియుసి జిల్లాఅధికారప్రతినిది చిల్లరవర్తకసంఘం అధ్యక్షులు సూరా సుబ్రహ్మణ్యం, చిల్లరవర్తకసంఘం అధ్యక్షులు గోవిందు ఆవేదన వ్యక్తంచేసారు. ఇక్కడనుండి నక్కపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారని ముఖ్యమంత్రి జగన్ వచ్చి వెళ్ళిన అనంతరం విడిచిపెట్టడం జరిగిందన్నారు. నిర్భందంలో ఉన్న వీరిని పలుపార్టీలనాయకులు పెదిరెడ్డిశ్రీను, యాళ్ళవరహాలబాబు, చింతకాయలరాంబాబు, పల్లావిలియంకేరి, లెక్కలగోవిందనాయుడు, కశింకోట సత్తిబాబు, సూరిబాబు వీరంతా పోలీసులను ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం విలువలు కాలరాస్తున్నట్లు తెలిపారు. పండ్లుఅమ్మకాలు జరిపే సుభ్రహ్మణ్యం,హోటల్‌వ్యాపారి గోవిందు వీరు వివాదాలకు దూరంగా ఉంటారని అటువంటి వారిని నిర భ్రందించడంఎంతవరకూ సభబమని అన్నారు. ఇది ఇలా ఉండగా పాయకరావుపేట మెయిన్‌రోడ్ విస్తరణపనుల్లో భాగంగా గత 50ఏళ్ళనుండి రోడ్డుకు అటూ ఇటూ దుకాణాలు పెట్టుకునిజీవిస్తున్న స్ట్రీట్ వెండర్సుకు న్యాయస్థానం ప్రత్యామ్నాయ స్థలం చూపించాలంటూఆదేశించారు. అయితే న్యాయస్థానం సముచితమైన తీర్పు ఇచ్చిందంటూ ధైర్యంగాఉన్న వీరు జగన్ వస్తున్న సమయంలో ధర్నాలు చేస్తారేమో అన్న అనుమానాలతోనేపోలీసులు ముందుగా వీరిని నిర్భందించారేమో అన్న అనుమానాలు పలు సందేహాలవ్యక్తంచేస్తున్నారు. న్యాయస్థానం తీర్పు ఉండగా ధర్నాలు నిరసనలు ఎందుకు చేస్తామనిఆతరహా ఆలోచనలు తమకు ఉండవని చట్టాన్ని న్యాయాన్ని గౌరవించే వ్యక్తులమని వీరంటున్నారు.

## అన్నదాన సేవలకోసం ఢెక్కన్ ఉచితంగా 3.6లక్షలు విలువచేసే వాహనం అందజేత

పాయకరావుపేటరూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం కేశవరం ప్రాంతంలో ఉన్న ఢెక్కన్ సంస్థ ఉచిత అన్నదాన సేవాకార్యక్రమంలో భాగంగా శ్రీసరస్వతీవిద్యాసేవాసమితికి ఉచితం గాఎల క్ట్రానిక్ వాహనం సంస్థ కెవిఎల్‌పి రాజు, జనరల్‌మేనేజర్ ఎఎన్‌వీరారెడ్డి, సూర్యనారాయణరాజు,తదితరులు అన్నదాత గొర్రెల శివరామకృష్ణకు అందచేసారు.ఢెక్కన్ సంస్థ సిఎస్‌ఆర్ సేవాకార్యక్రమంలో భాగంగా అన్నదానానానికి నిరంతరంసేవలు అందిస్తున్న సంగతి తెలిసిందే. పాయకరావుపేట తుని పరిసరప్రాంతాలకుచెందిన నిరుపేద నిర్భాగ్యులంతా ఢెక్కన్ భారీగా అందచేసే నిత్యావసర సరుకులుశ్రీసరస్వతీవిద్యాసేవాసమితి ద్వారా సద్వినియోగం అవుతున్నాయి. ఈనేపధ్యంలో అన్నదానానికి అవసరమయ్యేందుకు 3.6లక్షల విలువగల ఎలక్ట్రానిక్ వాహనంసేవాసంస్థకు అందచేసిన ఢెక్కన్ నిరుపేదలకు బాసటగా నిలిచింది.

# అగ్నిప్రమాద బాధితులకు గెడ్డంబుజ్జి చేయూత

పాయకరావుపేటరూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం మంగవరంలో గతకొద్దిరోజులక్రితం మృతిచెందిన బోడపాటిశ్రీనుఇళ్లు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధంచెందింది. ఈవిషయ ం జనసైనికుల ద్వారాతెలుసుకున్న జనసేనపార్టీ సీనియర్ నాయకులు జిసిఆర్ పౌండేషన్ వ్యవస్థాపఅధ్యక్షులు గెడ్డంబుజ్జి బాదితకుటుంబానికి ధైర్యంనూరిపోసి ఓదార్చారు. శోకసంద్రంలోఉన్న మృతుదు కుటుంబానికి 5వేలరుపాయల నగదు, రెండునెలలకు సరిపడా గ్రాసంరెండుబియ్యం బస్తాలు అందచేసారు. అలాగే జనసేన నాయకులు కట్టాదొర ఆకుటుంబానికి3బియ్యంబస్తాలు అందచేసారు. ఈకార్యక్రమంలో జనసేన సైనికులు గెడ్డంచైతన్య, జగన్నదొర, పల్లిదుర్గారావు తదితరులు ఉన్నారు.

# చోడవరం పట్టణంలో రోడ్లు జలమయం



చోడవరం, ఆగస్టు 5, ప్రభాతవార్త

చోడవరం శివాలయం ఆర్చి వద్ద భీమునిపట్నం నర్సీపట్నం మెయిన్ రోడ్డు వద్ద భారీగా గుంతలు ఏర్పడ్డంతో వర్షపు నీటితో పూర్తిగా జలమయం అవ్వడం వలన వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. చాలా సార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఫలితం లేదు. మెయిన్‌రోడ్డు కాలువలు పూడుకుపోవడం వలన నీరు పోవుటకు మార్గం లేకపోవడంతో రోడ్లన్నీ జలమైపోతున్నాయి. ఆర్‌అండ్‌బీ అధికారులు పంచాయతీ అధికారులు ప్రజాప్రతినిధులు పట్టంచుకోవడం లేదని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదే మార్గంలో ఎమ్మెల్యేలు మంత్రులు చూస్తూ వెళ్తున్నారే తప్ప వారు కూడా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా లక్ష్మీనారాయణ

చోడవరం, ఆగస్టు 5, ప్రభాతవార్త



టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా గుడూరు లక్ష్మీనారాయణను నియమించారు. స్టేట్ పార్టీ ఆఫీస్ నుంచి నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా చోడవరం టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్‌రాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నన్ను నమ్మి పార్టీ నాకు బాధ్యతలు అప్పగించినందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎల్లప్పుడూ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో వుంటానని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల తాతయ్యబాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గునూరు మల్లునాయుడు, సీనియర్ నాయకుడు గునూరు పెదఅచ్చిబాబు, పెద్దబాబు అనకాపల్లి పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షుడు కొల్లి శ్రీనివాసరావు, చోడవరం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోతల ప్రకాశరావు, అల్లు గిరిధర్, గొర్లె కృష్ణవేణి, ఎంపీటీసీ రూపాదేవి చిన్న, పప్పు శ్రీనివాస్, పట్నాల సంతోష్ ముదుసు గోవింద, అనకాపల్లి పార్లమెంటరీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఎలక మల్లిబాబు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు దువరపల్లి వెంకట అప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ నాగగంగాధర్ తదితరులు పాల్గొనా న్నరు.

# కిటకిటలాడిన శ్రీకనకదుర్గమ్మ ఆలయం

కశింకోట ఆగస్టు 5, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోట, పిసినికాడ ఏరియా శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో వరలక్ష్మిదేవి వ్రతం పండగ మహోత్సవం సంధర్భంగా శుక్రవారం ఘనం గా పూజలు నిర్వహించారు. అధిక సం ఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు భారులు దీరారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు భక్తుల సౌకర్యార్ధం ఏర్పాట్లు చేసారు.

# భక్తి శ్రద్దలతో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు

గాజువాక, ఆగస్టు5, ప్రభాతవార్త.



పారిశ్రామిక ప్రాంతంలో శ్రావ ణ శుక్రవారం సందర్భంగా వర లక్ష్మీ వ్రతాలు భక్తి శ్రద్దలతో మహిళలు నిర్వహించుకున్నారు. వేకువ జామునే లేచి ఇంటికి మంగళతోరణాలతో అలంకరించి అమ్మవారి రూపాలను ఏర్పాటు చేసుకొని నూతన వస్త్రాలు ధరించి ఎంతో భక్తి శ్రద్దలతో వ్రతమా చరించారు. తొమ్మిద రకాల పండ్లు, తొమ్మిద రకాల పిండి వంటకాలు, తొమ్మిద రకాల పూలతో అమ్మవారిని పూజించారు. అనంతరం తీర్ద ప్రసాదాలను



స్వీకరించారు. సాయింత్రం సంధ్యా దీపాన్ని వెలిగించి ముత్త యిదవులకు తాంబూలాలుతో వాయినాలు ఇచ్చి ఆశీర్వాదాలు తీసుకున్నారు. శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం వ్రతమాచరించడం ఆచారంగా వస్తుందని అందుకే పెద్ద ఎత్తున మహిళలు ఈరోజున వ్రతమా చరిస్తారని అన్నారు.

# కంటిమహంతి ఆకస్మిక మృతి

గాజువాక, ఆగస్టు5, ప్రభాతవార్త.



అండాలమ్మ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కంటిమహంతి రమణ మూర్తి(59) శుక్రవారం ఆకస్మాత్తుగా మృతి చెందారు. విద్యా రంగంలో ఎన్నో సేవలు అందించిన రమణమూర్తి మృతి తీరని లోటని పారిశ్రామిక ప్రాంత వాసులు తెలిపారు. టీఎస్‌ఆర్, టీబీకె కళాశాల, పైడా కళాశాల ప్రిన్సిపాల్‌గా రమణమూర్తి సేవలందించారు. తోకాడ తుంగ్లాం ప్రాంత మున్సిబ్‌గా పనిచేశారు. రమణమూర్తి అంత్యక్రియలు శనివారం ఉదయం 9గంటలకు తోకాడలో జరుగుతాయని ఆయన సన్నిహితులు తెలిపారు.

## రాజకీయ నాయకుల కనుసన్నలో టీపీఓ అక్రమ నిర్మాణాలకు సహకారం

గాజువాక, ఆగస్టు5, ప్రభాతవార్త.

జీవీఎంసీ 87వ వార్డుబొట్టవానిపాలెంలో జరుగుతున్న అక్రమ నిర్మాణంకి టీపీఓ సహకారం ఉంది అని స్దానిక ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ అధికారి అయి రాజకీయ నాయకుల కనుసన్నలో పనిచేస్తున్నారని అందుకే 87వ వార్డులో అక్రమ నిర్మాణాలు అధికంగా జరుగుతున్నాయని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల శెట్టిబలిజ వీధిలో కూడా అక్రమ నిర్మాణంకి ప్రోత్సహించి ప్రస్తుతం బొట్టవానిపాలెంలో జరుగుతున్న నిర్మాణంకి కూడా సహకరిస్తున్నారు. ఏసీబీ స్దాయి అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. ఫిర్యాదుదారులు ఫోన్ చేసిన స్పందించటం లేదు అని ప్రభుత్వ అధికారిగా వ్యవహరించకుండా బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారు అని పలువురు వాపోతున్నారు. ఇకనైనా కమిషనర్ దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ఇటీవలే చీఫ్ సిటీ ప్లానర్ కూడా సమావేశం ఏర్పాటు చేసి అక్రమ నిర్మాణాలు తొలగించాలని అదేసించిన అక్రమ నిర్మాణాలుకి ప్రోత్సహించటం, రాజకీయ నాయకులు చెప్పినట్లు చేయటం పట్ల సదరు అధికారి పై చర్యలు తీసుకోవాలని స్దానికులు కోరుతున్నారు.

# జీవీఎంసీ చెత్త పన్నును భేషరతుగా రద్దు చేయాలి



గాజువాక, ఆగస్టు5, ప్రభాతవార్త.

జీవీఎంసీ పరిధిలో నివసిస్తున్న ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి భేషరుతుగా చెత్త పన్ను రద్దు చేయాలని గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం గాజువాక పార్టీ కార్యాలయంలో 73వ వార్డు ప్రధాన కార్యదర్శి గాజువాక తెలుగు యువత అధ్యక్షులు బలగబాలునాయుడు అధ్యక్షతన 73వ వార్డు టీడీపీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ప్రసాదుల శ్రీనివాస్ విచ్చేసి మాట్లాడుతూ జీవీఎంసీ అధికారులు రాబోవు కౌన్సిల్‌లో తెల్ల కార్డుదారులకు 150 నుంచి 80రుపాయలకు చెత్త పన్ను తగ్గించే ప్రతిపాదన తీసుకురావడం విచారకమమని అన్నారు. గడపగడపకు విచ్చేస్తున్న వైసీపీ శాసన సభ్యుల్ని వైసీపీ కార్పొరేటర్‌ని చెత్త పన్నులు పై ప్రజలు నిలదీయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి, గాజువాక వాణిజ్య విభాగం అధ్యక్షులు శ్రీనివాస్, ముద్దాన లక్ష్మీనారాయణ, వియ్యపు నరేష్, పంపాన శ్రీను, వంకల సన్యాసిరావు, కర్రి కృష్ణ తెలుగు మహిళలు ముత్యాలమ్మదేవి, రాణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయండి

### స్పందనకు 107 ఫిర్యాదులు- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం

పాడేరు, ఆగస్టు 5 ప్రభాతవార్త



గిరిజన సమస్యల పరిష్కారానికి అధికారులు కృషిప్రత్యేకంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ, సబ్ కలెక్టర్ వి.అభిషేక్‌తో కలిసి వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి 107 ఫిర్యాదులు స్వీకరించారు. వినతిపత్రాలను స్పందనలోనే అధికారులకు ఇచ్చి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన సమస్యలకు అధికారులు జవాబుదారీగా ఉండాలన్నారు. హుకుంపేట మండలం మట్టుజోరు సర్పంచ్ సీదరి సాంబ మట్టుజోరు పంచాయితీ పరిధిలోని నక్కలపుట్టు గ్రామంలో 200 మీటర్ల సీసీ రోడ్డు, డబ్బుబంద 350 మీటర్లు, పెట్టుగోడలు 200 మీటర్లు, రంగవల్లి 300 మీటర్లు, మట్టుజోరు 250 మీటర్లు, కుంతుర్ల గ్రామానికి 300 సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు. ముంచంగిపుట్టు మండలం శరభపుట్టు గ్రామానికి చెందిన కొల్లో పూర్ణిమ కాలేజ్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో ప్రవేశం కల్పించాలని వినతి పత్రం సమర్పించారు. అనంతగిరి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన శెట్టి నారాయణమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. పాడేరు మండలానికి లోచలిపుట్టుకు చెందిన కె.పండు చెందిన తనకు రెండు విడతల అమ్మ ఒడి జమ చేశారని మూడవ విడత అమ్మఒడి పడలేదని ఫిర్యాదు చేశారు. ఆదివాసి మహాసభ అధ్యక్షులు కొర్రా అప్పారావు ఏజెన్సీలో పిడుగుపాటుకు పశువులు, మేకలు, గొర్రెలు, మృతి చెందిన గిరిజనులు ఆర్థికంగా నష్టపోతున్నారని మూగజీవాలకు బీమా సౌకర్యం కల్పించాలని వినతి పత్రం సమర్పించారు. జి.మాడుగుల మండలం సొలభం పంచాయితీ ఎగ రచ్చపల్లి గ్రామస్తులు కె.చిన్నారావు, సిహెచ్ దానియేలు తదితరులు సీసీ రోడ్లు మంజూరు చేయాలని కోరారు. అరకువ్యాలి మండలం బస్కీ గ్రామం రోడ్డు పూర్తిగా పాడైపోయిందని నందిగూడ జంక్షన్ నుంచి బస్కీ గ్రామం వరకు రోడ్డు మంజూరు చేయాలని సర్పంచ్ పాడి రమేష్, ఎంపీటీసీ కె.రమణ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.దయానిధి, ఐటిడిఏ ఏపీఓలు విఎస్.ప్రభాకర్, ఎం.వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ డిడి ఐ.కొండలరావు, డిఇఒ డా.పి.రమేష్, గిరిజన సంక్షేమశాఖ ఇఇలు డివిఆర్ ఎం.రాజు, కె.వేణుగోపాల్, పంచాయితీరాజ్ ఇఇ కె.లావణ్య కుమార్, పిఐయు ఇఇ శ్రీనివాసరావు పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి ముఖ్యమంత్రి

7వ పేజీ తరువాయి

కలెక్టివిటీ రోడ్డు త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్ అండ్ బి గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని డిపిఒను గిరిజనులకు ఆస్తుల పంపిణీ ఏర్పాట్లు చూడాలని, డిఆర్డీఏ పీడీని ఆదేశించారు. ఒక అంబులెన్స్, డాక్టర్, ఇతర సిబ్బంది, బ్లడ్ సిద్ధం చేసుకోవాలని, డి ఎంహెచ్ఒను ఆదేశించారు. పండుగ వాతావరణంలో ఆదివాసి దినోత్సవం నిర్వహించేందుకు వీలుగా, గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఛాయా చిత్రం ప్రదర్శన, సంగీత, నృత్య కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సభ ప్రాంగణం వద్ద వివిధ శాఖ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రస్ఫుటించే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రోటోకాల్, ఆహ్వాన పత్రిక ముద్రణ డిఆర్ఓ చూడాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, మూడు జనరేటర్లను కూడా సిద్ధం చేయాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. స్థానిక పాడేరు శాసనసభ్యులు కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పండుగ వాతావరణంలో అందర్ని ఆకట్టుకునే విధంగా నిర్వహించాలని, గిరిజన ప్రముఖులను చిరు సత్కారం చేయాలని గిరిజన నృత్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ 9న ఉదయం 11 గం.కు ముఖ్యమంత్రి విచ్చేసి అవకాశం ఉందని, మధ్యాహ్నం 2 గం.ల వరకు కార్యక్రమలో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లు పకడ్బందిగా నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే యాంకరింగ్ వ్యక్తులను గుర్తించామని, తుడుము డప్పు వాయిద్యాలతో కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ బందోబస్తు ఏర్పాట్లు పక్కాగా నిర్వహిస్తామని, అవసరమైతే ట్రాఫిక్ మళ్లింపు చర్యలు తీసుకుంటామని బారికేడింగ్ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ వి.అభిషేక్, డిఆర్ఓ బి.దయానిధి, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఐటిడిఏ అధికారులు పాల్గొన్నారు.

# సమన్వయకర్త పోస్టు భర్తీకి చర్యలు

పాడేరు, ఆగస్టు 5 ప్రభాతవార్త

గ్రామ వార్డు సచివాలయం పరిధిలో సామాజిక, ప్రవర్తన మార్పు కమ్యూనికేషన్ విభాగంలో జిల్లా సమన్వయ కర్త పోస్టు భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. అందులో భాగంగా జిల్లా సమన్వయ కర్త అర్హత ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 13వ తేదీ సాయంత్రం 5 గంలోగా కలక్టరేట్‌లో ఉన్న ముఖ్య ప్రణాళికాధికారి కార్యాలయంలో స్వయంగా గాని, రిజిస్టర్ పోస్ట్ ద్వారా గాని దరఖాస్తులు సమర్పించవచ్చని వివరాలకు హెచ్‌టిటిపిఎస్:// అల్లూరిసీతారామరాజు.ఏపీ.జిఓవి.ఇన్‌లో చూడవచ్చని తెలిపారు.

# నేటి నుంచి గురుకుల కళాశాల ఇంటర్ ప్రవేశాలు

### ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ ఆదేశాలు

పాడేరు, ఆగస్టు 5 ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఏ పరిధిలోని గురుకులం కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల ప్రక్రియ ప్రారంభించాలని ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ సంబంధిత అధికారులకు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 6నుంచి గిరిజన విద్యార్థులను గురుకుల కళాశాలలో చేర్చుకోవాలని సూచించారు. ప్రవేశాల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మెరిట్ ఆధారంగా విద్యార్థినీ విద్యార్థులను కళాశాల ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సంబంధిత కళాశాల నోటీసు బోర్డులో ఉన్న ఎంపిక చేసి జాబితాను పరిశీలించి కళాశాలల్లో చేరాలన్నారు. ఐటిడిఏ పరిధిలోని 5 బాలుర కళాశాలలు, 3 బాలికల కళాశాలల్లో 1200 సాధారణ కోర్సులు, 120 ఒకేషనల్ సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిలో ఎంపీసీ 320 సీట్లు, బైసీపీ 320, సిఇసి 240, హెచ్ఇసి 240, ఎంఇసి 80, ఒకేషన్ కోర్సులు ఎ అండ్ టి 60, సిజిఏ 60 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.

# బంగారు చీరలో కన్యకాపరమేశ్వరి దర్శనం

7వ పేజీ తరువాయి

ఆస్థాన పురోహితులు ఆర్‌బిబి కుమార్ శర్మ నేతృత్వంలో సుమారు 250మంది మహిళలు చేత సామూహిక శ్రీచక్రసహిత కుంకుమ పూజలు నిర్వహించారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు సామూహిక కుంకుమ పూజలు చేసిన మహిళలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రావణమాస ఉత్సవ కమిటీ చైర్మన్ పాలూరి వరప్రసాద్, దేవాలయ సంఘం కార్యదర్శి కోశాధికారి గ్రంధి రామకృష్ణారావు, సుగ్గు శివకుమార్, కన్యకాపరమేశ్వరి దేవస్థానం సంఘం మహిళా విభాగం సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇళ్ళు నిర్మాణాలు వేగవంతం చేయాలి

7వ పేజీ తరువాయి

ఇళ్ళనిర్మాణ సమయంలో ఇసుక, సిమెంట్, స్టీల్, తదితర సామాగ్రి సరఫరాకు ఇబ్బందది లేకుండా చూసుకోఆలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట గౌడౌన్లు ఏర్పాట చేసుకుని సామాగ్రిని భద్రపరచుకోవాలన్నారు. జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం కింద జిల్లాలో మంజూరైన ఇళ్ళ పట్టాల వివరాలను అడిగితెల్సుకున్నారు. పూర్తయిన గృమాలు ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదచేయడం ద్వారా జిల్లా పురోగతిని తెలియచేస్తుందని పేర్కొన్నారు. జలజీవన్ మిషన్ అమలు గురించి సంబంధిత అధికారులను అడిగి తెల్సుకున్నారు. ఈ సమావేశంలో గృహనిర్మాణ శాఖ పిడి శ్రీనివాస్, జోనల్‌కమిషనర్లు,డిఇలు,ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

# తాగి నడిపారో బేడీలే..!

7వ పేజీ తరువాయి

నిలిపివేసిన సంగతి తెలిసిందే. కోవిడ్ కేసుల తగ్గు ముఖం పట్టడంతో తిరిగి యధావిధిగా ఈ మధ్య డ్రింక్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నారు. జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు దృష్టిలో పెట్టుకొని విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎడిసిపి షేక్ అరిపుల్లా పర్యవేక్షణలో భీమిలి తగరపువలస మొదలగు ముఖ్య కూడళ్ళలో డ్రంక్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 18 మంది వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు చిక్కారు ఈమేరకు డ్రంక్ డ్రైవర్లను గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 18 మంది వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు చిక్కారు. ఈమేరకు డ్రంక్ డ్రైవర్లను గురువారం భీమిలి 15వ అదనపు మెట్రో పాలిటిన్ మెజిస్ట్రేట్ వద్ద హాజరుపరిచారు. సెక్షన్ 185 ఎంవి యాక్ట్ ప్రకారం ఒక్కొక్కరికి మూడు రోజులు జైలుశిక్ష రూ. వెయ్యి జరిమానా విధించారు. జరిమానా చెల్లించని ఎడల మరో మూడు రోజులు అదనంగా జైలుశిక్ష అనుభవించవలసిందిగా తీర్పు వెల్లడించారు. నిందితులను శిక్ష అమలు నిమిత్తం సెంట్రల్ జైల్‌కి తరలించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పాల్గొన్న అధికారులు స్బిందిని సీపీ శ్రీకాంత్ అభినందించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పాల్గొన్న అధికారులు సిబ్బందిని సీపీ శ్రీకాంత్ అభినందించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏడిసిపి ఆరిప్ ఉల్లా మాట్లాడుతూ వాహదారుల, వాహనములు నడుపునపుడు మద్యం మత్తుకు దూరంగా ఉంటూ అప్రమత్తంగా ఉండాలని తద్వారా వాహనదారులు తమను కాపాడుకొంటూనే పాదచారుల భద్రత కాపాడాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ కోర్టే శిక్షల ద్వారా తమ భవిష్యత్తను శాశనం చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

### జైలుశిక్ష పడిన మందుబాబులు వీరే..

మద్యం సేవించి వాహనాలు నడిపి పోలీసులకు చిక్కి జైలు పాలైన భీమిలికి చెందిన గాడు సన్యాసిరావు, లింగాలవలసకు బోని రాము రాజుల తాళ్లవలసకు చెందిన మజ్జి రమణ, భీమిలికి చెందిన తోట రాజేస్ అక్కివరంకు చెందిన కంది ఫ్రైడ్రాజు బీమిలి చెందిన తోట రాజు తగరపువలసకు చెందిన బత్తిన వెంకటరావు, భీమిలికి చెందిన కట్టమూరు మహేష్ తగరపువలసకు చెందిన రొంగలి రవి, కంచరపాలెం చెందన తమ్మిన కోటేశ్వరరావు సంగివలస చెందిన బొద్దురాజుపులోవకు చెందిన మురళీమోహన్ గుంప గురునాయుడు మోదవలసకు చెందిన మజ్జి శంకరావు మధువాడకు చెందన కోయిలాడ ఈశ్వరావు భీమిలికి చెందిన భూషణ రమణ రీసు అప్పారావు, అప్పికొండ పోలారాజు విజయనగరంకు చెందిన కదరి శ్రీధర్‌లను శిక్ష అమలు నిమిత్తం సెంట్రల్ జైల్‌కి తరలించారు.

# నేడు ప్రత్యేక సినీ సంగీత విభావరి

జగదాంబ, ఆగస్టు 5, ప్రభాతవార్త

ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్, ఎస్పీబాలు సంగీత సేవా ట్రస్టు సంయుక్తఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీ సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో ప్రత్యేక సినీ సంగీత విభావరిని నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షురాలు మధుపాడ రమణి, వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎసిపి ఆర్ఎస్ హర్షిత చంద్ర, విశిష్టఅతిధిగా మాజీ ఎపి టెక్నాలజీస్ చైర్మన్ కొయ్య ప్రసాదరెడ్డి, గౌరవ అతిధులుగా జనాబ్ షేక్ అజాం ఆలీ, సంగీతకళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, ఆత్రేయ స్మారక కళాపీఠం ప్రధానకార్యదర్శి గంటిమురళీధర్, ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కొణతాల రాజు, ప్రత్యేక ఆహ్వానితులుగా మెలోడిక్రియేటర్స్ అధ్యక్షుడు సిహెచ్.వి.సత్యనారాయణ, శ్రీదేవి మహానటి సంగీత సంస్థ అధ్యక్షులు జెఎంఆర్ నెహ్రూ, ఎంటిఆర్ సినీ సాంగ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మారుపల్లి త్రినాథ్‌రావు, ఉత్తరాంధ్ర గాయకుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జామి శివ అప్పలరాజు తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంగీతప్రియులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## గిడిజాల పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం విశేష స్పందన

7వ పేజీ తరువాయి



ఒకటి ఏర్పాటు చేయాలని దోమలు బెడద అధికంగా ఉంది నివారణ చేపట్టాలని అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇపిపంచాలని కోరారు. పలు కారణాలు చేత జగనన్న కోలనీ ఇళ్ళు రాలేదు సరిచేసి రెండో దఫా ఇవ్వాలని అన్నారు. సిసి రోడ్లు వేయాలని కోరగా సమస్యలు విన్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు వెంటనే స్పందించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆ కార్యక్రమంలో మూడు మండలాల యంపిసిలు జెడ్పిటిసిలు, వైస్ యంపిపిలు, సర్పంచ్‌లు యంపిటిసిలు ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ లక్ష్మీపూజలు



**అల్లిపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గత 17 సంవత్సరాలుగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారికి శ్రీ లక్ష్మీ పూజలో 106 మంది ఉభయదాతలు స్వయంగా పాల్గొన్నారు. పోస్టల్ ద్వారా పూజలు 113 మంది భక్తుల పేరున నలుగురు పేరున పరోక్షపూజలు మొత్తం 223మంది ఉభయదాతలు పాల్గొన్నారు. వారికి ప్రసాదాలు పంపుట జరిగింది. శ్రావణ మాసం నెల రోజులు జూలై 29 నుంచి ఆగస్టు 28 వరకు జరిగే ఈ శ్రావణ లక్ష్మీ పూజకు అవసరమగు పూజా సామగ్రి అంతయు దేవస్థానం వారే సకూర్చేదరని దేవాలయం కార్యనిర్వహాణాధికారిణి కె.శిరీష ఒక ప్రకటనలో



తెలిపారు. ఈ పూజా రుసుము రూ.400/-గాను పూజ అనంతరం భక్తులకు ఉభయదాతలకు శేషవస్త్రంగా కండువా, జాకెట్టు ముక్క, రాగి స్టాండ్ యంత్రం, ప్రసాదం పావుకేజీ, పులిహోర పావుకేజీ, చక్కెరపొంగలి ఇవ్వబడునని తెలిపారు. ఈ మాసంలో శ్రీ అమ్మవారిని పూజించి దర్శించ తరించవలసినదిగా ఆమె కోరారు.

### శ్రీఅమ్మవారికి తులాభారం

జివివి ఆంజనేయులు వారి కుటుంబ సభ్యులు అందరూ శ్రీ అమ్మవారికి పసుపు కొమ్ములు తులాభారం వేయించుకుని దేవస్థానంకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహాణాధికారిణి కె.శిరీష, ధర్మకర్తల మండలి చైర్మన్ కె.సింహాచలం, ధర్మకర్తలు బొడిలపాటి సత్యరూపవాణి, ఏం.ధనలత, ఏం అశోక్‌కుమార్, బి.వెంకటరత్నం, బి.అనురాధ, ఎస్.సతీష్, వి.మారుతిప్రసాద్, ఎన్.గురమ్మ, ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, ఎస్ సురేధ్ ఎక్స్-ఆఫిసియో మెంబర్ కె శ్రీనివాస్‌శర్మ, ప్రత్యేక ఆహ్వానితులు ఏ వి రామకృష్ణరావు, జి ప్రకాష్, సహాయ కార్యనిర్వహాణాధికారి వి.రాంబాబు వేదపండితులు, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 14వ వార్డులో ఫ్రైడే-డ్రై డే కార్యక్రమం



**అల్లిపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఫ్రైడే - డ్రై డేలో భాగంగా శుక్రవారం జీవీఎంసీ 14వ వార్డులో చేపట్టిన కార్యక్రమంలో ఏడిసి-వర్మ, జోన్ 3 జెడ్‌సి, మిగతా జీవీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లతో కలిసి మారుతీనగర్ రాధాకృష్ణ లేవుట్‌లలో వున్న అపార్ట్‌మెంట్స్, స్లమ్ ఏరియాలలో పర్యటించారు. అనంతరం వారికి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వారందరితో పాటు వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్‌రాజ్, సిబ బ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అడుగు కూడా పడని వృద్ధుడికి కొత్త జీవితం

### ఎడమకాలి బొటనవేలుకు ఆగిన రక్తప్రసారం - గ్యాంగ్రిన్ ఏర్పడి కాలు కదపలేని పరిస్థితి -అత్యాధునిక ఎండోవాస్క్యులర్ పద్ధతిలో స్టెంట్ అమరిక -కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి వైద్యుల ప్రతిభ



**అల్లిపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త**

సుదీర్ఘకాలంగా ధూమ పానం, అప్పటికే ఒకసారి గుండెకు బైపాస్ సర్జరీ జరిగి ఉండటం, ఆస్తమా, తీవ్రమైన మధుమేహం, రక్త పోటుతో బాధపడుతున్న 70ఏళ్ల వృద్ధుడికి మరో సమస్యతో కాలు కదపలేని పరిస్థితి నుంచి విశాఖపట్నంలోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి వైద్యులు ఊరట కల్పించారు. ఆయనకు ఎడమకాలి బొటనవేలులో గ్యాంగ్రిన్ రావడంతో పాటు చాలాకాలం నుంచి కాలికి రక్తప్రసారం చాలా తగ్గిపోయింది. దీంతో కూర్చున్నా కూడా తీవ్రమైన నొప్పి రావడం గట్టిగా నాలుగు అడుగులు కూడా వేయలేకపోవడం లాంటి సమస్యలతో బాధపడుతున్నారు. విశాఖపట్నంలోని గాజువాక ప్రాంతానికి చెందిన ఆ వృద్ధుడు కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలోని వాస్క్యులర్, ఎండోవాస్క్యులర్ సర్జన్ డాక్టర్ ఎస్ఎస్ అమరేంద్రబాబును సంప్రదదించారు. ఆయనకు పూర్తిస్థాయిలో వైద్యపరీక్షలు చేయగా రెండు కాళ్లకూ పల్స్ అసలు అందడం లేదని తేలింది. బృహదమని రెండుగా చీలి ఎడమకాలికి రక్తాన్ని సరఫరా చేసే ఎడమ ఇలియాక్ ఆర్టరీ 10 సెంటీమీటర్ల మేర పూర్తిగా పూడుకుపోయినట్టు గమనించారు. సాధారణంగా ఇలాంటి సమస్యలను పొట్టకొసి బృహదమని నుండి ఎడమ కాలికి బైపాస్ ఆపరేషన్ ద్వారా రక్తప్రసరణ పునరుద్ధరించాలి కానీ రోగి అప్పటికే మధుమేహం రక్తపోటుతో బాధపడుతుండటం హృద్రోగి కూడా కావడంతో కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుందని ఎండోవాస్క్యులర్ పద్ధతిలో శాస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. విశాఖ ప్రాంతంలో ఇలాంటివి చేయడం చాలా అరుదు అన్నారు. దీనివలన పొట్ట మరియు కాలు కోయకుండా కట్లు లేకుండా కేవలం చిన్న రంధ్రం మాత్రమే చేసి పది సెంటీమీటర్ల మేర స్టెంట్ అమర్చార్. దాంతో దానిద్వారా కాలికి రక్తప్రసారం మొత్తం పునరుద్ధరించగలిగారు. దీంతో రోగికి కాలు సమస్య పూర్తిగా నయమై సొంతంగా నడవగలిగే పరిస్థితికి వచ్చారు. గ్యాంగ్రిన్ కారణంగా వేలు తొలగించాల్సి రావడంతో ఆ గాయం నయమయ్యేవరకు ఆసుప్రతిలో ఉండి వెళ్లారు అని తెలిపారు. సాధారణ శస్త్రచికిత్సతో అయితే మత్తు ఇవ్వాలి అన్నారు. దానివల్ల అప్పటికే ఆస్తమా రోగి కావడంతో మరిన్ని సమస్యలు వచ్చేవి. దానికితోడు పెద్ద శాస్త్రచికిత్స అయితే ఆయన వయసు దృష్ట్యా కూడా కొన్ని సమస్యలుండేవి వాటన్నింటినీ నివారించడానికే ఎండోవాస్క్యులర్ పద్ధతిలో చికిత్స చేశామని అన్నారు. దీంతో రోగి పూర్తి స్థాయిలో కొలుకున్నారని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి చెందిన వాస్క్యులర్, ఎండోవాస్క్యులర్ సర్జన్ డాక్టర్ ఎస్ఎస్ అమరేంద్రబాబు వివరించారు.

## బెస్ట్ వెస్టన్ హోటల్‌లో అమ్మమ్మ రుచులు లంచ్ ఫుడ్ ఫెస్టివల్



**అల్లిపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త**

నేటి తరానికి పూర్వకాలపు ఆరోగ్యవంతమైన రుచికరమైన వంటకాలు పరిచయం చేయాలన్న సంకల్పంతో బెస్ట్ వెస్టన్ హోటల్‌లో శుక్రవారం అమ్మమ్మ రుచులు పేరుతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని హోటల్ చైర్మన్ డాక్టర్ కె.కుమార్‌రాజు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్ రోడ్‌లో గల బెస్ట వెస్టన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశం ఆయన పాల్గొని మాట్లాడుతూ తమ హోటల్ రెండో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు పది రోజుల పండుగగా ఈ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామన్నారు. హోటల్ జనరల్ మేనేజర్ రావివెంకట్ మాట్లాడుతూ రెగ్యులర్‌లో ప్రతిరోజూ రాత్రి 7.30 నుంచి 10.30 వరకు డిన్నర్ అందుబాటులో ఉంటుందన్నారు. భోజన ప్రియులు తమ హోటల్‌కు విచ్చేసి ఫుడ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ చెఫ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వసనీయత కల్గిన నూతన తరం అమియో న్యూమిక్సర్

**జగదాంబ, ఆగస్టు 5, ప్రభాతవార్త**

నాణ్యత, దీర్ఘకాల మన్నిక, వినూత్నలకు ప్రాధాన్యమిచ్చే బ్రాండ్‌గా విశ్వసనీయ వారసత్వాన్ని కలిగిన భారత దేశ అగ్రగామి కన్స్యూమర్ ఎలక్ట్రికల్ కంపెనీల్లో ఒకటైన క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (సిజిసిఇఎల్) తన సరికొత్త అమియో న్యూ మిక్సర్ గ్రైండర్స్‌ను ప్రవేశపెట్టడం ద్వారా ఆధునిక భారతీయ కిచెన్‌ను తిరిగి ఆవిష్కరిస్తోంది. బ్రాండ్‌మిక్సర్‌గ్రైండర్స్ వినూత్న పోర్ట్‌ఫోలియోలో భాగమైన ఈ నూతన ఉత్పాదన వినియోగదారులు కోరుకునే ఫైనర్ గ్రైండిఇంగ్‌కు వీలు కల్పిస్తుంది.

## అవంతి కళాశాలలో జాబ్ మేళాకు అనూహ్య స్పందన



**అల్లిపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ నైపుణ్యా భివృద్ధి సంస్థ, అవంతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించింది. స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాల, తగరపువలస లో జరిగిన జాబ్ మేళాలో 22 కంపెనీలు



పాల్గొన్నాయి. ఈ జాబ్ మేళాకు 1068 నిరుద్యోగ యువత హాజరు అవ్వగా మౌలిక పరీక్షలకు 282 ఎంపిక అవగా, చివరిగా 151 మంది ఎంపిక అయినట్లు అవంతి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వి.గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టువంటి కళాశాల చైర్మన్ ఎం.శ్రీనివాసరావు ఎంపికైన వారికి ఎంపిక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ ప్రియాంక, కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ ఐ.శ్రావణ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి కె.సాయికృష్ణ, చైతన్య, ప్రిన్సిపాల్ ఎస్ఎన్‌వి గణేష్, డైరెక్టర్ ఏ.చంద్రశేఖర్ ప్లేస్‌మెంట్ అధికారి టి.శ్రీనివాసరావు, వివిధ విభాగాల అధిపతులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో టీడీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహణ

### తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బైరెడ్డి పోతన్నరెడ్డి



**అల్లిపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి పరిశీల కులుగా తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, జోన్-1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్న రెడ్డి హాజరయ్యారు. వార్డు అధ్యక్షుడిగా ముగడ రాజారావు, ఏ నాయుడు, ఆదినారాయణ, సూర్యనారాయణ, అసిరి నాయుడు, వార్డు కమిటీలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పోతన్నరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయడానికి మన అందరం కలిసి పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి రాగతి అచ్చుతరావు, మోదీ అప్పారావు, ఎం.కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'ఫ్రైడే - డ్రైడే' నిర్వహణపై నిర్లక్ష్యం వద్దు

### జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ



**విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త**

జీవీఎంసీ పరిధిలో 'ఫ్రైడే - డ్రైడే' నిర్వహణపై నిర్లక్ష్యం వహించవద్దని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ స్పష్టంచేశారు. శుక్రవారం ఉదయం జోన్-5, 51వ వార్డు పరిధి మాధవధార, కళింగనగర్ తదితర ప్రాంతాల్లో 'ఫ్రైడే- డ్రైడే'పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ కలిసి కమిషనర్ లక్ష్మీశ వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ నేరుగా సమీప ఇంటి ఆవరణంలో నీళ్ళ కుండీలను పరిశీలించారు. కొన్ని ఇళ్లల్లో ఉన్న నీళ్ళ కుండీల్లో దోమల 'లార్వా'ను గుర్తించి ఆసహనం వ్యక్తంచేశారు. మరికొన్ని ప్రాంతాల్లో డెబ్రీస్‌ను గుర్తించిన కమిషనర్ త్వరితగతిన తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ లక్ష్మీశ మాట్లాడుతూ, ప్రస్తుతం దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రతి ఒక్కరు వారానికి ఒక్కరోజు 'డ్రైడే' పాటించాలనే లక్ష్యంతో విస్తృతంగా కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు ఆయన వివరించారు. సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లను సమన్వయ పరుస్తూ వార్డు వారీగా ఆయా ప్రాంతాల్లో ప్రచారం చేపట్టామన్నారు. తమ పరిధిలో వున్న ప్రజలకు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది అవగాహన కల్పించాలనే ఆదేశించారు. పారిశుధ్య పనులపై అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముందుగా సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీలో కమిషనర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఎఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈ శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేప్ బాధితురాలికి న్యాయం పట్ల దళిత సేన హర్షం



**జగదాంబ, ఆగస్టు 5, ప్రభాతవార్త**

రేప్ జరిగి 27ఏళ్ళు గడిచిన తర్వాత రేప్ బాధితురాలికి న్యాయం జరగడం యాదృచ్ఛికమైనప్పటికి, కొడుకు చేసిన పోరాటం హర్షనీయమని దళితసేన వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు అన్నారు. కంచరపాలెంలో గల దళితసేన కార్యాలయంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాల పట్ల శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ యుపిలో 1994లో ఇద్దరి చేతిలో అత్యాచారానికి గురైన ఆమెకు 27ఏళ్ళ తర్వాత కుమారుడి న్యాయపోరాటంతో బాధితురాలికి న్యాయం జరగడం విశేషం అన్నారు. ఆలస్యం కావచ్చుగాని నిజాయితీగా పోరాడితే ఖచ్చితంగా న్యాయం జరుగుతుందనడానికి ఈ ఘటన ఉదాహరణ అన్నారు. 12ఏళ్ళ బాలికపై అదే ప్రాంతానికి చెందిన మహమ్మద్‌రజీ, మహమ్మద్ నఖీహాసన్, అనే సోదరులు కలిసి ఆమెపై ఘోరానికి ఒడిగట్టారని వెల్లడించారు. అనంతరం ఆమె గర్భం ధరించడంతో అబార్షన్ చేయించుకోవాలని లేదంటే చంపేస్తామని వారు బెదిరించారు. ప్రస్తుతం ఆమె కుమారుడు 27ఏళ్ళ తన తల్లిగాధను తెల్సుకున్న ఆ యువకుడు గత ఏడాది మార్చి 4న పోలీస్‌కేసు పెట్టించి డిఎన్ఎ ద్వారా నిందితులను అరెస్టు చేయించి పోరాటం అభినందనీయమన్నారు. ఇటువంటి సంఘటనలను ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిటి ప్రెసిడెంట్ తాటిపూడి సీతారం, సిటీ కన్వీనర్ గొల్లమాల మీనా, ధనాల అప్పారావు, పట్నాల ఝాన్సీరాణి, డి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ధరలను అదుపు చేయకుండా చోద్యం చూస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



**జగదాంబ, ఆగస్టు 5, ప్రభాతవార్త**

నిత్యావసర సరుకులు కూరగాయలు, పప్పు దినుసులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నా, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని కాంగ్రెస్‌పార్టీ నాయకుడు సోడదాసిసుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం జివిఎంసి మహాత్మాగాంధీ విగ్రహం సమీపంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాల ప్యాకెట్ మీద మజ్జిగ ప్యాకెట్లమీద చివరికి చనిపోయినమృతదేహం మీద కప్పే తెల్లని గుడ్డపై కూడా జిఎస్టీ వసూలు చేస్తుంటే ఇది రాక్షస పాలన దుర్మార్గమైన పాలన ప్రజలు అని ప్రజలు భయపడుతున్నారు. చిన్నకారు మధ్యతరగతి వ్యాపారస్తులపై కూడా జిఎస్టీ భారాన్ని మోపి కేంద్రప్రభుత్వం వాళ్ళ బ్రతుకును బజారుకీడ్చి పరిస్థితి ఇవాల దేశసంపద కొందరి చేతుల్లో ఉంటే కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తుంది. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలుపోటీపడి అప్పులుకోసం పరిగెట్టడం చూస్తుంటే ఒలింపిక్స్‌లో పాల్గొన్న క్రీడాకారులు కూడా సిగ్గుతో తలవంచుకునే పరిస్థితి మేమిద్దరం, మాకిద్దరు అంబానీ ఆదానివారి కోసమే ఈ దేశపాలన అన్నట్టుగా కేంద్ర వైఖరి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరిలో వెంకటేష్, ఎస్సీ సెల్ నాగపనిభాస్కరరావు, పశ్చిమ నియోజకవర్గం అంగవర్మ మహిళా నాయకురాలు జుబేదాబేగం పరదేశి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రొంగలి





**అల్లిపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త**

పాయకరావుపేట రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం విచ్చేసిన సందర్భంగా వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం ఆయనను కలిశారు. హెలిప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన సీఎం జగన్మోహన్‌రెడ్డితో రాజకీయ పరిస్థితుల గురించి వివరించారు.

## మర్యాదపూర్వకంగా జీవీఎంసీ కమిషనర్‌ను కలిసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్



**విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త**

జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ లక్ష్మీశను శుక్రవారం రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కుంభా రవిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. జీవీఎంసీ కమిషనర్ ఛాంబర్‌లో ఆయన్ని కలిసిన రవిబాబు నగరంలో జరుగున్న పనులు, ఉద్యోగుల పదోన్నతిలోని రిజర్వేషన్ తదితర అంశాలపై చర్చించారు. నగరంలో నిషేధిత ప్లాస్టిక్ వినియోగంపై స్పందన బాగుందని, అందుకు కమిషనర్ కృషి అభినందనీయమైందన్నారు. భావితరాలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు కమిషనర్ మంచి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. విశాఖ ప్రజలు నిషేధిత ప్లాస్టిక్ విడనాడి గుడ్డ సంచులను ఉపయోగిస్తున్నారని, ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని కమిషనర్ లక్ష్మీశ, ఛైర్మన్ రవిబాబుకు వివరించారు.

## 72వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

### గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



**గాజువాక, ఆగస్టు 5, ప్రభాతవార్త**

గాజువాక నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా సాగుతుందని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తెలిపారు. జీవీఎంసీ 72వ వార్డు పరిధిలో ప్రతీ ఇంటికీ వెళ్ళి ప్రజలకు ఈ మూడేళ్లపాలనలో ఎంత లబ్ధి చేకూర్చామో వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక నియోజకవర్గం ఇంచార్జి తిప్పల





దేవన్‌రెడ్డి పాల్గొని గడప గడపకు వెళ్ళి స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా ఎమ్మెల్యే నాగిరెడ్డి అధికారులకు ఆదేశాలను జారీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ వాసు, సచివాలయ సిబ్బంది, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రేమసమాజం కుష్టుశరణాలయ 68వ వార్షికోత్సవ వేడుకలు



**జగదాంబ, ఆగస్టు 5, ప్రభాతవార్త**

డాబాగార్డెన్స్‌లో గల ప్రేమసమాజం కొత్త సమావేశ మందిరంలో సంస్థ అధ్యక్షుడు పైడా కృష్ణప్రసాద్ అధ్యక్షతన కుష్టుశరణాలయం 68వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం పైడా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 1955వ సంవత్సరం నుంచి కుష్టువ్యాధితో బాధపడుతున్న అనేకమంది రోగులను అక్కున చేర్చుకుని వారికి ఆశ్రయంకల్పిస్తూ, సపర్యలుచేస్తూ, ఎప్పటికప్పుడు వారి యోగ క్షేమాలను తలుసుకుంటూ సమాజం వారు వారికి మనోధైర్యం కల్పించారు. 1956లో లేటచెవిడిరాణి ప్రేమసమాజం చేస్తున్న సేవలకు ఆకర్షితురాలై ఎవిఎన్‌కాలేజీ దరి గల స్థలంను ఉచితంగా ఇచ్చారన్నారు. 250 మంది రోగులతో ప్రారంభించబడిన ఈ సంస్థ వైద్యసేవలు పొందిన ఈ సంస్థ కుష్టునివారణ జరిగి బయటికి వెళ్ళిపోగా, నేడు 13 మంది కుష్టురోగులు మాత్రమే ఉన్నారని చ్పెడానికి మేము ఎంతో గర్విస్తున్నామన్నారు. శరణాలయంలో ఉన్న ప్రతి ఒక్కరికి నూతన వస్త్రాలను అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కోన జగదీశ్వరరావు, ఉపాధ్యక్షులు బుద్ధశివాజీ, కోశాధికారి ఎం.హనుమంతరావు, సంయుక్త కార్యదర్శి శ్రీ.ఎ.నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఎస్.సత్యనారాయణ, ఎస్.నాగేశ్వరరావు, ఆశ్రమవాసులు, బాలబాలికలు తదితరులు హాజరయ్యారు.

## సీతంరాజు సుధాకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన పిఎస్ఆర్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్



**జగదాంబ, ఆగస్టు 5, ప్రభాతవార్త**

సీతంరాజు సుధాకర్ ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంను పురస్కరించుకుని పియస్ఆర్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు, సభ్యులు సీతంరాజు సుధాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో విజయం కోసం తమవంతు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. అర్హతకల్గిన అసోసియేషన్ సభ్యులందరిని ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కోరడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 28న జరగబోయే స్టేట్‌కరాటే చాంపియన్‌షిప్ పోటీల వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.నరసింహారావు, చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ జి.శివరామకృష్ణ ఛీఫ్‌కోచ్, శ్యాంప్రసాద్, సంతోష్, ఫృద్విరాజ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మత్తులో కారును ఢీకొన్న యువకులు

### కేసు నమోదు చేసిన ఆరిలోవ పోలీసులు

**ఆరిలోవ, ఆగస్టు 5, ప్రభాతవార్త**

ఎండాడ రోడ్డులో ముగ్గురు యువకులు గంజాయి సేవించి కారు నడుపుతూ ఎదురుగా వస్తున్న మరో కారు ఢీకొన్న సంఘటన శుక్రవారం మద్యాహ్నం చోటుచేసుకుంది. ఆరిలోవ సీ.ఐ. ఇమ్మాన్యుయేల్‌రాజు తెలిపిన వివరాలు ప్రకారం ఎండాడ మసీదు సమీపంలో వెళ్తున్న కారును అదే రోడ్డులో మరోక కారు ఎదురుగా వచ్చి ఢీకొనడంతో రెండు కార్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. కారులో ఉన్న ముగ్గురు యువకులు గంజాయి సేవించినట్లు భావించిన పోలీసులు వారి జేబులు, కారును తనిఖీ చేయుగా వారి వద్ద గంజాయి పౌడర్ బయటపడింది. బాధితుడు అశ్విన్ ఇచ్చిన పిర్యాధి మేరకు టి.రిషిల్, నాగ సాయి, వి. వెంకటవినయ్ అనే ముగ్గురు యువకుల్ని పోలీసులు అదుపులో తీసుకున్నారు. గంజాయి పౌడర్ కలిగి ఉన్నారని నిర్ధారణకు ఎన్డిపిఎస్ యాక్ట్ 27 ఏ ప్రకారం అదేవిధంగా కారు ప్రమాదానికి సంబంధించి 279 సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు సీ.ఐ. తెలిపారు.


**CHANGE OF NAME**

★ I Maddirala Raja Gangadhara Tilak S/O Maddirala Sarabandhi R/O 17-25/3/5 Simhagiri Nagar Vizag Changing My Name From Maddirala Raja Gangadhara Tilak To Maddirala Raja Gangadhar Tilak S/O Maddirala Sarabandhi Henceforth Be Known As Maddirala Raja Gangadhar Tilak For All Purposes.

(Ro.No. 23389)

★ Krupalini W/O Maddirala Raja Gangadhar Tilak R/O 17-25/3/5 Simhagiri Nagar Vizag Changing My Name From Krupalini To Marshal Mercy Jnana Krupalini Vardhanapu W/O Maddirala Raja Gangadhar Tilak Henceforth Be Known As Marshal Mercy Jnana Krupalini Vardhanapu For All Purposes.

(Ro.No. 23390)

## పెండింగ్‌లో ఉన్న పరిహారం చెల్లించాలి : ఆర్డీవోకు వినతి

**నక్కపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త**



ఏపీఐఐసి భూ సేకరణలో భాగంగా మండలంలోని వేంపాడు, డిఎల్ పురం, అమలాపురం గ్రామాల్లో భూసేకరణ డి-ఫారం భూములకు సంబంధించి చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ శుక్రవారం ఆ రైతులు నర్సీపట్నం ఆర్డీవో భవానీ శంకర్‌ను కలిసి విన్నవించుకున్నారు. ఈ 55 మందికి సంబంధించిన డి-ఫారం భూముల పెండింగ్ పరిహారంపై గ్రామ స్థాయిలో ప్రత్యేక సమావేశం పెట్టి చెల్లించేందుకు తీర్మానం చేసి తహశీల్దార్ నుంచి జిల్లా కలెక్టర్‌కు పంపించడం జరిగిందని తక్షణమే బకాయిలను చెల్లించి రైతులను ఆదుకోవాలని ఆర్డీవోను కలిసిన డిఎల్ పురం మాజీ ఎంపిటీసీ గింజాల వెంకట రమణ, అమలాపురం ఉపసర్పంచ్ గంటా నర్సింగరావు, అల్లో సత్యనారాయణలు కోరారు. స్పందించిన ఆర్డీవో పరిశీలిస్తామని చెప్పారు.

## డప్పుకళాకారులకు పింఛన్ల పంపిణీ

**నక్కపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త**



మండలంలోని వేంపాడులో పని చేస్తున్న డప్పు కళాకారులకు వైఎస్సార్ పింఛన్లను శుక్రవారం సచివాలయంలో అందజేశారు. సర్పంచ్ ఏడిద నూకరత్నం ఆధ్వర్యంలో కార్యదర్శి శ్రీనివాసరావు పర్యవేక్షణలో పింఛన్లను వైకాపా నాయకులు అయినంపూడి సంతోష్‌రాజు చేతుల మీదుగా అందజేశారు. అన్ని రంగాలకు చెందిన వారికి పింఛన్లను అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని, వారికి కనిపించే దేవుడని సురేష్‌రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ నవ్య, సర్పంచ్ కుమారుడు ఏడిద సూర్యనారాయణలు ఉన్నారు.

## జెడ్పీటీసీ కాసులమ్మ ఎంపీపీలకు అభినందనలు

**నక్కపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త**



తుని-పాయకరావుపేట ప్రాంతంలో పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన నక్కపల్లి జెడ్పీటీసీ గోసల కాసులమ్మ ఎంపీపీ ఏనుగుపల్లి రత్నంలను ఆయన అభినందించారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో వీరిని ముఖ్యమంత్రికి పరిచయం చేయగా సంతోషం వ్యక్తం చేస్తూ కష్టపడండి మీకు అండగా ఉంటానంటూ వారిని శాలువాతో సత్కరించారు. ముఖ్యమంత్రిని కలిసి సమస్యలను వివరించేందుకు అవకాశం ఇచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని కాసులమ్మ, రత్నంలు అన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన వైకాపా నాయకులు





**ఎస్.రాయవరం, ఆగస్టు 5 ప్రభాతవార్త**



రాష్ట్ర పర్యటనలో భాగంగా కాకినాడ జిల్లా తుని ప్రాంతానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులను శాసనసభ్యులు గొల్లబాబూరావు పరిచయం చేశారు. అందులో రాష్ట్ర మత్స్యకార సొసైటీ ఉపాధ్యక్షులు మాతా గురునాధరావు, మార్కెట్ యార్డు చైర్మన్ భర్త మామిడి చంటి, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు గొర్ల బాబూరావు, సర్పంచుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మల్లె లోవరాజులను ముఖ్యమంత్రికి పరిచయం చేయగా సంతోషిస్తూ భుజం తట్టి అభి ఇనందించారు. కష్టపడి పనిచేయాలని సూచించారు.

## అయ్యన్నపై అనుచిత మాటలాడితే క్షమించేది లేదు : లాలం

**కోటవురట్ల (నర్సీపట్నం) ఆగస్టు 5 ప్రభాతవార్త**



రాజకీయాల్లో 45 ఏళ్ల చరిత్ర కలిగిన కుటుంబం చింతకాయల అయ్యన్న పాత్రుడు కుటుంబం అటువంటి అయ్యన్నపాత్రుడుపైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునే విధంగా ఒక బాధ్యత గల ఎంపీ చేసిన నగ్న వీడియోలు సిగ్గుగా ఉందని, అటువంటి ఎంపీ గోరింట మాధవ్‌ను సస్పెండ్ చేయాలని లాలం డిమాండ్ చేశారు. తను చేసిన తప్పును కప్పిపుచ్చుకొనేందుకు అయ్యన్న పాత్రుడుపైన తప్పుడుగా మాట్లాడటం సరైనది కాదని, అయ్యన్న పాత్రుడు అనే వ్యక్తికి రాజకీయాల్లో ఒక చరిత్ర ఉంది అటువంటి వ్యక్తినా నీవు విమర్శించేది అని ప్రశ్నించారు. గోరింట మాధవుపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు తిరగబడక తప్పదని లాలం హెచ్చరించారు.

## విజయవాడలో కాంగ్రెస్ నాయకులు అరెస్ట్

**నక్కపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త**



పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలను నిరసిస్తూ విజయవాడలో పీసీసీ అధ్యక్షులు సాకే శైలజానాథ్ చేపట్టిన నిరసన కార్యక్రమానికి హాజరయ్యిన పాయకరావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులను విజయవాడ టూ టౌన్‌లో అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన నియోజకవర్గపు నాయకులు మూర్తి ఏసు మాట్లాడుతూ స్వేచ్ఛాయుతంగా నిరసన కూడా తెలపకుండా రాష్ట్ర ప్రభుత్వం అణిచివేస్తుందన్నారు.

## నక్కపల్లిలో భారీ వర్షం... ఇళ్లలోకి చేరిన నీరు

**నక్కపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త**

మండలంలోని శుక్రవారం సాయంత్రం పెద్ద ఎత్తున భారీ వర్షం కురిసింది. ఊహించని విధంగా ఒక ప్రక్క ఎండ, మరో ప్రక్క వర్షం విచిత్రంగా కనిపించింది. ఈ భారీ వర్షానికి కొన్ని ప్రాంతాల్లో రోడ్లు, రహదారులు జలమయమయ్యాయి. మండలంలోని అన్ని చోట్ల వర్షం పడడంతో చెరువులో నీరు చేరడం, ఇప్పుడిప్పుడే ఖరీఫ్ మొదలు కావడంతో రైతులు కొంత ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా పట్టణంలోని వీవర్స్ కాలనీలో కొన్ని చోట్ల ఇండ్లలోకి నీరు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వీవర్స్ కాలనీతో పాటు, వేంపాడు, కొత్తపేట, నక్కపల్లిలోని పలుచోట్ల వర్షపు నీరు రోడ్లపైన చేరింది. వాహనదారులు పలు అవస్థలు పడ్డారు.





## ఘనంగా వరలక్ష్మీ వ్రతం



**మధురవాడ రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త**

పవిత్రమైన శ్రావణమాసం వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని కొమ్మాది అష్టలక్ష్మీ దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోయినది. శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పర్వదినం కావడంతో తెల్లవారు జాము 4 గం.లకు సుప్రభాత సేవలతో ప్రత్యేక పూజలు ప్రారంభించి 5 గం.లకు అష్టలక్ష్మీ హోమం నిర్వహించారు. 6 గం.లకి లక్ష్మి నారాయణులకు వజ్రకవచం ధారణ చేశారు. ఈ ధారణలో లక్ష్మీనారాయణుల దర్శనం చాలా అరుదుగా లభిస్తుందన్నారు. దీనితో భక్తులు విరివిగా పాల్గొని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కుంకుమ పూజలలో భక్తులు గోత్ర నామాలతో పూజలు చేయించుకున్నారు. ఈ పూజా కార్యక్రమాలలో ధర్మకర్తలు సత్యనారాయణమూర్తి, రమాదేవి దంపతులు పాల్గొని తొలి పూజ నిర్వహించడం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీదరస్వామి పూజలు నిర్వహింప జేశారు.

## దుర్గాలమ్మ ఆలయంలో శ్రావణ వరలక్ష్మీ వ్రతం పూజలు

**మధురవాడ రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త**



మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు మీద కొలువైవున్న శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శుభకృత్ నామ సంవత్సరం వర్ష ఋతువు శ్రావణ మాసం శుక్ల పక్షం తిథి అష్టమి వరలక్ష్మీ వ్రతంను పురస్కరించుకొని అమ్మవారికి నిత్యార్చనతో పూజలు ప్రారంభించి, ప్రత్యేక కుంకుమార్చన, పుష్పార్చన, మొదలగు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు, పట్నాల సుబ్బారావు శర్మ, పట్నాల హరి ప్రసాద్ శర్మ, పట్నాల రాంబాబు శర్మ, హరి చరణ్, హరి స్వామి, శంకర్ స్వామి తదితరులు ఈ పూజలు నిర్వహింపజేశారు. సాయంత్రం అమ్మవారికి సామూహిక కుంకు మార్చన కార్యక్రమం జరిపించడం జరిగింది. అనంతరం పంచామృత సుగంధ జలాభిషేకం జరిపించి ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. మధురవాడ చంద్రంపాలెం వాస్తవ్యులు పిల్లా వెంకటరమణ, అక్కమ్మ దంపతులు వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన పులిహోర ప్రసా దమును భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అమ్మవారి ఆల యానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి ప్రత్యేక పూజలలో పాల్గొని అమ్మవారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ధర్మకర్త పిల్లా కృష్ణంనాయుడు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు శ్రీ దుర్గాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు, ఉపాధ్య క్షులు పి.వి.జి.అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు, సభ్యులు పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, ఎస్.రాంబాబు, పిల్లా మోహన్ శివ కృష్ణ, కేశన కుర్తి అప్పారావు, డిసోంబాబు, బంక వాసు, పిల్లా సన్యాసిరావు, దుక్కి వరం, గ్రామ పెద్దలు పీస రామారావు, జగుపిల్లి నాని, ముఖ్య సభ్యులు పిల్లా అప్పన్న, జగుపిల్లి సురేష్, పిల్లా పాత్రుడు పాల్గొన్నారు.

## అరకు గ్రామాభివృద్ధిపై స్పందనలో సర్పంచ్ వినతిపత్రం



**డుంబ్రిగూడ, ఆగస్టు 5ప్రభాతవార్త**

డుంబ్రిగూడ మండలంలోని అరకు పంచాయతీ కేంద్ర గ్రామీణ అభివృద్ధి పై అరకు సర్పంచ్ జి.శారద శుక్రవారం పాడేరు జిల్లా కేంద్రంలో జరిగిన స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ, సబ్ కలెక్టర్‌ను అరు కు గ్రామాన్ని అభివృద్ధి చేయాలని పలు సమస్యలు పరిష్కరించాలని ఆమె అధికారులను కోరారు. ప్రధానంగా సంతలో కాలువల నిర్మాణం సిసి రోడ్లు ఏర్పాటు గ్రామ కంఠం భూములు అన్యాక్రాంతం అవకుండా చూడడం నిరుద్యోగులకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, శిధిలావస్థలో ఉన్న పంచాయతీ నూతన భవన నిర్మాణం, వెల్నెస్ సెంటర్ తదితర పనులు చేపట్టాలని సర్పంచ్ జి.శారద స్పందనలో అధికారులకు వినతిపత్రం అందజేసి పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మాస్టర్ ఇకె సంస్కృతి సదన్‌లో ఉచిత వైద్య శిబిరం

**మాధవధార, ఆగస్టు 5 ప్రభాతవార్త**

తాటి చెట్లపాలెంలో ది వరల్డ్ టీచర్ ట్రస్టు (జగద్గురుపీఠం) నిర్మించిన మాస్టర్ ఇకె సంస్కృతి సదన్ ప్రాంగణంలో ఈ నెల 7 ఆదివారం ఉదయం 9గం.ల నుండి 12గం. వరకు సెవెన్ హిల్స్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ ఆఫ్ సర్వీసెస్ చింతలపాటి సత్యదేవ్ తెలిపారు. సెవెన్ హిల్స్ హాస్పిటల్స్ ఫిజీషియన్ డా.సిహెచ్ వరప్రసాద్, ఇ.ఎన్.టి కన్సల్టెంట్ డా.డి. దిలీప్ కుమార్‌ల పర్యవేక్షణలో చెవి, ముక్కు, గొంతు, బిపి, హైటు, వెయిట్ అలాగే షుగర్ వంటి పలు రక్త పరీక్షలు నిర్వహించి తదుపరి వైద్యం కొరకు వైద్యులు సలహాలను సూచనలను ఇస్తారని ఆయన అన్నారు. ఈ సదావకాశాన్ని ఈ ప్రాంతవాసులు సద్వినియోగం చేసుకోవాల్సింది గా సత్యదేవ్ కోరారు. 1995 సం. నుండి ఈ ప్రాంగణంలో హోమియో వైద్యం, విద్య, వివిధ రంగాల ద్వారా జగద్గురుపీఠం సంఘ సేవలు అందిస్తుందని తెలిపారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన అవసరం

**మాధవధార, ఆగస్టు 5 ప్రభాతవార్త**



గర్భిణులు, బాలింత మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కలిగి ఉండాలని జీవీఎంసీ 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ పేర్కొన్నారు. ఈ మేరకు తల్లిపాల సంస్కృతిని రక్షించుకుందాం- అందరి బాధ్యతగా తీసుకుందాం అనే నినాదం తో జీవీఎంసీ 51వ వార్డు పరిధి గాంధీనగర్ అంగన్వాడీ కేంద్రంలో ఐ.సి.డి.ఎస్ అర్బన్-1 సీడీపీఓ రమణ కుమారి ఆధ్వర్యంలో సెక్టర్-2 అంగన్వాడీలు తల్లిపాల వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ చేతుల మీదుగా గర్భిణులు, బాలింత మహిళలకు పోషణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలకు తల్లిపాల విశిష్టతను తెలియజేస్తూ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఐ.సి.డి.ఎస్ అర్బన్-1 సీడీపీఓ రమణ కుమారి మాట్లాడుతూ అమ్మపాలు అమృతంతో సమానమని అన్నారు. బిడ్డ పుట్టగానే ముర్రుపాలు పట్టించాలని అన్నారు. ప్రతీ తల్లి పురిటి బిడ్డకు అందించే మొదటి పౌష్టికాహారం ముర్రు పాలేనని పేర్కొన్నారు. పాలతో పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, తల్లిపాల ప్రాము ఖ్యత గురించి తెలిపారు. అర్బన్-1 పరిధిలో గత వారం రోజుల నుండి తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని సెక్టర్-2 సూపర్ వైజర్ మంగమ్మ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ధరలకు కాంగ్రెస్ నిరసన : ఎపిసిసి అధికార ప్రతినిధి కిముడు దేవి

**పాడేరు, ఆగస్టు5, ప్రభాతవార్త**

ఇటీవల కేంద్ర ప్రభుత్వం విపరీతంగా పెంచిన పెట్రోల్ డీసెల్ వంటగ్యాస్, నిత్యావసర సరుకుల ధరలను పెంచిన జిఎస్టీలకు కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్ర నిరసన తెలుపుతున్నామని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి కిముడు దేవి శుక్రవారం ఏపీసీసీ అధ్యక్షులు సకే శైలజానాథ్ ఆధ్వర్యంలో విజయవాడలో జైల్ భరో కార్యక్రమంలో రాజ్‌భవన్ ముట్టడి ఇతర కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలసి తీవ్ర నిరసన తెలియజేశారు. జాతీయ స్థాయిలో అఖిలభారత కాంగ్రెస్ కమిటి, రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీగా ప్రజలతరపున నిలబడి బిజెపి ప్రభుత్వ నిరంకుశ అప్రజాస్వామిక విధానాలపైనా అక్రమంగా పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరల పైనా ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటం చేసి పెంచిన ధరలు తగ్గించేవరకు శాంతి యుతంగా ఉద్యమిస్తామని కిముడు దేవి తెలిపారు. అదేవిధంగా దేశంలోనూ రాష్ట్రంలోనూ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయినా ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని ఆమె విమర్శించారు. ప్రభుత్వాలు పెంచిన ధరలకు నిరసన కాంగ్రెస్ ముఖ్య నాయకులు గిడుగు రుద్రరాజు, జంగా గౌతమ్, కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, జనరల్ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక శ్రావణ శ్రీ వరలక్ష్మి వ్రతం

**పాడేరు, ఆగస్టు5, ప్రభాతవార్త**



శ్రావణమాసం శ్రావణ శుక్రవారం సందర్భంగా పాడేరు శ్రీ మోద కొండమ్మ ఆలయంలో సామూహిక శ్రీ వరలక్ష్మి వ్రతం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వ్రతానికి పాడేరు పట్టణంలో ఉన్న మహిళలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. వరలక్ష్మి వ్రత పూజను ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శాస్త్రి నిర్వహించారు.

## రైతులకు ఎరువుల పంపిణీ

**యలమంచిలి, ఆగస్టు 5 ప్రభాతవార్త**



యలమంచిలి మున్సిపాలిటీ తెరువుపల్లి గ్రామంలో శుక్రవారం రైతు భరోసా కేంద్రంలో ఎరువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాయకుడు, తుమ్మపాల పెద్ద శ్రీనువాసరావు చేతులు మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుమ్మపాల శ్రీనువాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న రైతులు అందరికీ నాణ్యమైన విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయాలని గ్రామంలో ఉన్న రైతులు అందరికీ అందుబాటులో ఉండాలని రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారు. రైతు లకు మరిఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని వైఎస్సార్ రైతు భరోసా డబ్బులు ఆర్థిక సహాయం కింద ఏడాదికి 13,500 రైతులకు సబ్సిడీకే ట్రాక్టర్లు అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మపాల గవర్య, బోజ విష్ణు ప్రసాద్, ఎవివి ప్రవీణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించకపోతే ఉద్యమం తప్పదు : సిఐటియు

**గొలుగొండ, ఆగస్టు 5 ప్రభాతవార్త**



గొలుగుండ మండలం పంచాయితీ పారిశుద్ధ్యం కార్మికుల పోరాటం 4వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా నిర్వహించిన వంటావార్పు కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ సుమారు 2 సం.లుగా పంచాయితీ పారిశుద్ధ్యం కార్మికులకు జీతాలు చెల్లిం చక పోవడం అన్యాయమని ప్రజల నుండి స్వచ్ఛభారత పన్ను వసూ లు చేస్తున్నా పారిశుద్ధ్య కార్మికు లకు వేతనాలు సంవత్సరాలు తరబడి ఇవ్వడం లేదన్నారు. నాలుగు రోజులుగా కార్మికులు ఆందోళన చెందుతుంటే స్థానిక ఎపిడిఓ, ఈఓఆర్‌డి పట్టించుకోకుండా బాధతారహితంగా ఉన్నారని నిత్యావసర వస్తువు ధరలు పెరుగుతున్నా వేతనాలు పెంచండంలేదని ఆవేదన చెందారు. ఇచ్చేవి సకాలంలో ఇవ్వ రని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బకాయిలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాపిరెడ్డి నారా యణమూర్తి, ఎపి పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యానియన్ (సిఐటీయు) వై.రాజు, దేవత, అర్జున్, లోవరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్ స్టీల్ ఇంటర్-క్లబ్ ఇన్విటేషన్ కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

**విశాఖపట్నం, ఆగస్టు 5 ప్రభాతవార్త**



ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా వైజాగ్ స్టీల్ ఇంటర్-క్లబ్ ఇన్విటేషన్ కబడ్డీ టోర్నమెంట్ 2022-23ని ఎఫ్‌.కె.లక్రా సీజీఎం (టిఎ లా అండ్ కాంట్రాక్ట్) శుక్రవారం సాయంత్రం ఇండోర్ స్టేడియంలో ప్రారంభించారు. ఈ పోటీల్లో ఆర్ఐఎన్ఎల్ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్, ఎస్ఎస్ఎస్ఎన్ఎస్ (గంగవరం), సీతానగరం, వైజాగ్ కోల్ట్స్, స్టీల్ సిటీ (ఉక్కునగరం), భీమిలి, ఎన్ఏటి (గంగవరం), వైవి పాలెం (గాజువాక), వైజాగ్ లయన్స్ (ఎంవిపి), డిఎస్‌వై (గంగవరం), బోల పాఠశాల (గాజువాక), మొల్లివాని పాలెం (గంట్యాడ) జట్లు పాల్గొంటున్నాయి. ఈ కార్యక్రమానికి జీఎం (క్రీడలు) ఎం.ఎస్.కుమార్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎఫ్.కె.లక్రా మాట్లాడుతూ ఆర్ఐఎన్ఎల్ ఎల్లప్పుడూ క్రీడలను ప్రోత్సహిస్తుందని, అలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఫ్లడ్ లైట్ల వెలుతురులో సింథటిక్ మ్యాట్‌లపై టోర్నమెంట్ ఆడుతు న్నారు. వైజాగ్ లయన్స్, వైవి పాలెం (గాజువాక) జట్ల మధ్య ప్రారంభ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో వైజాగ్ లయన్స్ 53-36 తో విజయం సాధించింది. ఈ కార్యక్రమానికి డా.కె.హెచ్.ప్రకాష్ సీజీఎం (మెడికల్), ఆర్.పి.శర్మ జిఎం (సీసీ) ఐ/ఈ, ఎం.ఎస్.కుమార్ జిఎం (స్పోర్ట్స్), వై.చంద్రశేఖర్ జిఎం (టిఏ), ఎస్.డబ్ల్యూ టెటె జిఎం (హాస్పిటాలిటీ), కె.రతన్‌బాబు డిజిఎం (ఎఫ్ఎండి) ఎ.కె.పాండే డీజీఎం (ఎఫ్ అండ్ ఏ), సి.టిర్కీ డిజిఎం (ఆగ్రో ఫారెస్ట్రీ), సైగల్ డీజీఎం (జనరల్ అడ్మిన్) హాజరయ్యారు.

## ఎంపి మాధవ్‌ను పార్టీ నుండి బహిష్కరించాలి: లాలం

**కోటవురట్ల (నర్సీపట్నం) ఆగస్టు 5, ప్రభాతవార్త**



మహిళలు అసహించుకునేలా, న్యూడ్‌గా మహిళతో వీడియో కాల్‌లో మాట్లాడిన ఎంపి మాధవ్‌ను పార్టీ నుండి బహిష్కరించాలని అనకాపల్లి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం జల్లూరులో టిడిపి కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా ఎంపి మాధవ్ న్యూడ్‌గా వీడియో కాల్‌లో మాట్లాడి అడ్డంగా దొరికిపోయి, టిడిపి నాయకులపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మహిళలపై ఏ మాత్రం గౌరవం వున్నా వెంటనే మాధవ్‌ను పార్టీని బహిష్కరించాలన్నారు. అర గంట, గంట మంత్రులు, న్యూడ్‌గా మహిళతో వీడియో కాల్‌లో మాట్లాడిన ఎంపి మాధవ్‌తో వైకాపా రాసలీలల పార్టీగా మారిందన్నారు. ఈసమావేశంలో సర్పంచ్‌లు లింగన్న నాయుడు, బి.వి.రమణ, పినపాత్రుని బాబ్జి, బాబులు తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు భూముల సర్వే పూర్తి చేయాలి : ఆర్డీవో

**నర్సీపట్నం, ఆగస్టు 5 ప్రభాతవార్త**





గృహ నిర్మాణాలు భూముల రిజిస్ట్రేషన్ సర్వే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ఆర్డీవో భవాని శంకర్ అధికారులకు సూచించారు శుక్రవారం కార్యాలయ సమావేశ మందిరంలో గృహ నిర్మాణాలు భూముల సర్వే మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి మండలానికి సంబంధించి గృహ నిర్మాణాలపై సమగ్ర సమాచారం అడిగి తెలుసుకున్నారు. అధికారుల నుంచి సరైనటువంటి సమాధానం రాకపోవడంపై ఆర్డీఓ అసహనం వ్యక్తం చేశారు. పొంతన లేని సమాధానాలు చెప్పవద్దని సరైనటువంటి కారణాలు తెలియజేయాలని అధికారులకు సూచించారు. పరిధిలో ఇప్పటివరకు పెండింగ్ ఉన్న సుమారు 15 వేల గృహం నిర్మాణాలపై స్పష్టమైనటువంటి నివేదిక ఇవ్వాలని అధికారులు ఆదేశించారు. ప్రభుత్వం ఈ రెండు విషయాలపై చాలా సీరియస్‌గా ఉందని అధికారులు సమన్వయంతో పనిచేసి జగనన్న గృహాలు భూములు రిజిస్ట్రేషన్ ప్రక్రియని త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పది మండలాలకు చెందిన తహశీల్దారులు ఎంపీడీవోలు హౌసింగ్ ఏఈలు మండల సర్వేలు పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి : గంగులయ్య

**పాడేరు, ఆగస్టు5, ప్రభాతవార్త**



జి.మాడుగుల మండలం బోయితేలి పంచాయితీ, పెద గరువు గ్రామ యు వతతో జనసేనపార్టీ పాడేరు అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.వంపురు గంగులయ్య గ్రామ స్థాయి పర్యటన లో భాగంగా మాట్లాడుతూ భవిష్యత్ రాజకీయాల్లో యువత చురుకైన పాత్ర పోషించాలని, భవిష్యత్ తరాలకు కనువిప్పు కలిగించి భరోసానిచ్చే రాజకీయాలు కేవలం యువతతోనే సాధ్యమని, నానాటికి తీవ్రమైన అస్థిరతకు గురౌతున్న ఆదివాసీ సామాజిక, ఆర్థిక, రాజకీయ అధికారాలు విజ్ఞానవంతులైన యువత తమచేతుల్లోకి తీసుకోవాలని, లేదంటే ఈ ప్రపంచంలో చూస్తుండగానే తమ మనుగడ, అస్తిత్వం కోల్పోయిన ఆదివాసీ తెగలు ఎన్నో కాల గర్భంలో కలిసిపోయాయని, ప్రస్తుతం పరిస్థితులు, రాజకీయ శక్తులు గిరిజనుల అభివృద్ధి పేరున జరిపే విధ్వంసమే ఎక్కువని ప్రతి ఒక్క గిరిజన యువతీ యువకులు చైతన్యవంతమై రాజకీయాల్లోకి రావాలని మార్పు కోరకు శ్రమించే నాయకులను ఆదరించాలని హితవు పలికారు.

## ఆర్గానిక్ కెమిస్ట్రీకి దరఖాస్తులు ఆహ్వానం

**యలమంచిలి, ఆగస్టు 5 ప్రభాతవార్త**

యలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు పీజీ కోర్సుల్లో ఆర్గానిక్ కెమిస్ట్రీ ఆంధ్రా యూనివర్సిటీ వారు అనుమతి లభించినట్లు ప్రిన్సిపాల్ చంద్రశేఖరరావు తెలిపారు. పీజీకోర్సులో ఆర్గానిక్ కెమిస్ట్రీకి సంబంధించిన 20 సీట్లుకు ఆంధ్ర యూనివర్సిటీ వారు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు ఆర్గానిక్ కెమిస్ట్రీ చేయదలచిన వారు దరఖాస్తులు పెట్టుకోవాలని తెలిపారు.

## చేనేత హస్తకళా ప్రదర్శన

**విశాఖపట్నం, ఆగస్టు 5 ప్రభాతవార్త**



శిల్పారామం, విశాఖపట్నంలో భావనా ఋషి చేనేత హస్తకళా కార్మిక సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఈనెల 28 వరకు చేనేత హస్తకళా ప్రదర్శన, అమ్మకములు ఎగ్జిబిషన్‌ను శుక్రవారం సాయంత్రం శిల్పారామం పరిపాలనాధికారి టి.విశ్వఆర్‌రెడ్డిచే ప్రారంభించబడినదని ఈ ప్రదర్శనను సందర్శించి చేనేత హస్తకళాకారులను ప్రోత్సహించవలసిందిగా కోరుతున్నామన్నారు. ఈ ఎగ్జిబిషన్ నందు వివిధ ప్రాంతాలనుంచి 50 స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.

## రోడ్లపై పొంగి ప్రవహించిన శేషు గడ్డ



**యలమంచిలి, ఆగస్టు 5 ప్రభాతవార్త**

యలమంచిలి మెయిన్ రోడ్డు రూరల్ స్టేషన్ దగ్గరలో ఉన్న శేషు గెడ్డ శుక్రవారం మధ్యాహ్నం ఒక్కసారిగా రోడ్డుపై నుంచి నీరు పొంగి ప్రవహించింది. శేషు గడ్డ పెద్దపల్లి కొండల్లో భారీగా వర్షం నమోదు అయినప్పుడు ఇక్కడ గడ్డ పొంగి ప్రవహిస్తుంది. ఎప్పటినుంచో ఇక్కడ ఈ గడ్డపై ఫ్లైఓవర్ నిర్మించాల్సిందేనని స్థానికులు కోరుతున్నా ఆ దిశగా అధికారులు గానీ నాయకులు గానీ ఎవరు పట్టించుకోవట్లేదు. గడ్డ ప్రవాహం అధికమైనప్పుడు మాత్రమే ఇది గుర్తుకు వస్తుంది. ఇప్పటికైనా పాలకులు గాని అధికారులు కానీ దీనిపై దృష్టి సారించాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. చైతన్య స్కూల్, రూరల్ పోలీస్ స్టేషన్ ఫైర్ ఆఫీస్ కాలనీ ఉన్న ప్రాంతాలలో నివాసం ఉంటున్న వారు ఫ్లైఓవర్ నిర్మించాలని కోరుకుంటున్నారు.

## ఉచిత వైద్య పరీక్షలు

**ఎస్.రాయవరం, ఆగస్టు 5, ప్రభాతవార్త**



మండలంలోని గుర్రాజుపేట గ్రామంలో లయన్స్ క్లబ్ (స్టీల్ ప్లాంట్), స్పందన చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్షలు నిర్వహించారు. గ్రామానికి చెందిన సాగి రామరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తన తండ్రి సాగి సూర్యనారాయణ రాజు జ్ఞాపకార్థం గ్రామంలో ఉచిత మంచినీరు ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. స్పందన చేయూత ఫౌండేషన్ చైర్మన్ ఈపూరి బుచ్చిరాజు మాట్లాడుతూ రామరాజు విశాఖపట్నంలో ఉంటున్నప్పటికి వారి స్వగ్రామం అభివృద్ధి కోసం చాలా కృషి చేస్తున్నారని గ్రామంలో గల పాఠశాల తరగతి గదుల అభివృద్ధి కోసం కృషి చేసినట్లు తెలిపారు. అనంతరం పేదవారికి దుప్పట్లు పంపిణీ చేశారు. స్కూల్ విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ లను నిర్వహించారు. డా.అనిల్ వర్మ, బాబాజీ, సీతారామరాజు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కండి



**నక్కపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త**

ఎన్‌హెచ్-16 ఆనుకొని ఉన్న వీవర్స్ కాలనీ నందు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడుతున్న శ్రీ విఘ్నేశ్వర ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా బత్తుల వెంకట శ్రీను రూ.11116 ఆలయ కమిటీ వారికి అందజేశారు కమిటీ వారు వారిని అభినందించారు. అనంతరం కమిటీ వారు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా శ్రీ విఘ్నేశ్వర ఆలయం నిర్మాణానికి విరాళం ఇచ్చే దాతలు ముందుకొచ్చి ఈ ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. మామిడి వరహాల బాబు లోవరాజు మహేష్ వెంకట రమణ తిరుమూర్తిలు రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీస్సులతో జగన్ జనరంజక పాలన





**ఎస్.రాయవరం. ఆగస్టు 5 ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉప్పరాపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలు జరిగే విషయమై స్థానిక నాయకులను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆశీస్సులతో ముఖమంత్రి జగన్ మోహన్ రెడ్డి జనరంజక పాలన సాగిస్తున్నారని, ఇటువంటి సంక్షేమ పథకాల అమలు చేయడం మరే ఇతర ముఖ్యమంత్రికి సాధ్యం కాదని, కేవలం బడుగు బలహీన వర్గ ప్రజల యొక్క సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించాలని తెలిపారు. స్థానిక నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గోదాదేవి అమ్మవారి తిరువీధి సేవ

**నక్కపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం మహోత్సవం సందర్భంగా ఆలయ అర్చకులు గోదాదేవి అమ్మవారి మూలవిరాట్‌కు ఉత్సవమూర్తులకు నూతన వస్త్ర అలంకరణ నిర్వహించారు. దీనిలో భాగంగా శుక్రవారం సాయంత్రం గోదాదేవి అమ్మవారి ఉత్సవమూర్తులను రాజాధిరాజ వాహనంలో వేంచేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధిలో శ్రీలక్ష్మి సహస్రనామ, అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు ధూపదీప నైవేద్యాలు, తీర్థగోష్టి, ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు, అర్చకులు పీసపాటి వేంకట శేషాచార్యులు, నండూరి వెంకట అప్పల రంగాచార్యులు, సంకర్షణపల్లి శ్రీరామ్ కౌశిక్ గ్రామానికి చెందిన గొట్టుముక్కల గాయత్రీ దేవి, యు.వి.శ్రీనివాసరావు, రంగనాధస్వామి, రేజేటి శింగరాచార్యులు తదితరులు పాల్గొన్నారు. శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం రోజు కావడంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయం రద్దీగా కనపడింది.



## పెద్దేరు ద్వారా 392 క్యూసెక్కుల నీరు విడుదల

**మాడుగుల ఆగస్టు 5 ప్రభాతవార్త**

మాడుగుల మండలం పెద్దేరు జలాశయం ద్వారా శుక్రవారం 392 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. జలాశయం నీటిమట్టం 137 మీటర్ల కాగా శుక్రవారం నీటిమట్టం 136.30 మీటర్లకు చేరుకోవడంతో పాటు జలాశయంలో 20 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. అలాగే జలాశయంలోకి 236 క్యూసెక్కుల నీరు చేరడంతో మూడో నెంబర్ గేటు ద్వారా 312 క్యూసెక్కుల నీరు, ఆర్ఎంసి ద్వారా 40 క్యూసెక్కులు రాచకట్టు ద్వారా మరో 40 క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్టు పెద్దేరు ఎఈఈ సుధాకర్ రెడ్డి తెలిపారు.

## మొహర్రం టోర్నమెంట్ ప్రారంభం

**నక్కపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త**



మొహర్రం టోర్నమెంట్ 2022 గౌస్ పాక్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, పెదబొధిగల్లం ఆధ్వర్యంలో నేడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ 8 ఆగస్టు వరకు జరుగుతుందని దీనిలోని విజేతలకు సోమవారం 8 ఆగస్టు సాయంత్రం బహుమతులు ప్రదానం జరుగుతుందని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో ఎస్.ఎం.కె.భాషా, కలీషా, ఉమర్, రజాక్, మదీనా, బాబ్జీ, సబిన్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్ట్

### పద్దెనిమిది ద్విచక్ర వాహనం స్వాధీనం

**పెదబయలు/పాడేరు, ఆగస్టు 5 ప్రభాతవార్త**



పెదబయలు మండలంలో ఇటీవల తరచూ జరుగుతున్న ద్విచక్ర వాహనాలు దొంగతనాలపై జి.మాడుగుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, పెదబయలు ఎస్సై మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజుల క్రితం పట్టుబడిన దొంగలు ఆధారంగా సుమారు 18 ద్విచక్ర వాహనాలను స్వాధీనపరుచుకున్నారు అని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పి సతీష్ కుమార్ పెద్దపెల్లి మండల కేంద్రంలో శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో తరచుగా జరుగుతున్న ద్విచక్రవాహనాలు దొంగలపై ప్రత్యేకంగా నిఘా వేసి అంతర్రాష్ట ముఠాను అదుపులోకి తీసుకున్నామని అన్నారు. పక్క రాష్ట్రమైన ఒరిస్సా రాష్ట్రానికి చెందిన దొంగలు కూడా ఉన్నారని ఇందులో సుమారు 12 ఇన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్ ఉన్నాయని ఒక మోటార్ సైకిల్ ధర రెండు లక్షల నుండి మూడు లక్షల రూపాయలు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గత పది రోజుల నుండి ఈ కార్యక్రమానికి ప్రత్యేక బృందం అయినటువంటి జి.మాడుగుల సిఐ సత్యనారాయణసి పెదబయలు ఎస్సై మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 12 మంది పోలీసు సిబ్బంది రాత్రనకా పగలనకా శ్రమించి 18 బైకులను స్వాధీనం చేసుకుని నలుగురు ఒరిస్సా రాష్ట్రం, జిల్లాకు చెందిన టువంటి అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది, సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

**మాడుగుల ఆగస్టు 5 ప్రభాతవార్త**





పవిత్రమైన శ్రావణ శుక్రవారం రెండో వారం పూజలు ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముఖ్యంగా మహిళలు గృహాల్లో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి వివిధ రకాల నైవేధ్యాలు పుష్పమాలలతో లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మాడుగులలో గల దేవాలయాల్లో శ్రావణ శుక్రవారం పూజలు ఘనంగా నిర్వహించారు. మాడుగులలో గల వెంకటేశ్వర స్వామి పార్థసారథి స్వామి వేణుగోపాలస్వామి, దుర్గాదేవి, మోదమాంబ ఆలయం, మరిడిబాంబ ఆలయం, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాడుగుల, చీడికాడ, జంపిన కేజేపురం ఎం.కోడూరు వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో వనితలు శ్రావణ శుక్రవారం పూజలు ఘనంగా నిర్వహించి పారాయణ కార్యక్రమాలను చేపట్టారు. అలాగే పాడేరు హిల్స్ మోదమాంబ వనిత క్లబ్ ఆధ్వర్యంలో కూడా శ్రావణ శుక్రవారం పూజలు, పారాయణం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పి.శ్రీదేవి, ఎస్.మనీ, బి.గౌతమి, వనితకు వందనం ఇన్‌చార్జి ఎస్.శిరీష పాల్గొన్నారు.

## మాడుగుల సొసైటీ అధ్యక్షునిగా పెరుమాళ్ళ నియామకం

**మాడుగుల, ఆగస్టు 5 ప్రభాతవార్త**



మాడుగుల సహకార సంఘ అధ్యక్షునిగా పెరుమాళ్ళ వెంకటరావును మరోసారి నియమించారు. గతంలో ఈయన పదవికాలం ముగియడంతో మరలా ఆరు మాసాలు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గత ఏడాది జూలైలో ఈ పాలకవర్గం బాధ్యతలు చేపట్టిగా జూలైతో పదవీకాలం ముగిసినప్పటికీ మరోసారి అవకాశం కల్పించారు. ఎప్పటికప్పుడు తనకు సహకరిస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులు కూడా వెంకట్రావు ధన్యవాదాలు తెలియజేశారు.



## నేడు ఉచిత రక్తదాన శిబిరం

**మాడుగుల, ఆగస్టు 5 ప్రభాతవార్త**

మాడుగుల వాసవి క్లబ్ వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉచిత రక్తదాన శిబిరం, వైద్య శిబిరం విడివిడిగా నిర్వహిస్తున్నట్టు వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ శుక్రవారం తెలిపారు. విశాఖకు చెందిన సింహాద్రి ఆస్పటల్ సాగర్ దుర్గా ఆసుపత్రి సహకారంతో ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ ఎస్.శ్రీనివాసరావు ఉప గవర్నర్ తదితరులు హాజరవుతారని తెలిపారు. మాడుగుల పంచాయతీ ఆడిటోరియంలో ఉచిత రక్తదాన శిబిరం పాల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నందున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే గ్రామంలో గల యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడం ద్వారా మరి కొంతమందికి సాయం చేసిన వారమే అవుతామని కాబట్టే యువత ముందుకు రావాలని కోరారు.

## దుర్గాలమ్మకి ఇత్తడి పాదాల సమర్పణ

**మాడుగుల ఆగస్టు 5 ప్రభాతవార్త**



మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో నూతన నిర్మిస్తున్న శ్రీ దుర్గా అమ్మవారి ఆలయానికి ఎం.కోడూరు వాసవి క్లబ్ వని తలు శుక్రవారం ఇత్తడి పాదాలను సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు కోరిన మేరకు వెంటనే అందజేసిన ఎం.కోడూరు వాసవి వనితలందరినీ ఆలయ కమిటీ వారు అభినందించారు. అలాగే కమిటీ సభ్యుడైన రావాల వెంకట అప్పారావు వారందరికీ డాలర్లను బహుకరించి అభినందించారు. ఇదే స్ఫూర్తితో గ్రామస్తులు అందరూ అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## దుర్గాలమ్మకి గ్రానైట్ ద్వారబంధం బహూకరణ



**మాడుగుల, ఆగస్టు 5 ప్రభాతవార్త**

మాడుగుల మండలం ఎంకోడూరు గ్రామంలో నూతనంగా నిర్వహిస్తున్న శ్రీ దుర్గా అమ్మవారి ఆలయ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఎం.కోడూరు సహకార సంఘం అధ్యక్షుడు గొల్లవిల్లి రాజేష్, వరలక్ష్మి దంపతులు రూ.25 వేలు విలువ చేసే గ్రానైట్ ద్వారబంధం శుక్రవారం ఆలయ కమిటీకి అందజేశారు. శుక్రవారం వరలక్ష్మి వ్రతం రోజు కావడంతో ఆయన చేతుల మీదుగానే ద్వారబంధం ముహూర్తం కూడా చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉచిత ట్రైనింగ్

**నర్సీపట్నం, ఆగస్టు 5 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా స్కిల్ హబ్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, నర్సీపట్నం నందు ఉచిత ట్రైనింగ్, ఫార్మ కంపెనీలలో ఉద్యోగ సదుపాయం కలదని దీనికి కెమిస్ట్రీ, డిప్లొమా కెమికల్ ఎంఎస్సీ కెమిస్ట్రీలలో ఉత్తీర్ణత సాధించిన యువకులు పాల్గొనవచ్చని జిల్లా నైపుణ్య అధికారి చాముండేశ్వర రావు తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9494791935, 9014765287 నెంబర్లను సంప్రదించగలరని ఆయన తెలిపారు.

## విశాఖ ఐక్యూబ్ డెలివరీ

**విశాఖపట్నం, ఆగస్టు 5 ప్రభాతవార్త**

కాలానుగుణంగా వచ్చే మార్పులను, వినియోగదారుల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని వాటికి తగ్గట్టుగా టూ వీలర్స్‌ను టీవీఎస్ అందిస్తుంది. అందులో భాగంగా కొత్తగా అప్‌గ్రేడ్ చేసిన టీవీఎస్ ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్‌లను లాంచ్ చేసి 100 యూనిట్లను వైజాగ్‌లోని వినియోగదారులకు అందించింది. ఇందుకోసం మెగా డెలివరీ ఈవెంటన్‌ని నిర్వహించింది. టీవీఎస్ ఐక్యూబ్, టీవీఎస్ ఐక్యూబ్ ఎస్ వేరియంట్లను అందజేసింది.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం: డా.సందీప్

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 5 ప్రభాతవార్త**



జీకే వీధి మండలంలో దామనపల్లి సచివాలయం పరిధిలో గ్రామాలైన మాడెం కాలనీ, మాడెం దామనపల్లి, గ్రామాలలో గూడెంకొత్తవీధి పిహెచ్‌సి వైద్యాధికారి డా.సందీప్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, జ్వర పీడితుల నుండి రక్త పూతలు సేకరించి, వారికి మలేరియా పరీక్షలు చేసి ఆర్‌డిటి కిట్లు పంపిణీ చేయడం జరిగింది. పరీక్షలు నిర్వహించిన వారిలో ఎవరికి కూడా మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు లేవని తెలిపారు. వాతావరణంలో మార్పులు, అకాల వర్షాలు కురుస్తున్న కారణంగా, వైరల్ ఫీవర్స్ వచ్చే అవకాశం ఉందని డాక్టర్ తెలిపారు. గ్రామస్తులు త్రాగే నీరు, నీళ్ల కుండిని డాక్టర్ దగ్గరగా వెళ్లి పరిశీలించారు. గ్రామంలో అందరూ కాచి చల్లార్చిన నీరు త్రాగాలని దోమతెరలు తప్పకుండా వాడాలని ఆహారం వేడిగా ఉన్నపుడే తినాలని నిల్వ ఉంచి ఆహారం తినకూడదని, ఇంటికి దూరంగా పశువుల శాలను ఏర్పాటు చేసుకోవాలని గ్రామం చుట్టుప్రక్కల మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తగిన సూచనలు ఇచ్చారు. అంతకు జ్వరాలు తగ్గకపోతే మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి రావాలని డాక్టర్ గ్రామస్తులకు తెలిపారు. కోవిడ్ బూస్టర్ టీకా అందరూ తప్పనిసరిగా వేసుకోవాలని ప్రతి గర్భవతి ఆస్పత్రిలోనే ప్రసవం పొందాలని ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ ద్వారక, హెచ్‌వి ఏలిజబెత్, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, సచివాలయం ఏఎన్ఎం శాంతి కుమారి, ఆశలు, అంగన్వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## టెట్ నిర్వాహకుల నిర్లక్ష్యంతో జీవితాలు ఛిద్రం చేయొద్దు

### వేరే రాష్ట్రాలకు వెళ్లి టెట్ పరీక్షలు రాయలేమంటున్న గిరిజన అభ్యర్థులు

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 5 ప్రభాతవార్త**



జీకే వీధి మండలంలో వంచుల పంచాయతీ చెరపల్లి అనే మారుమూల గిరిజన గ్రామానికి చెందిన 5 మంది టెట్ అభ్యర్థులు వేరే రాష్ట్రాలకు వెళ్లి టెట్ పరీక్షలు రాయలేమని ఆవేదనను వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే మారుమూల గిరిజన గ్రామం అయినప్పటికీ చదువుకోవాలి అనే తపనతో బిఈడిలు, డిఈడిలు పూర్తి చేసి ఉద్యోగ అవకాశాలు పొంది అనేకమంది పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలనేది వారి తపన. చేతిలో చిల్లిగవ్వ లేకపోయినా కాయకష్టం చేసుకొని ముందుకు సాగాలనే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఎంత చదివినా టెట్ పరీక్ష రాస్తేనే తప్ప ఉపాధ్యాయ వృత్తికి అర్హత సాధించలేరు. అదే వారికి శాపమైంది. టెట్ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. గ్రామములో కనీసం సెల్ ఫోన్ కూడా పని చేయని పరిస్థితి, ఇంటర్నెట్ కనెక్షన్ అయితే దేవుడెరుగు అన్నట్టు అక్కడ పరిస్థితి. విశాఖపట్నం పరిధిలో పరీక్ష సెంటర్ వస్తుందేమో అనుకున్నారు. కానీ హాల్ టికెట్ చూసుకున్నాక టెట్ నిర్వాహకులు నిర్లక్ష్యంతో ఇతర రాష్ట్రాలకు (కర్ణాటక, తమిళనాడు) పరీక్ష కేంద్రాలని తెలిసి నివ్వెరపోయిన అభ్యర్థులు పరీక్షా కేంద్రాలను తమ ప్రాంతాలలో నిర్వహించేలా ఏర్పాటు చేయాలని ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. గిరిజన పేద అభ్యర్థుల మైన మేము ఇతర రాష్ట్రాలకు వెళ్లి పరీక్షలు రాసే స్తోమత మాకు లేదని, సంబంధిత టెట్ నిర్వాహకులు స్పందించి మా ప్రాంతాలలోనే టెట్ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నారు.

## రహదారికి అడ్డంగా నేల కూలిన వృక్షం

**చింతపల్లి(నర్సీపట్నం) ఆగస్టు 5 ప్రభాతవార్త**



ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న ప్రమాదకర వృక్షాలను గుర్తించి స్వచ్ఛందంగా తొలగించాలని ఈ ప్రాంత మన్యం వాసులు కోరుతున్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు గురువారం అర్ధరాత్రి నర్సీపట్నం, చింతపల్లి మార్గ మధ్య లంబసింగి ఘాట్ రోడ్డులో రహదారికి అడ్డంగా పెద్ద వృక్షం నేల కూలింది. కూలిన వృక్షాన్ని స్థానిక పోలీసులు, రోడ్లు, భవనాల శాఖ సంయుక్తంగా శుక్రవారం తెల్లవారు జాము 5 గం.తొలగించారు. వాహనాల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా చేశారు. చింతపల్లి, నర్సీపట్నం ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న వృక్షాలు రహదారి మీదకు ఒరిగి కొన్ని, వృక్షాల అడుగు భాగంలో మట్టి కొట్టుకుపోయి వేర్లు పైకి వచ్చి మరి కొన్ని వృక్షాలు ప్రమాదభరితంగా దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు ఈ వృక్షాలు రహదారి మీదకు ఒరిగే ప్రమాదముంది. గతంలో ఇటువంటి సంఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. రాత్రి సమయంలో రహదారికి అడ్డంగా ఇటువంటి వృక్షాలు పడిపోవడంతో ప్రయాణికులు వెనక్కి వెళ్ళలేక, ముందుకు పోలేక వారివారి వాహనాలలో నిద్రాహారాలు లేక కాలక్షేపం చేసిన సంఘటనలు అనేకం. ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకూడదని చింతపల్లి నుంచి లమ్మసింగి వరకూ గల ఎన్ హెచ్ 516(ఇ), లమ్మసింగి ఘాట్ రోడ్డులో రోడ్లు, భవనాల శాఖాధికారులు ప్రమాద వృక్షాలను ముందుగా గుర్తించి తొలగించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

## వ్యాధుల పట్ల జాగ్రత్తలు అవసరం: సర్పంచ్ రాజు

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 5 ప్రభాతవార్త**



జీకే వీధి మండలం దారకొండ పంచాయతీలో శుక్రవారం స్థానిక సర్పంచ్ నడిగొట్ల రాజు అధ్యక్షతన స్థానిక సచివాలయంలో వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ రాజు మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు కారణంగా గ్రామాలలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, కావున ఆశ వర్కర్స్, వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు గ్రామాలలో సందర్శించి అందుబాటులో ఉండాలని అలాగే ఎవరికైనా ఆరోగ్యం బాగోలేదని తెలిసిన వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి అందుబాటులో ఉంటూ వైద్యం అందే విధంగా బాధ్యత తీసుకోవాలని ఈ సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశానికి స్థానిక డా.నాగభూషణం, వైద్య సిబ్బంది సచివాలయం సెక్రటరీ సుమంజలీ పాల్గొన్నారు.

## తల్లిపాలు శిశువులకు అమృతం. తల్లికి ఆరోగ్యం

**చింతపల్లి (నర్సీపట్నం) ఆగస్టు 5 ప్రభాతవార్త**



తల్లిపాలే శిశువులకు అమృతం వంటిదని ఐసిడిఎస్ సూపర్వైజర్లు షేక్ గౌహారున్నీషా, సత్యవతి, విజయ కుమారి అన్నారు. మండలంలోని చింతపల్లి, చౌడుపల్లి, భీమసింగి, రాజు పాకల సెక్టార్ల పరిధిలోనూ, అదేవిధంగా గొంది పాకల సచివాలయం పరిధిలోను తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నుండి అంగన్వాడి కార్యకర్తలతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అదే క్రమంలో గొంది పాకల సచివాలయం పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణులతో కలసి నిర్వహించిన కార్యక్రమంలో తల్లిపాల విశిష్టతను గూర్చి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు గర్భస్థ సమయంలో అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతంగా ఉండడంతోపాటు, ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మను ఇవ్వడంతో పాటు, ప్రసవించిన వెంటనే అరగంటలోపు ముర్రుపాలను బిడ్డకు అందించడం ద్వారా బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి మరింత మెరుగుపడే అవకాశం ఉంటుందన్నారు. కనుక గర్భం దాల్చిన ప్రతి మహిళ తమ శాఖ ద్వారా అందిం చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో గొంది పాకల పంచాయితీ కార్యదర్శి కే.పూర్ణచంద్రరావు, మహిళా సంరక్షణ అధికారిని రత్నకుమారి, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ మన్మధరావు, శోభన్ బాబు, పవన్ కుమార్, సింహాచలం, అధిక సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25
శనివారం 06 ఆగస్టు 2022

## ఆజాదికా అమృత్ మహోత్సవ్ ర్యాలీలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త**

స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఆజాదికా అమృత్ మహోత్సవ్ వేడుకలు వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీలో గల 10 సచివాలయాల పరిధిలో స్వయంశక్తిసంఘ మహిళలతో ర్యాలీ నిర్వహించారు. బెల్లుపడ కాలనీ, బెల్లుపడ ర్యాలీల్లో కమిషనర్ ఎన్.రమేష్, 12వ వార్డు కౌన్సిలర్ బుడ్డెపు ఆదిలక్ష్మి, 14వ వార్డు కౌన్సిలర్ నీలాపు లక్ష్మి, నీలాపు ఢిల్లీరావు, పిలక విజయ్, మెప్మా మేనేజర్ జానకిరావు, సిఓ బాలరాజు,తదితరులు పాల్గొన్నారు. 16, 17 వార్డుల సచివాలయం పరిధిలో నిర్వహించిన ర్యాలీలో వైస్ చైర్ పర్సన్ ఉలాల భారతిదివ్య, పిఓ సంతోష్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. 9వ వార్డు సచివాలయం పరిధిలో కౌన్సిలర్ బచ్చు జగన్, సచివాలయం సిబ్బంది, స్వయంశక్తి మహిళలతో ర్యాలీ నిర్వహించారు. 6 వార్డు పరిధిలో కౌన్సిలర్ పరపటి మంజులత, వైఎస్సార్ సిపి యువజన నాయకులు పరపటి కోటేశ్వరరావురెడ్డి, కిరణ్ బెహరా, ఎంఎషఫీ, సచివాలయ అడ్మిన్ షేక్‌జీనద్ తదితరులు పాల్గొన్నారు. 11వ వార్డు పరిధిలో కౌన్సిలర్ ఆశి లీలారాణి ఆధ్వర్యంలో ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ ర్యాలీ జరిగింది.

**జ్ఞానభారతిలో..:**

జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్‌కార్యక్రమంలో భాగంగా కెజీ విద్యార్థులతో స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మాగాంధీ, నెహ్రూ, ఝాన్సీలక్ష్మీభాయి వంటి దేశ నాయకుల వేషధారణలతో అలరించారు. కార్యక్రమంలో సెక్రటరీ జోహార్‌ఖాన్, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్‌ఎం రషీదాసుల్తానా, మేనేజర్ ప్రమోద్, ఎఓ ప్రేమ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరసిద్ధివినాయక వార్షికోత్సవం



**– 1500 మందికి అన్నసంతర్పణ**

**పాలకొండ, ఆగస్టు 5 ప్రభాతవార్త :**

పాలకొండ పట్టణంలోని స్థానిక వెంకటరాయుని కోనేరు సమీపంలో దాతల విరాళంతో నిర్మించిన వరసిద్ధి వినాయక ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. తెల్లవారు జామునుండి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఆలయ పండితులు బంకుపల్లి క్రిష్ణశాస్త్రి, చిన్నిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన మహాన్నదానానికి వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రసాదస్వీకరణ చేశారు. దాదాపు 15 వందల మంది భక్తులు అన్నదాన కార్యక్రమానికి హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు సాహిణి శివప్రసాద్, మరిశెర్ల జగన్మోహనరావు, భాస్కరరావు మాష్టారు తదితరులు భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లా ప్రతాప్, వార్డు సభ్యులు కొరికాన గంగునాయుడు, ఆకుల కుమార్‌లతో పాటు వైసిపి సీనియర్ నాయకులు పాలవలస ధవళేశ్వరరావు, బోనుమహంతి తిరుమలరావులు సహాయ సహకారాలు అందించారు.

## నిరాటంకంగా కొనసాగుతున్న పారిశుధ్య పనులు



**కొత్తూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :**

ఇటీవల కాలంలో మేజర్ పంచాయతీ కొత్తూరులో స్థానిక సర్పంచ్ పడాల కృష్ణవేణి ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు పర్యవేక్షణలో మేజర్ పంచాయతీ కొత్తూరులోని పలు వీధుల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. ప్రధానంగా కాలానుగుణ వ్యాధులు ప్రబలిపోయే అవకాశాలు ఉన్నందున ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పంచాయతీ పని చేస్తుందని ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణవేణి ప్రభాతవార్తతో అన్నారు. ముఖ్యంగా చెత్తను ప్రతి ఒక్కరూ కాలువల్లో వేయవద్దని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతలకు ప్రతి ఒక్కరూ గ్రీన్‌అంబాసిడర్లకు సహకరించాలని కోరారు. చెత్త సేకరణ బండిలో మాత్రమే వేయాలన్నారు. పంచాయతీలో ఏ సమస్యలున్నా నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి తానెప్పుడూ సిద్ధంగా ఉన్నానంటూ పంచాయతీ ప్రజలకు భరోసా ఇచ్చారు.

## అదంతా తప్పుడు ప్రచారం... ప్రజలు నమ్మవద్దు

**– స్పీకర్ తమ్మినేని సీతారాం**

**ఆమదాలవలస, ఆగస్టు 5 ప్రభాతవార్త :**

తన కుమారుడు తమ్మినేని చిరం జీవినాగ్ వివాహం సందర్భంగా శని వారం ఆమదాలవలస పట్టణంలో అప్రకటిత బంద్ వాతావరణం నెలకొంటుం దని, వ్యాపార వాణిజ్య సంస్థలను మూసి వేస్తారంటూ తప్పుడు ప్రచారం జరుగుతోందని స్పీకర్ తమ్మినేని సీతారాం విమర్శించారు. ఈప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని, వాటిని ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. కొందరు పనిగట్టుకుని ఇటువంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తన కుమారుడి వివాహానికి ముఖ్యమంత్రి వస్తున్నందున పట్టణ మొత్తం 144 సెక్షన్ అమలు చేస్తారని, దుఖాణాలు మూసివేయిస్తారని ప్రచారం చేయడం దారుణమన్నారు. వివా హానికి సిఎం జగన్మోహన్‌రెడ్డితో పాటు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, కార్పోరేషన్ల చైర్మన్లు, జెడ్పీ చైర్మన్లు సిఎస్, డిజిపితో సహా పలువురు ఉన్నతస్థాయి అధికారులు హాజరు కానున్నారని చెప్పారు. ఆ ప్రకారమే జిల్లా అధికారులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. అయితే రోజువారి వారీ కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. విలేకర్ల సమావేశంలో జెడ్పీటిసిలు బెండి గోవిందరావు, లోలుగు కాంతారావు, పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## అందని సాగునీరు.. ఎండిపోతున్న వరినారుమళ్లు



**సంతబొమ్మాళి, ఆగస్టు 5 ప్రభాతవార్త :**

ఈ ఏడాది ఖరీఫ్ ఆరంభం లోనే అన్నదాతకు కష్టాలు ఎదురయ్యాయి. మొదట్లో అధిక వర్షాలకు వరి ఎదలు వేసుకోలేని రైతన్నలు నారు మళ్లు వేశారు. అయితే గత 15 రోజులుగా వరుణుడు కరుణించక సాగునీరు అందక అన్నదాత విలవిలాడుతున్నాడు. ఇటు వర్షాలు పడక సాగునీరు కూడా లేకపోవడంతో రైతు కళ్ల ముందే ఎదలు, నారుమళ్లు ఎండిపోవడంతో ఆకాశం దిగాలుగా ఎదురు చూస్తున్నారు. వంశధార కాలువల ద్వారా నెల రోజుల క్రితం నీరు విడిచిపెట్టినప్పటికి ఇంకా చివరి ప్రాంతాలకు నీరు రాని దుస్థితి నెలకొంది. జలుమూరు మండలం కరకవలస వద్ద కాలువలో ఎక్విడేటర్ కూలిపోవడంతో దాన్ని బాగు చేసే పని ఇంత వరకు అధికారులు చేపట్టలేదు. దీని వల్ల దాదాపు లక్ష ఎకరాలకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతు పక్షపాతి అన్న ఈ ప్రభుత్వంలో రైతులకు సాగునీటి ఇబ్బందులు కలిగించడం ఎంత వరకు సమంజసమని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇలా మరికొన్ని రోజులైతే సాగునీరు వచ్చినా, వర్షాలు కురిసినా దండగే అని పలువురు రైతులు అంటున్నారు. సంతబొమ్మాళి మండలంలో చివర ప్రాంతంకు సాగునీరు మాటేలా ఉన్నా కాలువ మొదట ఉన్న వారికి కూడా చుక్క నీరు రాని దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, వంశధార అధికారులు దృష్టి సారించి సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## బాధితుల పట్ల దాతృత్వం ఎనలేనిది



**– జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు**

**– అండగా నిలుస్తా :జెడ్‌పి చైర్మన్**

**కవిటి,ఆగష్టు5ప్రభాతవార్త :**

బాధితుల పట్ల దాతృత్వం ఎనలేనిదని, మరువలేనిదని జెడ్‌పి చైర్మన్ పిరియా విజయసాయిరాజు అన్నారు. ఈమేరకు శుక్రవారం మండలం బల్లిపుట్టుగ గ్రామములో ఇటీవల కిడ్నీవ్యాధితో మృతి చెందిన జన్ని డిల్లీరావు భార్య బాసంతికి హోప్ గివింగ్ ఫౌండేషన్ (సచివాలయ, బిటెక్, ఆర్మీ,పోలీస్,అలానే ఇతర ఉద్యోగులు,యువత)సంయుక్తంగా 32వేల 700రూపాయిలు ఆర్థిక సహకారం అందించే కార్యక్రమము చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు అలానే ఎంపిడిఓ పి సూర్య నారాయణలు చేతుల మీదుగా ఈ నగదును బాసంతి చేతికి అందించారు.విజయమ్మ మాట్లా డుతూ బాధితుల పట్ల దాతృత్వం ఎనలేనిదని ఇటువంటి కుటుంబాలకు బాసటగా నిలవా ల్సిన పరిస్థితి మనందరిపై ఉందని అన్నారు. ఈ కుటుంబాన్ని ఆదుకోవడానికి సహకారం అందిస్తున్న అందరికీ తమ కృతజ్ఞతులు తెలిపారు. తన వంతుగా ఈ డిల్లీరావుకు జన్మించిన ముగ్గురు చిన్నారులకు సుకన్యసమృద్ధియోజన పథకం ఏర్పాటుకు పూర్తి ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో శ్రీకాంత్‌పురియా,పొల్లాయి ఆశోక్, జల్లు క్రాంతి,లోళ్ళ విజయ్, పారుపల్లి శ్రీను, గుడియా పూర్ణతో పాటు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అలానే ఎస్‌జిఎఫ్ ఫౌండేషన్‌వారు ఈ భాదిత కుటుంబానికి 15వేల రూపాయిల ఆర్థిక సహకారం అందించారు.

## జర్మన్ సంస్థతో ఐతమ్ ఒప్పందం



**టెక్కలి, ఆగస్టు 5 ప్రభాతవార్త :**

ఇండో యూరో సింక్రనైజేషన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే జర్మన్ యూనివర్శిటీతో టెక్కలి ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఒప్పందం కుదుర్చుకుందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఇండో యూరోసిఇంకర్నైజేషన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వివిఎన్ రాజుతో ఒప్పంద పత్రాన్ని అందుకున్నామన్నారు. ఈ ఒప్పందం ద్వారా ఐతమ్ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన నైపుణ్యాలు వృద్ధి చేయుటకు పలు ప్రముఖ పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్‌లు చేయుటకు, పరిశ్రమలకు ఉపయోగపడే అత్యంత అధునాతన ఇండస్ట్రీ 4.0 సాంకేతిక అభివృద్ధికి, రోబోటిక్స్, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాల్లో విద్యాభ్యాసం చేస్తున్న ఐతమ్ విద్యార్థులకు ఐదేళ్ల పాటు మేలు కలుగుతుందని అన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం



**రేగిడి, ఆగస్టు 4 ప్రభాతవార్త :**

రాజాంనియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు ఉర్లాపు పోలరాజు (యు.పి.రాజు) ఆధ్వర్యంలో రాజాం నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం బొబ్బిలి రోడ్డు సిరి కళ్యాణ మండపం పక్కన జనసైనికులు సమక్షంలో ప్రత్యేక పూజలతో కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా యుపి రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా జనసేన పార్టీ కార్యాలయంకి విచ్చేసి సమస్యలు తెలియజేసిన యెడల వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని, అలానే పార్టీ బలోపేతం దిశగా పని చేస్తూ రాబోయే ఎన్నికల్లో పవన్‌కళ్యాణ్ ఎంపిక చేసిన అభ్యర్థిని గెలిపించి రాజాం నియోజకవర్గం బహుమతిగా పవన్‌కళ్యాణ్ ఇస్తామని అన్నారు. అలాగే ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొర్లె గోవిందరావు, రెడ్డి బాలకృష్ణ, నమ్మి దుర్గారావు, లక్ష్మనాయుడు, జగదీష్, జయకృష్ణ, సింహాచలం, రామకృష్ణ, అనుదీప్, ఈశ్వర్, జనసైనికులు, వీర మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఇసుక లారీలతో రవాణాకు ఆటంకం



**నరసన్నపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త :**

నరసన్నపేట మండలంలోని కోమర్తి శ్రీముఖలింగం రోడ్డు, ఉర్లాం గ్రామం వద్ద పర్లాం ఇసుకర్యాంపు నుంచి ఇసుక లోడుతో వస్తున్న లారీ రహదారి మధ్యలో ఇరుక్కుపోవడంతో సాధారణ ప్రయాణీకుల రవాణాకు ఆటంకం ఏర్పడింది. నిర్దిష్ట కాలం పాటించని ఇసుక లారీల రవాణా ఓ వైపు, రహదారి పనులలో ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం మరోవైపు ప్రయాణీకులకు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నది. ఇసుక లారీ దిగుబడి ఓ రోజు గడిచినప్పటికీ అధికారులు గాని రహదారి నిర్మాణ పనులు, కాంట్రాక్టర్ గాని దానిని ఖాళీ చేయకపోవడం గమనార్హం. వెంటనే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, ప్రయాణీకులకు ఏ ఆటంకం కలగకుండా చూడాలని వాహనదారులు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### తలతంపర అంగన్వాడీ సెక్టార్‌లో

## ఐదు నెలలుగా పంపిణీ కాని పాలు

**కంచిలి, ఆగస్టు 5 ప్రభాతవార్త**

కంచిలి మండలం తలతంపర సెక్టార్‌లో ఐదు నెలలుగా పాలు పంపిణీ కావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం చిన్నారులకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతినెలా పాలు సరఫరా చేస్తోంది. కాని అంగన్వాడీ కేంద్రాల నుంచి ఐదు నెలలుగా పాలు పంపిణీ కాకపోవడంతో చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు బలహీనంగా ఉంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషక విలువలు గల ఆహారం అందిస్తున్నామని ప్రకటనలిస్తుంది కాని కంచిలి మండలంలో ఈ సెక్టారులో ఇంత వరకు పాలు పంపిణీ కావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పాలు పంపిణీ చేయాలని ఎన్నోసార్లు సంబందిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికి కనీసం పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఇదే విషయం సూపర్‌వైజర్ లక్ష్మికి వివరణ కోరగా పాలు పూర్తిగా రావడం లేదని కొంత మేరే వస్తుండడంతో కొన్ని సెక్టార్లుకు ఇచ్చినట్లు చెప్పారు.

## పింఛన్‌ను పునరుద్దరించండి



**కోటబొమ్మాళి, ఆగస్టు 5 ప్రభాతవార్త :**

మేజర్ పంచాయతీ కోటబొమ్మాళికి చెందిన ఉర్జాన జశ్వంత్ పింఛను పునరుద్దరించాలని ఆయన తండ్రి రాము స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సిబ్బందికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సికెన్ సెల్ ఎనిమియాతో బాధపడుతున్న మా అబ్బాయికి వైఎస్సార్ పింఛను కానుక పథకం ద్వారా వ్యాధిగ్రస్తుల కోటాలో ప్రతినెలా పింఛను పొందుతున్నాడు. అయితే ఆగస్టు నెల పింఛను నిలుపుదల చేసియున్నారని ఆ వినతిపత్రంలో ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు అడగ్గా వారి నుంచి సరైన సమాధానం రాలేదని అందువలన దయ తలచి మానవతా దృక్పదంతో వ్యాధిగ్రస్తుడైన మా అబ్బాయికి ఈ నెల పింఛను అందజేయాలని ఆయన కోరారు. పింఛను పుస్తకం, ఆధార్‌కార్డు నఖలు జత చేయడం జరిగిందన్నారు. అలాగే పంచాయతీ ఇఓ యోగేశ్వరరావుకు కూడా ఒక వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈ విషయమై తగు చర్యలు కోసం ఉన్నతాధికారులకు సమర్పిస్తానని ఇఓ తెలిపారు.

## వార్త కేలండర్‌ను ఆవిష్కరించిన ఎంపిపి



**కంచిలి, ఆగస్టు 5 ప్రభాతవార్త :**

వార్త 26వ వార్షికోత్సవ కేలండర్‌ను సోంపేట ఎంపిపి, వైద్యులు నిమ్మన దాసు ఆవిష్కరించారు. తన చాంబర్‌లో ఆవిష్కరిస్తూ వార్త పత్రిక వచ్చిన తర్వాత సమాజంలో జరిగే చెడులను ఎత్తి చూపించి నిజాలను రాసే పత్రిక అని అన్నారు. ఆయనతో పాటు సకలబత్తుల హరీష్, సోంపేట మండల వైఎస్సార్ పార్టీ నాయకులు ఉన్నారు.

## చినుకుపడితే ఆయా కుటుంబాల పరిస్థితి ఛిద్రమే



**కొత్తూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :**

వర్షం పడితే చాలు ఆ కుటుంబాల అవస్థలు వర్ణణాతీతం. మేఘాలు కమ్మితే బిక్కుబిక్కు మని గడుపుతున్న ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంటుందని చెప్పడంలో అతిశయోక్తి లేదనే చెప్పవచ్చు. ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరు గొడగలవీధిలో నివశిస్తున్న సుమారు పది కుటుంబాల పరిస్థితి దయనీయంగా తయారైంది. శుక్రవారం సాయంకాలం కురిసిన భారీ వర్షానికి గొడగలవీధిలోని ఇళ్లల్లో వర్షపునీరు భారీగా చేరడంతో ఆయా కుటుంబాలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే విషయమై ప్రభాతవార్త ప్రస్తావించగా చాలా యేళ్లుగా ఇటువంటి ఇబ్బందులు పడుతున్నామని అయినా మమ్మల్ని పట్టించుకునే అధికారులు లేరని ఆయా కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఎప్పుడు పెద్ద వర్షం పడినా మా బతుకులు ఇంతే. ఇంటిల్లిపాది ముఖ్యంగా పిల్లలు, ముసలివాళ్లు గర్భిణీలు నీటిలో ఉండే పరిస్థితులు నెలకొంటున్నాయి. అదే సమయంలో కూలీ పనులు చేసుకు ఆ డబ్బులతో కొని దాచుకున్న నిత్యావసర సరుకులు తడిచి పాడైపోయే పరిస్థితులు కోకొల్లలని తమ దయనీయ పరిస్థితులను తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు లేదా ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణ పరిష్కార మార్గాలు చూపించాలని కోరుతున్నారు.

## బోరుభద్రలో చెత్తశుద్ధికి చర్యలు



**– వార్త ప్రభావం**

**సంతబొమ్మాళి, ఆగస్టు 5 ప్రభాతవార్త**

మండలంలోని బోరుభద్ర పంచాయతీలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు గ్రామ పంచాయతీ చర్యలు చేపట్టారు. ఈ పంచాయతీలో డంపింగ్‌యార్డులో వేసిన చెత్త రహదారిపైకి వచ్చి దుర్గంధభరితంగా తయారైంది. దీనిపై ఈ నెల 1న బోరుభద్రలో చెత్తశుద్ధి కరువు అనే శీర్షికతో వార్త వెలువడిన విషయంపై ఎంపిడిఓ ఉమాసుందరి స్పందించారు. ఈ మేరకు పంచాయతీ సర్పంచ్, కార్యదర్శికి రహదారిపైకి వచ్చిన చెత్తను తొలగించాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి ఆధ్వర్యంలో డ్రోజెర్ సాయంతో చెత్తను తొలగించారు. అలాగే గ్రామంలో ఆసుపత్రి వద్ద చెత్తను తొలగించారు.

## రాష్ట్ర భవిష్యత్తును కాపాడండి : మాజీ ఎమ్మెల్యే బగ్గ

**సారవకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ చేపడుతున్న బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా కేళవలస, పద్మపురం గ్రామాల్లో శుక్రవారం బాదుడే బాదుడు కార్యక్రమంకు మాజీ ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి హాజరై వైఎస్సార్ సీపీ సిఎం జగన్మోహన్‌రెడ్డి అనవసరమైన ఉచిత పథకాలు అమలు చేస్తూ సంక్షేమ పథకాలు పేరుతో ప్రజలకు సోమరితనం నేర్పించి నిత్యావసర వస్తువులు, గ్యాస్, పెట్రోలు, డీజిల్, బస్సుచార్జీలు, సిమెంట్ ప్రతి వస్తువుపై ఒకటే బాదుడుగా పని పెట్టుకుని అధిక రేట్లు పెంచేస్తూ ప్రజల జీవనోపాధికి దెబ్బ తీస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్‌కుమార్, టీడీపీ పార్టీ సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, స్థానిక నాయకులు చిన్నాల అప్పన్న, శిమ్మ రామకృష్ణ, సింహాద్రి నాగేశ్వరరావు, ఎస్.తిరుపతిరావు, చిన్నికృష్ణంనాయుడు పాల్గొన్నారు.

## శ్రీముఖలింగం భూములను పరిశీలించిన తహశీల్దార్



**జలుమూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :**

మండలంలోని శ్రీముఖలింగం గ్రామ అగ్రహారం రైతులు గత సోమవారం గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. సుమారు 25 కుటుంబాల రైతులు 60 ఎకరాలు పల్లం భూమికి సమస్యతో సతమతమవుతున్నారు. ఇంతకు ముందు దిగువన వంశధార కాలువ ద్వారా (రైతు సలోజా) రైతులకు నీరు సరఫరా అయ్యేది. ఈ కాలము ఈ భూములకు ఎగువన ఉన్న రైతు వాన జోగినాయుడు తన జీరాయితీ భూమి పక్కన ఉన్న భూమి కొనుక్కున్నాడు. అయితే దిగువున ఉన్న రైతులుకు పూర్వం నుంచి ఈ కాలువ ద్వారా నీరు రైతు సలోజా ప్రకారం వెళ్లేది. కాదని అతని ఆ భూమి కొనుక్కోవడం వలన నీరు వెళ్లే కాలువను కప్పడం జరిగింది. దాని సమస్యతో రైతులు లబోదిబోమంటూ పంట నీరు ఇబ్బందికి గురవుతున్నట్లు సదరు రైతులందరూ శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌కు, తహశీల్దార్ బి.సత్యంకు ఫిర్యాదు అందజేశారు. కలెక్టర్ ఆదేశానుసారం తహశీల్దార్ బి.సత్యం శుక్రవారం ఫిర్యాదు చేసిన భూములను పరిశీలించారు. నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తమ్మన్నగారి సతీష్; మాజీ సర్పంచ్ తర్ర బలరాం, డిటి శ్రీనివాసరావు, ఆర్ఐ శ్రీనివాసరావు, విఆర్వో విజయబాబు, రైతులు టి.లక్ష్మీనారాయణ, జి.కర్ణవీరుడు, బైరి సూర్యనారాయణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని సందర్శించిన ఎంపీడీఓ



**సంతకవిటి, ఆగస్టు 5 ప్రభాతవార్త :**

సంతకవిటి మండలం మండాకురిటి గ్రామంలో శుక్రవారం ఎంపిడిఓ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించారు. అవుట్ పేషెంట్‌ల శాతం పెంచమని, ఫీవర్‌సర్వే ఖచ్చితంగా చేయమని, గర్భిణీలకు నెలవారీ టెస్ట్‌లు చేయమని, హాస్పిటల్‌లో ప్రసవాలు పెంచమని సూచించారు. అలాగే సచివాలయంను సందర్శించి బయోమెట్రిక్ విధానం, రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని, సీజనల్‌వ్యాధులు రాకుండా శానిటేషన్, దోమల నివారణకు మోలాతిన్ స్ప్రే చేయమని సిల్ట్ క్లియర్ చేయమని, హౌసింగ్ స్టేజ్ అప్‌డేషన్ చేయమని, లబ్ధిదారులకు మోటివేషన్ చేసి శతశాతం గ్రౌండింగ్ అయ్యేటట్టు చేయవల్సిందిగా కోరడమైనది.

# ట్వీట్స్ సూపర్‌గా వైరల్




నందమూరి కళ్యాణ్‌రామ్ నటించిన తాజా చిత్రం 'బింబిసార'. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో ఈనెల 5న విడుదలైన సంగతి విదితమే..అదేవిధంగా దుల్కర్‌సల్మాన్ నటించిన 'సీతారామం' కూడ శుక్రవారం విడుదలైంది.. హను రాఘవపూడి ఈచిత్రానికి దర్శకత్వం వహించారు..సీతారామంలో దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్ జంటగా నటించారు. కాగా కళ్యాణ్‌రామ్ బింబిసార వశిష్ట దర్శకత్వంలో రూపొందిన సోషియో ఫాంటసీ మూవీ.. సంయుక్తామీనన్, వరీన హుస్సేన్ , కేథరిన్ థ్రెస్సా హీరోయిన్లుగా నటించారు.. బింబిసార మూవీ సక్సెస్ అందుకోవటంతో పాటు సినిమా గెలవాలి.. ఇండస్ట్రీ ఎదగాలి అంటూ సీతారామం దర్శకుడు హను రాఘవపూడి తనని కోట్ చేస్తూ హను రాఘవపూడి ట్వీట్ చేశారు.. దీనికి బదులుగా ..మీ మూవీ విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి తప్పకుండా త్వరలో మూవీ చూస్తాను.అలాగేసినిమా అనేది ఫైనల్‌గా గెలవాలి' అంటూ నందమూరి కళ్యాణ్‌రామ్ రీట్వీట్ చేశారు. ఇలా ఆరోగ్యకరమైన వాతావరణంలో ఒకరి సినిమా గురించి మరొకరు పోస్ట్‌చేసిన ఈ ట్వీట్స్ ఇపుడు వైరల్ అవుతున్నాయి.



# '1948–అఖండ భారత్'



ఎంవైఎం క్రియేషన్స్ పతాకంపై బహుముఖ ప్రతిభాశాలి ఈశ్వర్ బాబు.డి దర్శకత్వంలో సీనియర్ ప్రొడ్యూసర్ అండ్ డిస్ట్రిబ్యూటర్ ఎంవై మహర్షి నిర్మిస్తున్న చిత్రం '1948–అఖండ భారత్'..అన్ని భారతీయ, ముఖ్య అంతర్జాతీయ భాషల్లో ఈచిత్రం ఈనెల 12న విడుదల కాబోతోంది. ఈచిత్రంలో గాంధీ పాత్రలో రఘునందన్, నాథురాం గోడ్సే గా డాక్టర్ అర్యవర్ధన్ రాజ్,సర్దార్ వల్లభాయ్‌పటేల్ గా శరత్ దద్భావల, నెహ్రూగా ఇంతియాజ్, జిన్నాగా జెన్నీ, అబ్దుల్ గఫర్‌ఖాన్‌గా సమ్మెట గాంధీ ప్రధానపాత్రలు పోషించగా సుమారు 92 ముఖ్యపాత్రలతో అత్యంత భారీగా నిర్మా



ణం పూర్తిచేసుకుంది.. ఈచిత్రం విడుదలను పురస్కరించుకుని మీడియాతో సమావేశం నిర్వహించారు. నిర్మాత ఎంవై మహర్షి, దర్శకుడు ఈశ్వర్ డి.బాబు, రచయిత మరియు గాడ్సే పాత్రధారి డాక్టర్ ఆర్యవర్ధన్ రాజు, సంగీత దర్శకుడు ప్రజ్వల్ క్రిష్, ఎడిటరన రాజు జాదవ్, నటుడు సుహాన్ పాల్గొన్నారు. నిర్మాతల మండల ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈచిత్రాన్ని రూపొందించి తీరు అద్భుతం అన్నారు.. మేకర్స్ మాట్లాడుతూ, 70 సంవత్సరాలపాటు దాచిపెట్టిన నిజానిజాలను , ప్రామాణికంగా పరిశోధన చేసే ఈ సినిమాకు స్క్రిప్టును సిద్ధం చేశామని, మహాత్మాగాంధీ హత్యకు గురి కావటానికి 45 రోజులు ముందు నుంచి హత్య తదనంతర పరిణమాల నేపథ్యంలో ఈచిత్రం తెరకెక్కిందని తెలిపారు. వివాదాలకు తావులేకుండా మరుగున పడిపోయిన వాస్తవాలు వెలికితీయటమే లక్ష్యంగా ఈచిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించామని తెలిపారు..

# పూరి మార్క్ మాస్ యాక్షన్ మూవీ




సెన్సేషనల్ హీరో విజయ్ దేవరకొండ హీరోగా డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం లైగర్. స్పోర్ట్స్ డ్రామాగా రూపొందింది.. పాన్‌ఇండియా మూవీగా రిలీజ్‌కు రెడీ అవుతున్న ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ప్రచార చిత్రాలు, వీడియోలు, పాటలకు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది.. యుబై ఎ సర్టిఫికెట్ అందు కుంది.. ఈచిం 2గంటల 20 నిముషాల విడివి ఉంది.. కాగా విజయ్ దేవరకొండ మేకోవరన సినిమాకు హైలెట్‌గా ఉండబో తోంది. .లెజెండరీ బాక్సర్ మైక్‌టైసన్ కీరోల్‌లో నటిస్తున్నారు.. దీంతో ఈచిత్రం మరింత క్రేజ్‌ను సొంతం చేసుకుంది. రమ్యకృష్ణ కీలక పాత్రలో నటిస్తోంది.. బాలీవుడ్ బ్యూటీ అనన్యపాండే హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈనెల 25న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

# త్వరలో పెళ్లిపీటలపైకి బ్యూటీ!

సౌత్ టాప్ హీరోయిన్లలో హన్సిక కూడ ఉంది.. ఈ భామ అల్లు అర్జున్ మూవీ 'దేశముదురు' లో తొలిసారిగా కన్పించి అనతికాలంలో ఎనలేని అభిమానులను సొంతం చేసుకుంది.. సుమారు 50 సినిమాల్లో ఇప్పటిదాకా ఆమె నటించింది.. అంతే కాదు దక్షిణాదిని స్టార్ హీరోల సరసన నటించింది.. ఇదిలా ఉండగా ఈభామకు సంబం దించి ఓ ఆసక్తికరమైన రూమర్ ఒక్కటి విన్పిస్తోంది.. ఈమె వివాహం త్వరలో జరగబో తోందని దక్షిణాదికి చెందిన ప్రముఖ రాజకీయనాయకుడి కుమారుడితో త్వరలో వివాహం జరగబో తోందని టాక్ విన్పిస్తోంది.. ఇరు కుటుంబాలు చాలా రోజుల క్రితంమే ఈ నిర్ణయం తీసుకున్నారని, నిశ్చితార్థంకు డేట్ ఫిక్స్ అయ్యిందని తెలుస్తోంది.. వాస్తవం తెలియాంటే కొద్దిరోజులు వెయిట్ చేయాల్సిందే మరి.

# కళ్యాణ్‌రామ్ అన్నా నవ్వుతప్ప ఎవరూ చేయలేరు



నందమూరి కళ్యాణ్‌రామ్ నటించిన తాజా చిత్రం 'బింబిసార' శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా విడుదలై పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుని సక్సెస్‌ను అందుకుంది.. ఈచిత్రానికి వశిష్ట్ దర్శకత్వం వహించారు.. కేథరిన్ థ్రెస్సా, సంయుక్త మీనన్ హీరోయిన్లుగా అలరించారు.. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించటంతో యూనిట్ ఆనందం వ్యక్తంచేసింది.. ఇదిలా ఉంటే ఈ మూవీపై ప్రీరిలీజ్ ఈవెంట్‌లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ చేసిన వాఖ్యలు పరిశీలిస్తే అభిమానుల సాక్షిగా ఈచిత్రం కచ్చితంగా మిమ్మల్ని నిరాశపర్చదని, సంతృప్తి పరిచి నందమూరి అభిమానులు కాలర్ ఎగరేసే విధంగా ఉంటుందని ఆయన పేర్కొన్న విషయం తెలిసిందే. ఎన్టీఆర్ అన్నట్టు రిజల్ట్ రావటంతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. దీంతో సోషల్ మీడియా ట్విట్టర్ వేదకిగా ఎన్టీఆర్ షేర్ చేసిన ట్వీట్ ఇపుడు వైరల్‌గా మారింది.. 'దాదాపుఏడాదిన్న విరామం తర్వాత కల్యాణ్‌రామన నుంచి వచ్చిన బింబిసార మూవీ ఆశించిన విజయాన్ని రాబట్టటంతోఎన్టీఆర్ తన ఆనందం వ్యక్తం చేశారు. బింబిసార నుంచి గొప్ప విషయాలు వింటున్నాను.. కళ్యాణ్ రామ్ అన్నా.. నువ్వు తప్ప బింబిసార రాజు పాత్రను ఎవరూ భర్తీ చేయలేరు.. దర్శకుడు చాలా అద్భుతంగా ఈసినిమాను హ్యాండిల్ చేశాడు.. సంగీత దర్శకుడు కీరవాణిగారు వెన్నెముకగా నిలిచారు.. దీన్ని విజయవంతం చేసిన నటులు, సాంకేతిక నిపుణులకు వందనాలు' అంటూ ఎన్టీఆర్‌ట్వీట్ చేశారు..

# ఇండియన్ 2.. క్రేజీ అప్‌డేట్!



విశ్వనటుడు కమల్‌హాసన్ నటించిన భారతీయుడు చిత్రానికి ఇపుడు సీక్వెల్‌గా ఇండియన్ 2 తెరకెక్కింది.. లైకా ప్రొడక్షన్స బ్యానర్‌లో ప్రముఖ నటీనటులు, టెక్నీషియన్లతో భారీస్థాయిలో రూపొం దించేందుకు మేకర్స్ సన్నాహాలును కంప్లీట్ చేశారు.. ఇందులో కమల్‌హాసన్, కాజల్ అగర్వాల్, రకుల్‌ప్రీత్‌సింగ్, బొమ్మరిల్లు సిద్ధార్థ్, బాబీ సింహా, సముద్రఖనితదితరులు నటిస్తున్నారు. 65శాతం చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈమూవీ అనుకోని విధంగా నిలిచి పోయింది..ఈ నేపథ్యంలో కమల్‌హాసన్, శంకర్‌లు మళ్లీ చిత్రాన్ని పట్టాలెక్కించటానికి సన్నాహాలుచేస్తు న్నట్టు తెలిసింది. అంతేకాదు తాజాగా కాజల్ అగర్వాల్ ఇన్‌స్టాలైవ్‌లో కొన్ని విషయాలను ప్రస్తావించింది. ఇండియన్ 2 సినిమా షూటింగ్‌కు సంబంధించి క్రేజీ అప్‌డేట్ ఇచ్చింది. సెప్టెంబర్ 13 నుంచి ఈ మూవీ చిత్రీకరణ ప్రారంభం కానుందని పేర్కొంది.. అంతే కాదు వీలైనంత త్వరలో ముగించి వచ్చే ఏడాది రిలీజ్ చేయాలనే భావనతో మేకర్స్ ఉన్నట్టు వెల్లడించింది. నిజానికి ఈచిత్రం సెట్స్‌లో ప్రమాదం జరగటం, ఆ తర్వాత అపుడే కోవిడ్ తరుణం ఉండటంతో సినిమా షూటింగ్ అప్పట్లో ఆగిపోయింది.. పలు కారణాతో లేట్ అవుతూ వచ్చిన విషయం విదితమే.

# ఓటిటిలోకి...



ప్రముఖ హీరో గోపీచంద్ నటించిన హిట్ మూవీ 'పక్కా కమర్షియల్'. ఈచిత్రంలో గోపీచంద్‌కు జోడీగా రాశిఖన్నా నటించింది..గతనెల 1 ఈచిత్రం థియేటర్లలో ప్రేక్షకులముందుకు చ్చింది. సినిమాకు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్‌లో బన్నీవాసు ఈచిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో నిర్మించారు. థియేటర్లలో చూడనివారు ఓటిటి స్ట్రీమింగ్ కోసం ఎంతగానో ఎదురు చూశారు. ఎట్టకేలకు ఈచిత్రం ఓటిటి ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. శుక్రవారం నుంచి ప్రముఖ ఓటిటి ఆహాలో స్ట్రీమింగ్ అవుతోంది.. ఫ్యామిలీ ఆడియెన్స్‌తోపాటు యూత్ ప్రేక్షకులుకూడ ఈచిత్రం స్ట్రీమింగ్ కోసం ఆసక్తచూపుతున్నారు..

# మెగాస్టార్ అంటే చాలా ఇష్టం..



అందాల భామ అనుపమ పరమేశ్వరన్.. 'అఆ' మూవీ ద్వారా టాలీవుడ్‌కు హీరోయిన్‌గా పరిచయమైంది. ఈచిత్రానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించారు. ఈ మూవీలో ఆమె పోషించిన నాగవల్లి పాత్రకు మంచి పేరు వచ్చిం ది.. ఆ తర్వాత వరుసగా సినిమా చేస్తూ కెరీర్ లో ముందడుగు వేస్తోంది.. ఇపు డు నిఖిల్‌తో కార్తికేయ2 చేస్తోంది. ఈచిత్రం ఈనెల 13న విడుదల కానుంది.. ప్రస్తుతం ప్రమోషన్స్ జోరుగా కొనసాగుతు న్నాయి.. ఈసందర్భంగా అనుపమ మూవీ గురించి, తన కెరీర్ గురించి పలు ఆసక్తికరమైన విషయాలున అభిమానులతో పంచుకుంది. ఎంతో కష్టపడ యూనిట్ మొత్తం కార్తికేయ2 మూవీ తెరకెక్కించిందని అన్నారు. ఈమూవీలో తన పాత్రకు రిలీజ్ తర్వాత మంచి లభిస్తుందని ఆశిస్తున్నట్టు పేర్కొంది.. అంతేకాదు ఈమూవీ మంచి విజయం సాధిస్తుందనే ధీమాను వ్యక్తంచేసింది..టాలీవుడ్‌లో ఇష్టమైన నటుడు మెగాస్టార్ చిరంజీవి అంటూ పేర్కొంది.. ఆయన సినిమాలు తనకు ఎంతోఇష్టం అని పేర్కొంది.. అటువంటి టాప్‌స్టార్ మూవీలో ఛాన్స్ వస్తే చాలు వెంటనే చేయటానికి తాను రెడీ అంటూ వివరించింది..



vaartha.com

న్యూ ఫోటోలుక్ శ్రద్ధాదాస్



న్యూఈవెంట్ పిక్: 'బింబిసార' విజయోత్సవంలో నందమూరి కళ్యాణ్‌రామ్, యూనిట్ సభ్యులు

# కోవిడ్ పాజిటిక్



ప్రముఖ హీరో అడివి శేష్ తాజాగా 'మేజర్' చిత్రంలో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.. ప్రస్తుతం తన తదుపరి చిత్రం 'హిట్–2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.. ఇది త్వరలోనే విడుదల కానుది.. ఇదిలా ఉండగా, అడివి శేష్ తాజాగా కోవిడ్ నిర్ధారణ పరీక్ష చేయించుకోగా, పాజిటివ్‌గా తేలింది.. ఇదే విషయానిన ఆయన ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. అంతేకాకుండా శుక్రవారం రిలీజైన 'బింబిసార', 'సీతారామం' రెండు చిత్రాలు సూపర్ ఓపెనింగ్స్‌పట్ల ఆయన ఆనందం వ్యక్తంచేశారు. అంతేకాదు తన బ్లాక్ బస్టర్ మూవీ గూడాచారికి సీక్వెల్‌ను కూడ ఆయన పూర్తిచేయాల్సి ఉంది.. పైగా స్పైథ్రిల్లర్‌గా రూపొందునున్న ఈచిత్రం షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది..

# 'సార్' టీజర్‌పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్



ధనుష్ హీరోగా నటించిన తాజా చిత్రం 'సార్'. ఈచిత్రానికి వెంకీ అట్లూరి దర్శకత్వం వహించారు. తమిళంలో వాతి పేరిట తెరకెక్కుతోంది..ఈచిత్రం నుంచి టీజర్‌ను మేకర్స్‌విడుదల చేసిన సంగతి తెలిసిందే.. తెలుగు, తమిళ భాషల్లో ఈ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రం టీజర్‌ను చూసిన ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకరన తాజాగా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. 'నేను కొంచెం ఆలస్యంగా క్యాచ్ చేశాను.. ధనుష్‌గారి సార్' మూవీ టీజర్‌ను చూసినందుకు చాలా హ్యాపీగా ఉంది.. ఇది ఉత్సాహంగా, భారీగా కన్పించింది. వెంకీ అట్లూరి సోదరా .. ఈటీజర్ చాలా బాగుంది.. నీ హార్డ్‌వర్క్ కన్పిస్తోంది. టీజర్ సక్సెస్ అయినందుకు యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్'అని పేర్కొన్నారు. ఈచిత్రంలో ధనుష్‌కు జోడీగా సంయుక్తమీనన్ నటిస్తోంది... ఇంకా ఈచిత్రంలో సాయికుమార్, తనికెళ్ళ భరణి, సముద్రఖని, తోటపల్లి మధు, నర్రా శ్రీనివాస్, పమ్మిసాయి, హైపర్ ఆది, శర అడుకలం నరేన్, ఇలవర్సు, హరీష్, ప్రవీణ నటిస్తున్నారు.

విజయనగరం వార్త
శనివారం, 06 ఆగస్టు 2022 పార్వతీపురం మన్యం

## అమృత్‌సరోవర్ పనులను పరిశీలించిన కలెక్టర్



**పార్వతీపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త :** అమృత్‌సరోవర్ పనులను జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ పరిశీలించారు. శుక్రవారం ఆయన సీతానగరం మండలం జారుముల్లవలస, బలిజిపేట మండలం బర్లి, పార్వతీపురం మండలం ఎం.ఆర్. నగర్‌లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో పనులు పరిశీలించిన కలెక్టర్ ఆ ప్రాంతం పూర్తి ఆహ్లాదకరంగా ఉండాలని ఆదేశించారు. గ్రామస్తులు ఇందులో బాగస్వాములై ప్రతి నిత్యం సుందరంగా ఉండేందుకు సహాయపడాలని ఆయన పేర్కొన్నారు. గ్రామస్తులు అమృత్ సరోవర్ వినియోగదారుల సభ్యులుగా ఏర్పడి శారీరక, మానసిక ప్రశాంతతకు నిలయంగా మార్చాలని చెప్పారు. ఉదయం, సాయంత్రం వేళ వాకింగ్ చేసేందుకు, యోగాసాధనకు, చిన్ననాటి స్నేహితులు కూర్చొని మాటలు చెప్పుకునేందుకు చక్కని వేదికగా తయారు చేయాలని సూచించారు. దాతల సహకారం తీసుకుని కూర్చొనుటకు వీలుగా బల్లలు ఏర్పాటు చేయడం వల్ల సాయంత్రం పూట ప్రశాంత వాతావరణంలో కొద్దిసేపు గడిపే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఆగస్టు 15న జెండా వందనం చేయాలని ఆయన కోరారు. ఉగాది, వనభోజన కార్యక్రమాలు, ఇతర వేడుకలు నిర్వహించేందుకు అనుకూలంగా మార్చుకోవాలని సూచించారు. గ్రామంలో చక్కని ప్రదేశం ఆవిష్కృతమవుతుందని, దానిని గ్రామస్తులు శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. అలాగే జారుముల్లవలస గ్రామంలో తనకు పింఛన్ రావడం లేదని ఒక మహిళ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తక్షణం స్పందించారు. వివరాలు అక్కడికక్కడే కనుక్కొని ఆగిన పింఛన్‌ను వచ్చే ఏర్పాట్లు చేశారు. సమస్య పరిష్కారం జరిగినందుకు ఆ మహిళ సంతోషం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.రామచంద్రరావు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్లను ఎంపీ పదవి నుంచి తొలగించాలి



**సాలూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** గోరంట్ల మాధవ్ తీరుతో యావత్ సభ్యసమాజం సిగ్గుపడుతుందని, మహిళలను వేదించిన అతనిపై దిశా కేసు నమోదు చేయాలని, వెంటనే ఎం.పి పదవి నుంచి తొలగించాలని రాష్ట్రపతి, స్పీకర్‌ను కోరుతున్నానని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు జి.సంధ్యారాణి అన్నారు. శుక్రవారం ఉదయం ఆమె నివాసం వద్ద విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గోరంట్లపై సిఎం జగన్మోహన్‌రెడ్డి వెంటనే చర్యలు తీసుకుని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జగన్ అండ్‌కో ఉమామహేశ్వరి మరణంతో నందమూరి, నారా కుటుంబాలు విషాదంలో ఉంటే విషప్రచారం చేస్తూ వినోదం పొందుతున్నారని, ఏం పైశాచిక ఆనందమో మరి ఆమె ప్రశ్నించారు. ఉమామహేశ్వరి మరణాన్ని వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి పట్టణ అద్యక్షుడు చిట్టి, బీమారావు, మోహన్, హర్ష, లక్ష్మోజి, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు పారమ్మతల్లి చీరలు వితరణ



**పాచిపెంట, ఆగస్టు 5 ప్రభాతవార్త :** మండలంలో పనుకువలస పంచాయతీ పెద్ద చీపురువలస సమీపంలో వెలసిన శ్రీ పారమ్మతల్లికి అలంకరించిన చీరలను శ్రావణ శుక్రవారం సందర్భంగా సర్పంచ్ సీతారాం మహిళలకు చీరలు వితరణ చేశారు. అమ్మవారికి అనేక నామకరణంతో పిలువబడిన శ్రీ పారమ్మ తల్లికి ప్రతిరోజూ దూప దీపాలతో పాటు అమ్మవారికి అలంకరణలు నిత్యం జరుగుతుంటాయని శ్రీ పారమ్మకొండ ట్రస్టు చైర్మన్ బి.శ్రీనివాసరావు తెలిపారు. శ్రావణమాసం కావడంతో శ్రీ అమ్మవారికి అనేక మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాలు స్వీకరిస్తారని ఆయన అన్నారు. శుక్రవారం కావడంతో అమ్మవారికి అలంకరించిన చీరలను సర్పంచ్ సీతారాము పంచాయతీ పరిధిలో గిరిజనులకు అందజేశారు. అమ్మవారుని నమ్మిన వారికి కొంగుబంగారం అనే వాదన ఈ ప్రాంతంలో ఉందన్నారు. ఏడాదికి ఒకసారి మహాశివరాత్రి నాడు మూడు రోజులు జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాతర తిలకించడానికి మహాశివరాత్రి ముందు రోజు నుంచి భక్తులు విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల నుంచి తరలివస్తుంటారని ట్రస్టు చైర్మన్ తెలిపారు.

## కన్నాంలో ఆవుపై దాడి చేసిన పులి



**దత్తిరాజేరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** మండల పరిధిలో గల కన్నాం గ్రామంలో పులి సంచరించి ఆవుపై దాడి చేసిన విషయాన్ని గ్రామస్తులు శుక్రవారం ఉదయం గుర్తించారు. గ్రామంలో పులి సంచరించిన విషయాన్ని ఆవు కట్టి ఉంచిన స్థలాన్ని విశాఖ జిల్లా రేంజ్ ఆఫీసర్ అప్పలరాజు తన బృందంతో పాటు రైతులను, గ్రామస్తులను తీసుకెళ్ళి పరిశీలించారు. ఆ ప్రదేశంలో పులి సంచరించినట్లుగా ఉన్న పులి పాదముద్రలను గుర్తించిన వారు పులి సంచరిస్తుందని నిర్థారించారు. గ్రామానికి చెందిన చుక్క సత్యం అనే రైతు గురువారం మద్యాహ్నం తన ఆవును మేపు కోసం తోటలో కట్టానని బాగా చీకటి పడిన తరువాత ఆవు కట్టిన కట్టు తెచ్చుకుని తీవ్ర గాయాలతో రైతు కల్లానికి వచ్చిందని గ్రామానికి చెందిన పెంట రామయ్య పులిని చూశానని తెలిపాడు. అటవీశాఖ ఆఫీసర్ అప్పలరాజు మాట్లాడుతూ ట్రాపింగ్ కెమెరాలు పెడతామని గ్రామస్తులు పక్క గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని రాత్రిపూట తిరగొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యుటీ రేంజ్ ఆఫీసర్ ప్రహ్లాదరావు, సెక్షన్ ఆఫీసర్ కె.బి.ఎన్.రాజు, గాడ్ అప్పలరాజు, పైడిరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెరువులో పడి ఒకరు మృతి



**గజపతినగరం, ఆగస్టు 5 ప్రభాతవార్త :** స్థానిక కోనేటి గట్టు వీధికి చెందిన రొట్టె బంగారాజు (42) దావాలపేట సమీపంలోని ఓ చెరువులో పడి శుక్రవారం శవమై తేలాడు. గత మూడు రోజులుగా కనిపించకుండా పోయిన బంగారాజు చెరువులో శవమై కనిపించడంతో కుటుంబ సభ్యులు, బార్య లబోదిబోమంటూ కన్నీరుమున్నీరయ్యారు. మూడు రోజులుగా బంగారాజు ఆచూకీ కోసం వెతుకుతూ ఉన్నామని శుక్రవారం స్థానిక మహంకాలమ్మ గుడి వెనుక భాగంలో ఒక శవం నీటిలో తేలియాడటం, ఆ వ్యక్తి బంగారాజు కావడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ మేరకు స్థానిక పోలీసులు సంఘటనా స్థలికి చేరుకుని శవపంచనామా నిమిత్తం గజపతినగరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్.ఐ గంగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సిఎం జగన్‌ను కలిసిన వైసిపి కార్యదర్శి



**శృంగవరపుకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :** పాయకరావుపేటలో గురువారం జరిగిన ఒక కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్‌ను హెలిప్యాడ్ వద్ద వైసిపి రాష్ట్రకార్యదర్శి రొంగలి జగన్నాథం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విశాఖ ఎం.పి నియోజకవర్గ పరిధిలో ఉన్న ఎస్.కోట నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధి, సంక్షేమం తదితర పరిస్థితులను ముఖ్యమంత్రి జగన్‌కు రొంగలి వివరించినట్లు సమాచారం

## రామతీర్ధంలో ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు



**నెల్లిమర్ల, ఆగస్టు 5 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్ధం రామస్వామి వారి దేవస్థానంలో లక్ష్మీ అమ్మవారి ఉపాలయంలో శ్రావణ శుక్ర వార ప్రత్యేక పూజా కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. అమ్మవారిని వందలాది పూలతో ప్రత్యేక అలంకరణ చేసి కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. శ్రావణ శుక్రవార ప్రత్యేక దినాన్ని పురస్కరించుకుని భక్తులు, ప్రధానంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి అమ్మవారిని, సీతారాములను దర్శించుకున్నారు. అలాగే మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాలను అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, కిరణ్‌కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు, పాణంగిపల్లి ప్రసాద్, పవన్‌కుమార్ తదితరులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలను దేవస్థానం ఇఓ డివివి ప్రసాదరావు పర్యవేక్షించారు.

## ఎంపీ మాధవ్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి : టీడీపీ



**విజయనగరం (ప్రభాత వార్త) :** హిందూపూర్ ఎంపీ గోరంట్ల మాధవ్‌పై తక్షణమే వైకాపా అధిష్టానం చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకులు, మాజీ మంత్రి, రాజాం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోండ్రు మురళి డిమాండ్ చేశారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ గోరంట్ల మాధవ్ వ్యవహారంతో రాష్ట్రం పరువుపోయిందని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికే మీనమేషాలు లెక్కిస్తున్న వైకాపా తీరును ఆయన ఎండగట్టారు. ప్రజాప్రతినిధిగా ప్రజల కోసం పనిచేయాల్సిన వ్యక్తులు రాష్ట్రం పరువుపోయే విధంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. పైపెచ్చు ఒక కులానికి, మీడియా సంస్థలకు దీనిని ఆపాదిస్తూ చేస్తున్న విమర్శలు, ఎదురుదాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. పబ్లిక్ సోషల్ మీడియాలో ప్రజల ముందు దోషిగా నిలబడిన వ్యక్తిని వెనకేసుకువచ్చే విధంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. ఎక్కడ ఏ అంశం జరిగినా తెలుగుదేశం పార్టీ నాయకులు, కులానికి ఆపాదిస్తూ మాట్లాడడం వారికి అలవాటైపోయిందని ధ్వజమెత్తారు. ఇటువంటి వీడియోకాల్‌తో వెలుగులోకి వచ్చిన వైకాపా ప్రజా ప్రతినిధలల వ్యవహారాలు చూస్తుంటే బాధేస్తోందన్నారు. సమాజం ఎక్కడికి పోతోందోనని ఆవేదన కలుగుతోందన్నారు. ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, ఎస్టీ సంక్షేమ నిధులను పక్కదారి మళ్లించారని ఆరోపించారు. ఇప్పటికైనా వైకాపా అధిష్టానం ఎంపీ గోరంట్లను మాధవ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు బొద్దుల నర్సింగరావు, కర్రోతు నర్సింగరావు, ప్రసాదుల ప్రసాద్, ముద్దాడ చంద్రశేఖర్, కంది మురళీనాయుడు, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే



**రామభద్రపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త :** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పల నాయుడు రామభద్రపురం మండలం జన్నివలస గ్రామంలో మద్యాహ్నం 3.30 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రతి సమస్యను సానుకూలంగా స్పందించి అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల బూత్‌కమిటీ కన్వీనర్ చందు, తహశీల్దార్ గణపతిరావు, ఎంపిడిఒ రమామణి, ఎంపిపిలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి బేబినాయన రిగ్గుబోరు వితరణ



**కురుపాం, ఆగస్టు 5 ప్రభాతవార్త :** శివాలయానికి రిగ్గుబోరును బేబినాయన వితరణ చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం మొండెంకల్ గుడిని సందర్శించారు. కురుపాం మండలం మొండెంకల్‌లో ఇటీవల పునర్నిర్మాణం చేపట్టిన శివాల యానికి, అయ్యప్ప సన్నిదానానికి అక్కడి అవసరాన్ని తెలుసుకున్న మన మనసున్న మహా రాజు బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి బేబినాయన రిగ్గుబోర్ తవ్వేందుకు తన సొంత నిధులు మంజూరు చేశారు. ఈ విషయాన్ని తెలిపేందుకు సంతోషిస్తున్నాం. బోర్ మంజూరు చేసినందుకు మొండెంకల్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర తెలుగు యువత అదికారి ప్రతినిధి కోలా రంజిత్‌కుమార్, మాజీ జిల్లాపరిషత్ కోఆప్షన్ సభ్యులు రంజిత్‌కుమార్‌నాయక్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్యంపై అవగాహన



**మెంటాడ, ఆగస్టు 5 ప్రభాతవార్త :** మండలంలో మీసాలపేట గ్రామంలో అప్రోసంస్థ -ఎల్ఐసిహెచ్ఎఫ్ ఆధ్వర్యంలో పశుసంవర్ధకశాఖ సహకారంతో పశు ఆరోగ్య అవగాహన, ఉచిత వైద్య శిబిరాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రైతులందరూ ఇలాంటి శిబిరాలను ఉపయోగించుకుని పాడి అభివృద్ధికి, ఆర్థికంగా అభివృద్ధిని పొందాలని సూచించారు. ఈ శిబిరానికి వచ్చిన 184 పశువులకు వైద్య పరీక్షలు చేసి చికిత్సను అందించారు. చూడు కట్టని పశువులకు, ఎదకు రాని పశువులకు, గర్భాశయ వ్యాధులకు ప్రత్యేక చికిత్సను అందించారు. శిబిరానికి వచ్చిన పశువులకు అప్రోసంస్థ తరపున ఉచిత మందులను, మినరల్ మిక్చర్ పొడిని అందించారు. ఈ కార్యమ్రంలో గ్రామ సర్పంచ్ మహంతి రామునాయుడు, డాక్టర్ బి.అవినాష్, ఆప్రోసంస్థ ప్రతినిధి చుక్క శ్రీరాములనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## వెబ్ సిరీస్ కోర్సుతో మెరుగైన అవకాశాలు




**గరివిడి, ఆగస్టు 5 ప్రభాతవార్త :** వెబ్ సర్వీస్ కోర్సులకు అన్ని రంగాల్లో విపరీతమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో ప్రతీ విద్యార్థి వెబ్‌సర్వీస్ కోర్సుల్లో ప్రావీణ్యత సాధించాలని స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ అన్నారు. స్థానిక అవంతీస్ కళాశాలలో జావా సాంకేతికతతో వెబ్ సర్వీసుల రూపకల్పనకు సంబందించి మూడు రోజుల వర్క్‌షాపుని శుక్రవారం ప్రారంభించిన అనంతరం ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యసించారు. సి.ఎస్.ఇ, ఇసిఇ, ఇఇఇ బిటెక్ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు ఈ వెబ్‌సిరిస్ కోర్సుని అభ్యసించి ఉపాధి, ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రక్షణ, నావికాదళం, వ్యవసాయ, వ్యాపార రంగాలకు ఈ శిక్షణ తోడ్పడుతుందన్నారు. డేటాప్రో సౌజన్యంతో జరిగే వర్క్‌షాపులో ఎం.ప్రవాస్, రంజన్ సాహు, తరుణ్ ఎఅనే సంస్థ ప్రతినిధులు పాల్గొని పలు అంశాలు విద్యార్థులకు వివరించారు. విద్యావైద్య ఆరోగ్య సంబందిత వ్యవస్థల రూపకల్పనతో పాటు అనేక అంశాలు విశదీకరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్, ప్రొఫెసర్ ఎం.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## గడప గడపలో వ్యతిరేకత..!

### - నేతలకు నిరసన సెగ..!

### - కనిపించని వాలంటీర్లు..! కలిసిరాని కార్యదర్శులు..!




**విజయనగరం (ప్రభాత వార్త) :** ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు కార్యక్రమం బెడిసి కొట్టింది. ప్రారంభంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున కార్యక్రమాన్ని ప్రకటించి నప్పటికీ వెనువెంటనే ప్రభుత్వం నిర్ణయం మార్చుకుంది. ప్రభుత్వ కార్యక్రమంగా గడప గడపకు ప్రకటించింది. జిల్లాలో కూడా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో మాదిరిగానే గడప గడపలో ప్రభుత్వానికి వ్యతిరేకత తప్పడం లేదు. నేతలకు నిరసన సెగ ఎక్కువగానే తగులుతోంది. పనిలో పనిగా వాలంటీర్లు సైతం కనిపించీ కనిపించక అన్నట్లు దోబూచులాడుతున్నారు. కార్యదర్శులు సైతం కలిసి రావడం లేదు. కానీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి, ప్రజా ప్రతినిధులకు తప్పడం లేదు. ప్రజల నుంచి తప్పించుకోలేకపోతున్నారు.

**తీవ్ర వ్యతిరేకత..!**

అంతా ఇంతా కాదు.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతే వ్యక్తమవుతోంది. ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమం నుంచి తప్పించుకోలేకపోతున్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ప్రారంభంలో ఆయా ప్రాంతాల్లో ఉన్న వైకాపా శ్రేణులు హడావిడి చేయడం షరా మామూలే. వచ్చిన ప్రజా ప్రతినిధులకు స్వాగతం పలకగడం, పూలదండలు వేయడం, హారతులివ్వడం వంటి పనులు తమ పార్టీ శ్రేణులతో చేయిస్తున్నారు. ఇహ అక్కడ నుంచి నేతలకు తిప్పలు తప్పడం లేదు. ఇంటింటికి వెళుతున్నా కూడా ప్రజల నుంచి ఆశించిన స్పందన కనిపించడం లేదు. లబ్ధిపొందినవారు ఎక్కడా కానరావడం లేదు. లబ్ధిదారులు ఎందుకనో భయపడుతున్నారు. నేతల ముందుకు వచ్చి ఇంత లబ్ధిపొందామని చెప్పడానికి జంకుతున్నారు. లబ్ధిపొందని వారు నేరుగా నేతలను ప్రశ్నిస్తున్నారు. గత ఏడాది లబ్ధి కల్పించి, ఈ ఏడాది తీసేయడంపై నిలదీస్తున్నారు. అప్పుడూ.. ఇప్పుడూ అదే ధృవపత్రాలు కదా అంటూ నిగ్గుతీస్తున్నారు. దీనికి నేతల వద్ద సమాధానం లేదు. మరోవైపు అసలు తమకి లబ్ధిని ఎందుకు దూరం చేసారని అడిగితే చెప్పేందుకు అధికారులు అందుబాటులో ఉండడం లేదు. సచివాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ఫలితం లేకపోవడంతో తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురైన జనం తమ ఎదుటికి వచ్చిన ప్రజా ప్రతినిధులను ఏమాత్రం ఉపేక్షించడం లేదు. ఏ మొహం పెట్టుకుని వచ్చారన్నట్లుగానే ప్రశ్నలను జనం సంధిస్తున్నారు. సమాధానం చెప్పలేక నేతలు నీళ్ల నములుతున్నారు. నేతలతో వచ్చిన పార్టీ శ్రేణులు ప్రజలకు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా జనం ఏమాత్రం తగ్గడం లేదు. ఎందుకు లబ్ధి ఆపేసారో అక్కడికి వచ్చిన అధికారులు కూడా చెప్పలేకపోతున్నారు. సచివాలయ కార్యదర్శులకు కారణం తెలియదు. దీనితో నేతలకు పరిస్థితి ఇబ్బందికరంగా తయారవుతోంది. ఏదోలా కార్యక్రమం కానిచ్చి, తమకి అనుకూలమైన ఒకటి రెండు ఇళ్ల వద్ద ఎక్కువసేపు గడిపేసి బతుకు జీవుడా అంటూ వెళ్లిపోతున్నారు నేతలు.

**మొహం చాటేస్తున్న వాలంటీర్లు..!**

ఏ వాలంటీర్లు అయితే పార్టీకి రాజకీయంగా కొండంత అండగా ఉంటారని భావించారో ఆ వాలంటీర్లే మొహం చాటేస్తున్నారు. వారిలో సైతం నిర్లిప్తత కనిపిస్తోంది. ప్రజల దగ్గరకి వెళ్లినప్పుడు ఏ నిరసనను వారు ఎదుర్కొన్నారో, ప్రజల ప్రశ్నలకి సమాధానం చెప్పలేక నలిగిపోయారో స్వీయ అనుభవం ఉండడంతో గడప గడపకు కార్యక్రమంలో సాధ్యమైనంతవరకు కనిపించకుండా జాగ్రత్త పడుతున్నారు. కొంతమంది వాలంటీర్లు అయితే బహిరంగానే ప్రభుత్వం తీరుని ఎండగట్టడం విశేషం. కార్యదర్శులు ఒకరిద్దరు తప్ప ఎవరూ కనిపించడం లేదు. ఇదే నేతలకు మరింత ఇబ్బందికరంగా తయారైంది.

**అదే సమస్య అయ్యింది!**

కాగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వారి సమస్యలన్నీ చిటికెలో పరిష్కరించే ఉద్దేశ్యంతో గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేశారు. వాలంటీర్లను నియమించారు. వాలంటీర్లే ఇంటింటికి వెళ్లి సమస్యలను సచివాలయాలు ద్వారా పరిష్కరిస్తారని గొప్పగా ప్రచారం చేశారు. తీరా చూస్తే సచివాలయాలే సమస్యలకు నిలయాలుగా మారాయి. సమస్యలను అవే సృష్టిస్తున్నాయి. సమస్యలకు పరిష్కారం చూపించడం లేదు సరికదా.. సమస్యలు ఎలా పరిష్కరించుకోవాలో కూడా సూచించడం లేదు. వాలంటీర్లు ఏ పనీ చేయడం లేదు. ప్రభుత్వం తరఫున, ప్రభుత్వం చెప్పిన పనులను మాత్రం చేస్తున్నారు. అంతేగానీ ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని ప్రజలు ఇళ్లు కదలకుండా సమస్యలు పరిష్కరించే తీరు ఎక్కడా లేదు. అందుకనే ప్రజలు తిరగబడుతున్నారు. తిట్టిపోస్తున్నారు.. సచివాలయ వ్యవస్థ ఎందుకంటూ ప్రశ్నిస్తున్నారు. వాలంటీర్లు వల్ల ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఈ కారణంగానే వాలంటీర్లు కూడా ఇంటింటికి వెళ్లడానికి భయపడుతున్నారు. మొత్తం మీద గడప గడపకు కార్యక్రమం ప్రజా ప్రతినిధుల చావుకొచ్చింది. అలాగని ఏ ప్రజా ప్రతినిధి ధైర్యం చేసి ఆ విషయాన్ని ముఖ్యమంత్రి ముందు ఉంచలేదు. అడకత్తెరలో పోకచెక్క మాదిరిగా ప్రజా ప్రతినిధులు నలిగిపోతున్నారు. రానున్న ఎన్నికల్లో తమ రాజకీయ భవిష్యత్ ఏమిటని మధన పడుతున్నారు.

## ఘనంగా సిటియు వ్యవస్థాపక దినోత్సవం




**విజయనగరం కలెక్టరేట్, ఆగస్టు 5 ప్రభాతవార్త :** కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మూడవ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. రాజమండ్రి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.మొక్కా జగన్నాథరావుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వెనుకబడిన తరగతులు,బడుగు,బలహీన వర్గాలలో పేద విద్యార్థులు, అగ్రవర్ణ పేదలకు ఎంతో మేలు జరిగిందని,ఈ యూనివర్శిటీ విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేయడమే కాకుండా ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేసారు. సిటియు వి.సి ప్రొ.కట్టమణి మాట్లాడుతూ గిరిజనుల స్థితిగతులను మెరుగుపరచడానికి,గిరిజనులు పాటించే మంచి ఆచార వ్యవహారాలను సమాజానికి బహిర్గతం చేయడానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సతివాడ పిఎసిఎస్‌కు ఉత్తమ అవార్డు



**నెల్లిమర్ల, ఆగస్టు 5 ప్రభాతవార్త :** మండలంలోని సతివాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి (పిఎసిఎస్) ఉత్తమ అవార్డు లభించింది. విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన భవనంలో గురువారం రాత్రి జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా పిఎసిఎస్ అధ్యక్షుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, సి.ఇ.ఓ పంచాది సన్యాసప్పడు తదితరులు అవార్డును అందుకున్నారు.

# ఆసియాకప్ భారత్ జట్టుపై సెలెక్టర్ల కసరత్తు!



**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌కు ముందు ట్రైలర్ తరహాలో ఆసియాకప్ 2022 టోర్నీకి సమయం దగ్గరపడుతోంది. దుబాయ్‌వేదికగా ఈనెల 27 నుంచి మినీ ప్రపంచకప్ జరుగుతుంది. మెగా టి20 టోర్నీకి ముందు జరుగుతుండటంతో ఈసారి టి20 ఫార్మాట్‌లో ఆసియాకప్ జరుగుతున్నది. ఇప్పటికే ఈ టోర్నీలోపాల్గొనే కొన్ని దేశాలు జట్లు ప్రకటించాయి. భారత్ జట్టును బిసిసిఐ ఎంపిక కసరత్తులుచేస్తోంది. ఈనెల 8వ తేదీ చేతన్‌శర్మ సారథ్యంలోని సెలక్షన్ కమిటీ 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటిస్తుంది.
టోర్నీకి ఓపెనర్లుగా కెఎల్‌రాహుల్ అందుబాటులోకి వస్తే రోహిత్‌శర్మతోకలిసి కొనసాగుతాడు. రాహుల్ పూర్తి ఫిట్‌నెస్‌తో ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే రోహిత్‌కూడా వెన్నుగాయంనుంచి కోలుకున్నట్లు తేలింది. ఇంకా మూడు వారాల సమయం ఉన్నందున ఆతడుకూడా బరిలోకి వస్తాడని అంచనా. మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ ఈటోర్నీతో మళ్లీ రీ ఎంట్రీ ఇస్తాడు. మూడోస్థానంలో ఆతడు ఆడనుండగా నాలుగోస్థానంలో సూర్యకుమార్ యాదవ్ బరిలోకి రావచ్చు. ఇక బ్యాకప్ మిడిలార్డర్‌గా శ్రేయస్ అయ్యర్, దీపక్ హుడాల్లో ఒకరు బరిలోకి దిగనున్నారు. ప్రస్తుత ఫామ్ నేపథ్యంలో దీపక్ హుడాకే ఎక్కువ ఛాన్స్ ఉంది. హార్దిక్ పాండ్యా,రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, దినేశ్‌కార్తీక్ బిగ్ హిట్టర్లుగా జట్టులో ప్లేస్ సాధిస్తారు. రవీంద్రజడేజా గాయంతో బాధపడుతున్నాడు. ఆసియా కప్‌లో పాల్గొనడంపై సందేహాలుకూడా ఉన్నాయి. ఫిట్‌గా ఉంటే ఆతనికి ఛాన్స్ ఖాయం. బౌలింగ్‌పరంగా యుజ్వేంద్ర చాహల్ ఏకైక స్పిన్నర్‌గా బరిలోకి వస్తాడు.3వ స్పిన్నర్ ఆప్షన్‌గా అక్షర్‌పటేల్, రవిచంద్రన్ అశ్విన్‌లో ఒకరికి ఛాన్స్ ఉంటుంది. రవిబిష్ణోయ్‌ను కూడా పరిశీలించే అవకాశం ఉంది.
పేసర్లుగా జస్‌ప్రీత్‌బుమ్రా, భువనేశ్వర్‌కుమార్‌కు అండగా హర్షల్‌పటేల్, అర్షదీప్‌సింగ్‌లు జట్టులోకి వస్తారు. లెఫ్టార్మ్ పేసర్ అయితే ఆవేశ్‌ఖాన్‌కు ఛాన్స్ ఉంటుంది. దాదాపుగా భారత్ జట్టులో రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, శ్రేయస్ అయ్యర్/దీపక్‌హుడా, రిషబ్‌పంత్, దినేశ్‌కార్తీక్, హార్దిక్‌పాండ్యా, రవీంద్ర జడేజా, భువనేశ్వర్‌కుమార్, జస్‌ప్రీత్‌బుమ్రా, అర్షదీప్‌సింగ్, హర్షల్‌పటేల్, యుజ్వేంద్రచాహల్; రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్‌లు ఉంటారు.



## పారా పవర్‌లిఫ్టింగ్‌లో సుధీర్‌కు గోల్డ్‌మెడల్

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడల్లో భారత్‌ఖాతాలో ఆరోస్వర్ణంచేరింది. మొత్తం పతకాలు 20కి పెరిగాయి. ఆరు బంగారు, ఏడు రజం ఏడు కాంస్యపతకాలున్నాయి. ముందురోజు అర్థరాత్రి దాటిన తర్వాత జరిగిన పురుషుల పారా హెవీ వెయిట్‌లిఫ్టింగ్ కేటగిరీలో సుధీర్ బంగారుపతకం సాధించాడు. కామన్వెల్త్ రికార్డు అధిగమించాడు. 134.5 పాయింట్లతో సుధీర్ స్వర్ణం గెలుచుకోగా నైజీరియాకి చెందిన క్రిస్టియిన్ 133.6 పాయింట్లతో రజతం, ఇంగ్లండ్ పారా వెయిట్‌లిఫ్టర్ మిక్కీ యులే కాంస్యపతకం దక్కించుకున్నాడు. తొలిప్రయత్నంలో 208 కిలోలు ఎత్తిన సుధీర్ తన రెండోవిడతలో 212 కిలోలు ఎత్తి 134.5 పాయింట్లుసాధించాడు. 27 ఏళ్ల సుధీర్ ఆసియాన్ పారాగేమ్స్‌లో రతజం సాధించాడు. ఇపుడు కామన్వెల్త్‌లో గోల్డ్ సాధించడం విశేషం. గతజూన్‌లో దక్షిణకొరియా వేదికగా ప్రపంచ పారా పవర్‌లిఫ్టింగ్ ఆసియా ఓసియన్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో 214 కిలోలు ఎత్తి రజతం సాధించాడు. 2013లో సోనిపట్‌లో పవర్‌లిఫ్టింగ్‌ను కెరీర్‌గా ప్రారంభించాడు. సుదీర్‌పతకం సాధించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్రమంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీలు అభినందించారు.

# క్వార్టర్‌ఫైనల్స్‌లోకి పివిసింధు



**బర్మింగ్‌హామ్:** కామన్‌వెల్త్‌గేమ్స్ 2022లో పివిసింధు క్వార్టర్‌ఫైనల్‌లోకి ప్రవేశించింది. ఉగాండా షట్లర్ హుసీనా కబుగాబెతో శుక్రవారం జరిగిన ఉమన్స్ సింగిల్స్ ప్రీక్వార్టర్‌ఫైనల్‌లో పివిసింధు వరుససెట్లలో విజయం సాధించింది. ఇటీవల ముగిసిన భారత మిక్సెడ్ ఈవెంట్‌లోనూ సింధు మెరిసినా మిగిలిన షట్లర్లు మలేసియాపై నిరాశ పరచడంతో భారత్ రజతంతో సరిపెట్టుకుంది.
శుక్రవారం ప్రీక్వార్టర్స్‌లో పివి సింధు ఆరంభం నుంచే దూకుడుగా ఆడేసింది.
కేవలం 21 నిమిషాల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో పివిసింధు 21:10, 21:9 తేడాతో అలవోకగా గెలిచింది. ఏదశలోనూ సింధుకి హుసీనా పోటీ ఇచ్చినట్లుకనిపించలేదు. సింధు స్పీడ్, ఫిట్‌నెస్ ముందు ఉగాండ షట్లర్‌పూర్తిగా తేలిపోయింది. దాంతో సింధుపెద్దగా కష్టపడకుండానే క్వార్టర్స్‌కు చేరిపోయింది.
మాల్దీవుల షట్లర్ ఫాతిమా నబాహాతో ముందురోజు జరిగిన మ్యాచ్‌లోకూడా పివిసింధు ఇలాగే వరుససెట్లలో విజయం సాధించింది. ఆ మ్యాచ్‌లో 21:4, 21:11 తేడాతోగెలిచిన సింధు అదేజోరు మరుసటిరోజు కూడా ఉగాండా షట్లర్‌పై కొనసాగించింది. కామన్‌వెల్త్‌గేమ్స్‌లో భార తపతాకధారిగా పివిసింధు వ్యవహరించిన సంగతి తెలిసిందే.

## క్వార్టర్‌ఫైనల్‌కు చేరిన కిడాంబి శ్రీకాంత్



న్యూఢిల్లీ: కామన్వెల్త్‌క్రీడల్లో భారత షట్లర్ కిడాంబిశ్రీకాంత్ జోరు కొనసాగుతోంది. బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్‌లోభాగంగాశుక్రవారం శ్రీలంక షట్లర్ దుమిందు అబీ విక్రమతో ప్రీక్వార్టర్‌ఫైనల్‌లో తలపడిన కిడాంబిశ్రీకాంత్ సులువుగా విజయం సాధించాడు. మ్యాచ్‌లో భారత షట్లర్‌కి కనీసపోటీని కూడా దుమిందు ఇవ్వలేకపోయాడు. మ్యాచ్ ఆరంభంనుంచి దూకుడు కొనసాగించిన కిడాంబిశ్రీకాంత్ తొలిసెట్‌ని 21:9తో అలవోకగా చేజిక్కించుకున్నాడు. ఆ తర్వాత రెండోసెట్‌లో దుమిందు పుంజుకునే ప్రయత్నంచేసినా శ్రీకాంత్ ఆతనికి అవకాశం ఇవ్వలేదు. చరకచకా పాయింట్లు సాధిస్తూ 21:12తో రెండోసెట్‌ని గెలవడంద్వారా మ్యాచ్‌ని ముగించేసాడు. ముందురోజు ఉగాండా షట్లర్ డేనియల్‌పై కూడా ఇదేవరుస సెట్లలో కిడాంబి గెలిచాడు. మొదటి సెట్‌నుంచి డేనియల్ తేలిపోగా కిడాంబి 21:9, 21:9 తేడాతో మ్యాచ్‌ని గెలిచాడు. కిడాంబి జోరుచూస్తుంటే కామన్వెల్త్‌గేమ్స్‌లోభారత్‌కి పతకం అందించేలా ఉందని క్రీడాభిమానులు చెపుతున్నారు.

## కామన్వెల్త్‌లో గల్లీఫైట్
### ఒకరికి రెడ్‌కార్డు, మరొకరికి యెల్లోజారీ

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడలత్లో హాకీ క్రీడాకారులమధ్య గల్లీఫైట్ నడిచింది. ఇంగ్లండ్ ప్లేయర్ చొక్కా పట్టుకుని కెనడా ప్లేయర్ దౌర్జన్యానికి దిగడంతో ఒకరికి రెడ్‌కార్డు, మరొకరికి ఎల్లోకార్డు జారీచేసారు. సోషల్ మీడియాలో ఈ ఫైట్ ఇపుడు వైరల్ అవుతోంది. ఇద్దరు హాకీ ప్లేయర్లు సహనం కోల్పోయి ఘర్షణ పడ్డారు. పూల్‌బిలో భాగంగా ఇంగ్లండ్, కెనడా మధ్యజరిగిన హాకీ మ్యాచ్‌లో బాల్రాజ్ పనేసర్, క్రిస్ గ్రిఫ్త్స్ గొడవపడ్డారు. దాంతో మ్యాచ్ అధికారులు ఇద్దరు ప్లేయర్లని మందలించడంతోపాటు ఒకరికి రెడ్‌కార్డ్ ఇచ్చి వెలుపలికి పంపించారు. మరోకిరిక యెల్లోకార్డ్ ఇచ్చారు. మ్యాచ్‌లో హాఫ్ టైమ్ ముంగిట ఇంగ్లండ్ 4:1తో ఆధిక్యంలోనిలిచిన దశలో ఈ ఘర్షణ జరిగింది. ఇంగ్లండ్‌కి చెందిన క్రిస్ తొలుత నోరుజారగా కెనడాకి చెందిన బాల్రాజ్ సహనం కోల్పోయి వెంటనే ఆతని జెర్సీ పట్టుకున్నాడు. దాంతో ఇద్దరిమధ్య కాసేపు గల్లీ ఫైట్ నడిచింది. సహచరులు విడదీసే ప్రయత్నం చేసినా ఇద్దరూ ఒకరినొకరు తిట్టుకుంటూ ఒకరినొకరు తోసుకున్నారు. దాంతో మ్యాచ్ అధికారులు రంగప్రవేశంచేసి ఇద్దరికీ సర్దిచెప్పారు. తొలుత ఇంగ్లండ్ ప్లేయర్ జెర్సీని పట్టుకున్న బాల్రాజ్‌కి రెడ్‌కార్డు చూపించి బయటికి పంపించేసారు. అలాగే క్రిస్‌కి యెల్లోకార్డు ఇచ్చారు. ఈ గొడవ తర్వాత మ్యాచ్‌లో అనూహ్యంగా దూకుడు పెరిగింది.

## పారా టేబుల్ టెన్నిస్‌లో ఫైనల్స్‌కు భవీనా



**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడల్లో భారత్‌కి మరోపతకం ఖాయం అయింది. శుక్రవారం పారా టేబుల్‌టెన్నిస్‌లో పోటీపడిన భవీనా 11:6, 11:6 తేడాతోఇంగ్లండ్‌కి చెందిన సుబెయిలీని ఓడించి ఫైనల్‌కు చేరింది. దాంతో భారత్ ఖాతాలో మరో మెడల్ చేరడం కూడా ఖాయం అయింది. బర్మింగ్‌హామ్ వేదికగా 8రోజులనుంచి జరుగుతున్న కామన్వెల్త్‌గేమ్స్‌లో భారత్ అథ్లెట్లు మెరుగైన ప్రదర్శన ఇస్తున్నారు. ఇప్పటికే వెయిట్‌లిఫ్టింగ్, బాక్సింగ్, లాన్‌బల్స్ తదితర ఈవెంట్లలో భారత్‌కు పతకాలు దక్కాయి. ఈక్రమంలో ఇప్పటికే 20 మెడల్స్‌ని ఖాతాలో వేసుకున్న భారత్ పతకాల పట్టికలో ఏడోస్థానంలో ఉంది. ఇందులో ఆరు బంగారుపతకాలు, ఏడురజతాలు, ఏడు కాంస్యపతకాలున్నాయి. మొత్తంగా పతకాలపట్టిలో ఆస్ట్రేలియా 132 మెడల్స్‌తో టాప్‌లో ఉంది. తర్వాత వరుసగా ఇంగ్లండ్ 118, కెనడా 59, న్యూజిలాండ్ 37, స్కాట్లాండ్ 34పతకాలతో టాప్‌ఐదులో కొనసాగుతున్నాయి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 5:** ఆర్‌బిఐ రేట్ల పెంపు అంచనాలకంటే స్వల్పంగా ఎక్కువే ఉన్నప్పటికీ, మార్కెట్లు శుక్రవారం లాభాలతో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన మార్కెట్లు చివరి గంటన్నరలో కాస్త ఒడుదుడుకులకు లోనైనప్పటికీ చివరికి స్వల్ప లాభాలతో ముగిసాయి. ఆర్‌బిఐ రేట్ల పెంపునకు ఇన్వెస్టర్లు ముందే సిద్ధమై ఉన్న నేపథనంయలో సూచీలు పెద్దగా చలించలేదు. ఆర్‌బిఐ ప్రకటన వెలువడిన వెంటనే ఇంట్రాడే గరిష్టాలను నమోదు చేసిన మార్కెట్లు గరిష్టాల వద్ద అమ్మకాలతో కిందకు దిగొచ్చాయి. రూపాయి బలపడడం, చమురు ధరలు 95 డాలర్ల దిగువకు రావడం కూడా సూచీలకు కలిసొచ్చింది. సెన్సెక్స్ మార్కెట్ ప్రారంభంలో 89.13 పాయింట్లు పెరిగి 58,387.93 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 15.50 పాయింట్లు లాభపడి 17,397.50 పాయింట్ల వద్ద నిలిచింది.



డాలరుతో మారకంలో రూపాయి విలువ 79.47 రూపాయల వద్ద ట్రేడయింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, విప్రో, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, మారుతి సుజుకి, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి, టాటా స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు నష్టపోయాయి. భవిష్యత్తులో బలమైన వృద్ధి అంచనాల నేపథ్యంలో టాటా ఎలెక్సీ షేర్లు ఇంట్రాడేలో 5శాతానికిపైగా పుంజుకున్నాయి.

## మహీంద్రా నికర లాభం రూ.2,360.70 కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో మహీంద్రా అండ్ మహీంద్రా ఏకీకృత ప్రాతిపదికన రూ.2,360.70 కోట్ల లాభాలను ప్రకటించింది. వాహన, వ్యవసాయం విభాగాలు రాణించడం భారీ లాభాలకు ఊతమిచ్చాయి. అంతకుముందు ఏడాది ఇదేత్రైమాసికంలో కంపెనీ రూ.331.74 కోట్ల నష్టాల్ని ప్రకటించింది. 2021 నుంచి కం పెనీకి రూ.6,316.79 కోట్ల ఆదాయం వచ్చింది వాహన విక్రయాలు కూడా 85,858 యూనిట్ల నుంచి 1,49,803 యూనిట్లకు చేరాయి. అమ్మకాల్లో 74 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. ట్రాక్టర్లు సహా ఇతర వ్యవసాయ యంత్ర పరికరాల విభాగం నుంచి కంపెనీ రూ.8,427.66 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. క్రితం యేడాది ఇదే త్రైమాసికంలో ఈ విభాగం నుంచి కంపెనీకి రూ.7,188.74 కోట్ల ఆదాయం లభించింది. ట్రాక్టర్ల విక్రయాలు 99,127 యూనిట్ల నుంచి 1,17,413 యూనిట్లకు చేరాయి. దాదాపు 18 శాతం వృద్ధి నమోదైంది. ఆర్థిక సేవల విభాగం నుంచి రూ.2,876.61 కోట్లు, హాస్పిటాలిటీ నుంచి 613.19 కోట్ల ఆదాయం వచ్చింది. ఒక్క స్థిరాస్తి విభాగంలోమాత్రం సమీక్షాత్రైమాసికంలో ఆదాయం రూ.149.51 కోట్ల నుంచి రూ. 94.82 కోట్లకు తగ్గింది.
ఏప్రిల్-జూన్‌లో నమోదైన రూ.19,171.91 కోట్ల కార్యకలాపాల ఆదాయం ఈ సారి రూ.28,412.38 కోట్లకు పెరిగింది. అదే సమయంలో వ్యయాలు రూ.20,286.24 కోట్ల నుంచి రూ.26,195.01కోట్లకు చేరాయి. విహన విభాగం నుంచి మహీంద్రా అండ్ మహీంద్రా రూ.12,740.94 కోట్ల ఆదాయం లభించింది. క్రితం యేడాది ఇదే సమయంలో ఈ విభాగం

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 87 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 109 |
| విత్ స్కిన్ | (with skin) | 158 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 180 |

## ఎన్ఆర్ఐలకు ఆర్‌బిఐ గుడ్‌న్యూస్

**ముంబై, ఆగస్టు 5:** సీనియర్ సిటిజన్లకు భారీ ప్రయోజం కలిగేలా ఆర్‌బిఐ కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని విద్యుత్, నీటి బిల్లులు, ఇతర యుటిలిటీ బిల్లులను నేరుగా భారత్ బిల్లు చెల్లింపు వ్యవస్థ (బిబిపిఎస్) ద్వారా చెల్లించడానికి ప్రవాస భారతీయులకు అనుమతినిచ్చేందుకు ప్రతిపాదించింది. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్, తాజా ద్వైమాసిక ద్రవ్య విధాన ప్రకటనలో శుక్రవారం ఈ మేరకు ప్రతిపాదించారు. క్రాస్-బోర్డర్ ఇన్‌వర్డ్ పేమెంట్‌ల ఆమోదానికి వీలు కలగనుంది. తద్వారా దేశంలో నివసి స్తున్న వారికి మాత్రమే అందుబాటులో ఉన్న ఈ సేవ ఇకపై ఎన్ఆర్ఐలకు లభించనుంది. దీంతో ఎన్ఆర్ఐలకు కూడా భారీ ఊరట కలుగనుంది. దీనికి సంబంధించి విధి విధానాలను త్వరలో జారీచేయనున్నామని గవర్నర్ చెప్పారు. తాజా నిర్ణయం ప్రకారం ఎన్ఆర్ఐలను భారతదేశంలోని వారి కుటుంబాల తరపున యుటిలిటీ, విద్య,ఇతర బిల్లు చెల్లింపులు విదేశాల నుంచే సులభంగా చేసుకోవచ్చు. ఇప్పటికే నెలవారీ ప్రాతిపదికన ఎనిమిది కోట్లకు పైగా లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్న ఈ ఇంటర్ ఆపరబుల్ ప్లాట్‌ఫారమ్ విదేశాల్లో నివసిస్తున్న భారతీయులకు, ప్రత్యేకించి వారి కుటుంబాల్లోని సీనియర్ సిటిజన్లకు ప్రయోగకరంగా ఉంటుందని నిపుణులు పేర్కొన్నారు. బిబిపిఎస్ సేవల వృద్ధితో పాటు అదనంగా విదేశీ మారక ద్రవ్యాన్ని పొందవచ్చని యురోనెట్ వరల్డ్‌వైడ్ ఇండియా ఆ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ ప్రణయ్ ఝువేరి అన్నారు.

# రెపోరేట్లు పెంచిన ఆర్‌బిఐ

## వాణిజ్యం

**ముంబై, ఆగస్టు 5:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ కమిటీ శుక్రవారం కీలక నిర్ణయం తీసుకుంది. మార్కెట్ నిపుణులు, విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రెపో రేటును 50 బిపిఎస్ పాయింట్లు మేర పెంచుతూ నిర్ణయాన్ని ప్రకటించింది. ఎంపిసి కమిటీ ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకుందని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. తాజా పెంపుతో రెపో రేటు 5.4శాతానికి చేరింది. అలాగే స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ 5.15శాతానికి సర్దుబాటు చేసింది. జిడిపి వృద్ధిని 7.2శాతంగా అంచనా వేశారు. ద్రవ్యోల్బణం 6శాతం కంటే ఎక్కువగానే ఉంటుందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సిపిఐ ద్రవ్యోల్బణం 6.7శాతంగా ఉంటుందని, 2023-24 ఆర్థిక సంవత్సరానికి 5 శాతంగా ఉంటుందని ఆర్‌బిఐ గవర్నర్ అంచనా వేశారు. భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ ఆర్థిక పరిస్థితులకు సహజంగానే ప్రభావితమవుతోందని తెలిపారు. ఆర్థికవ్యవస్థ అధిక ద్రవ్యోల్బణంతో సతమతమవుతోంది. ద్రవ్యోల్బణం 6 శాతం కంటే ఎక్కువగానే ఉంటుందని అంచనా వేశారు. త్వరలోనే వంటనూనెలు దిగి రానున్నాయని ఆయన చెప్పారు. కాగా గత మూడు నెలల్లో రెపోరేటును పెంచడం ఇది వరుసగా మూడోసారి. గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలో మూడు రోజుల సమావేశాల అనంతరం కమిటీ పాలసీ విధానాన్ని ప్రకటించింది. అధిక ధరలు, ద్రవ్యోల్బణం, ప్రపంచ ఆర్థికమాంద్యం ఆందోళనల నేపథ్యంలో ఆర్‌బిఐ రేటు పెంపునకే మొగ్గుచూపింది. కొవిడ్ ముందే వృద్ధిరేటు



మందగించడంతో రెపోరేటును 2019 ఫిబ్రవరి నుంచి ఆర్‌బిఐ తగ్గిస్తూ వచ్చింది. కొవిడ్ తొలిరోజుల్లో 2020లో మార్చి, మే నెలల్లో 75 బేసిస్ పాయింట్లు, 40 బేసిస్ పాయింట్ల చొప్పున కోత వేసింది. 2019 నుంచి 2020 మేలోపు రెపోరేటులో 250 బేసిస్ పాయింట్ల మేర కోత విధించి, రికార్డు కనిష్టమైన 4 శాతానికి చేర్చింది. ఆ తర్వాత 11 సార్లు ద్వైమాసిక సమీక్ష జరిగినా రేట్లు సవరించలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మేలో 40 బేసిస్ పాయింట్లు పెంచి, 4.40 శాతానికిచేరింది. జూన్‌లో మరో 50 బేసిస్‌పాయింట్లు పెంచి, 4.90 శాతం, ఇప్పుడు మరో 50 పాయింట్లు పెంచి 5.40 శాతానికి చేర్చింది. దీంతో కీలక వడ్డీరేట్లు కొవిడ్-19 ముందు స్థాయికి చేరాయి. రెపోరేటును 50 బేసిస్ పాయింట్లు పెంచేందుకు పరపతి విధాన కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారని శక్తికాంత దాస్ పేర్కొన్నారు. రెపో రేటుకు తగ్గట్టుగా స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేట్లను కూడా 50 బేసిస్ పాయింట్లు పెంచి వరుసగా 5.15 శాతం, 5.65 శాతానికి ఆర్‌బిఐ చేర్చింది.

## పేటిఎం సేవలకు అంతరాయం !

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ప్రముఖ పేమెంట్ ప్లాట్‌ఫాం పేటిఎం సేవలకు శుక్రవారం ఉదయం అంతరాయం ఏర్పడింది. పేటిఎం యాప్, వెబ్‌సైట్ వినియోగదారులు పేమెంట్ సమయంలో అవాంతరాలు ఎదుర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఈసమస్య తలెత్తింది. దీనిపై ఫిర్యాదులు అందడం తో పేటిఎం స్పందించి సమస్యను పరిష్కరిం చింది. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య దేశ వ్యాప్తంగా పేటిఎం సేవల్లో అంతరాయం ఏర్పడినట్లు డౌన్ డిటెక్టర్ వెబ్‌సైట్ ద్వారా తెలిసింది. పేమెంట్ చేయడానికి ప్రయత్నించినప్పుడు అకౌంట్ లాగౌట్ అవ్వడంతో పాటు తిరిగి లాగిన్ చేయడానికి ప్రయత్నించినా అవ్వకపోవడంతో యూజర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై సామాజిక మాధ్యమాల్లో ఫిర్యాదులు చేశారు. దీనిపై వెంటనే పేటిఎం స్పందించింది. నెట్‌వర్క్ఎర్రర్ వల్ల అంతరాయం ఏర్పడిందంటూ ట్వీట్‌చేసింది. మూడు గంటల తర్వాత సమస్యపరిష్కారమైందని పేర్కొంటూ మరో ట్వీట్ చేసింది. భవిష్యత్‌లో ఇలాంటి అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, ఎవరికైనా ఇబ్బంది తలెత్తి ఉంటే తమకు వ్యక్తి గత మెయిల్ చేయాలని సూచించింది.

## ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీ ఎక్స్‌పో షురూ

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** దేశ రాజధాని నగరం న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో 15వ ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీ ఎక్స్‌పో 2022 అట్టహాసంగా ప్రారంభమైంది. శుక్రవారం మొదలైన ఈ షో మూడు రోజుల పాటు అంటే ఆగస్టు 7 వరకు కొనసాగుతోంది. అతిపెద్ద ఆటో షోగా భావిస్తున్న ఈ ప్రదర్శనలోల ఎలక్ట్రిక్ వాహనాలు, ఆటో ఉపకరణాలు, బ్యాటరీలు, ఇతర ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శిస్తారు. కేంద్ర సమాచారం ప్రసార క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్ ఈ ఎక్స్‌పోను ప్రారంభించారు. ద' ఇండియాస్ ఇవి సెక్టార్, రోడ్ మ్యాప్ ఫర్ గ్లోబల్ లీడర్‌షిప్' పేరుతో ఆగస్టు 4న నిర్వహించిన ఒక రోజు సెమినార్ తర్వాత ఈ ఎక్స్‌పో జరుగుతోంది. ఆల్టియస్ ఆటో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ ఎక్స్‌పో జరుగుతోంది. సుమారు 100 మంది భారతీయ అంతర్జాతీయ సంస్థలు పాల్గొంటున్నాయి. ముఖ్యంగా ఎలక్ట్రిక్ బైక్‌లు, సైకిళ్లు, స్కూటర్లు, రిక్షాలు, కార్ట్‌లు, ఇతర ఆటో ఉత్పత్తులు ఈ వేదిక ప్రధాన ఆకర్షణగా నిలువనున్నాయి. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు ఆదరణ లభిస్తోందని, రానున్న కాలంలో డిమాండ్ మరింత పుంజుకోనుందని ఎక్స్‌పో 2022 నిర్వాహకుడు రాజీవ్ అరోరా ఆశాభావం వ్యక్తం చేశారు. ఇ-వాహనాల తయారీదారులందరిని ఒక వేదిక మీదకుతీసుకొస్తున్న ఈ ఎక్స్‌పోలో పలు లాంచ్‌లు జరగనున్నాయని తెలిపారు. ఈ ఎక్స్‌పో ప్రధాన లక్ష్యంగా కొత్త వ్యాపారాన్ని సృష్టించడం,పర్యావరణ పరిరక్షణ అని ఆయన పేర్కొన్నారు.

## 7 కోట్లు దాటేసిన డీమ్యాట్ ఖాతాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** డిపాజిటరీ సేవలను అందించే సిడిఎస్ఎల్ మరో కొత్త మైలురాయిని అధిగమించింది. సంస్థ నిర్వహణలో డీమ్యాట్ ఖాతాలు 7 కోట్ల మార్క్‌ను దాటాయి. సిడిఎస్ఎల్ 1999లో కార్యకలాపాలు ప్రారంభించింది. డీమ్యాట్ ఖాతాల ద్వారా ఇన్వెస్టర్ల సెక్యూరిటీల లావాదేవీలకు ఈ సంస్థ సేవలు అందిస్తుంటుంది. తాము ఏడు కోట్ల ఖాతాల మైలురాయిని అధిగమించడం తమకు మాత్రమే కాకుండా, మొత్తం భారత సెక్యూరిటీల మార్కెట్ ఎకోసిస్టమ్‌కు ప్రోత్సాహాన్నిస్తున్నట్లు సిడిఎస్ఎల్ ఎండి, సిఇఒ నెహాల్ వోరా అన్నారు. యాక్టివ్ డీమ్యాట్ ఖాతాల సంఖ్యపంగా సిడిఎస్ఎల్ దేశంలోనే అతిపెద్ద డిపాజిటరీ సేవల సంస్థగా ఉంది. మరో సంస్థ ఎన్ఎస్‌డిఎల్ కూడా ఇదే విధమైన సేవలు అందిస్తుంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.